ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 149 పేజీలు: 12 వెల: 6.50

నీట్ లీక్‌లపై బీహార్‌లో ఇద్దరు అరెస్టు

ఆస్ట్రేలియా చేరుకున్న వికీలీక్స్ అసాంజె

5లో

# ఆర్థిక వృద్ధిలో భారత్ పైపైకి



సెంగోల్ చేతపట్టిన దండధారి దారిచూపగా గురువారం లోక్‌సభలోకి ప్రవేశిస్తున్న రాష్ట్రపతి ముర్ము



## మన దేశం వాటా 15 %

మెరుగుపడిన ఉపాధి అవకాశాలు

పేపర్ లీకేజి నిందితులను కఠినంగా శిక్షిస్తాం

ఆయుష్మాన్ భారత్ ఓ గేమ్ ఛేంజర్

ఉభయ సభల ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,జూన్ 27:** ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ 15శాతం వాటాతో భాగస్వామి అవుతోందని, అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. హరిత ఇంధన సాధన దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని గ్రామీణప్రాంతాల్లో రోడ్ల విస్తరణ వేగవంతం కాగా పౌరవిమానయాన రంగంలో పలు మార్పులు వచ్చాయని అన్నారు. ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిచ్చిందని ముర్ముపేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికైన తర్వాత ఉభయసభలనుద్దేశించి గురువారం రాష్ట్రపతి ప్రసంగించారు. రాష్ట్రపతి తన ప్రసంగంలో >>2

# 5 రోజుల డ్యూటీ మరికొన్నాళ్లు

## సచివాలయం ఉద్యోగులకు సిఎం చంద్రబాబు వరం

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాష్ట్ర సచివాలయం, వివిధ హెచ్‌వోడీల కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం వారానికి అయిదురోజుల పనిదినాల సదుపాయాన్ని కొనసాగింపచేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే సదుపాయం ఉద్యోగులకు అమలులో ఉంది.నేటితో ఈ సదుపాయం ముగుస్తున్న క్రమంలో నూతన ప్రభుత్వం మరో ఏడాది పాటు పొడిగించింది.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ జారీ చేసారు. రాష్ట్ర విభజన తరువాత హైదారాబాద్ నుంచి ఏపీకి వచ్చిన ఉద్యోగుల కోసం గతంలో చంద్రబాబు ప్రభుత్వం కొన్ని సదుపాయాలు కల్పించారు.వారికి క్వార్టర్‌తో పాటు ఐదురోజులు మాత్రమే పని చేసే విధంగా వెసులుబాటు ఇచ్చారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఏపీ సచివాలయంలో పనిచేసిన ఉద్యోగులు ఆ తరువాత హైదారాబాద్ వచ్చి వారి కుటుంబాలతో గడిపే అవకాశం దక్కింది.

# భూ పత్రాలు వెనక్కి!

## ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు నేపథ్యంలో పట్టాదారు పాస్ పుస్తకాలను కూడా వెనక్కి తీసుకోనున్న సర్కార్

పుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి రాజముద్రతో త్వరలో తిరిగి పంపిణి

జగన్ బొమ్మలున్న సర్వేరాళ్లు కూడా తొలగించనున్న అధికారులు

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వం అప్పటి సిఎం జగన్ ఫోటోతో ఇప్పటి వరకు పంపిణీ చేసిన భూహక్కు పత్రాలను రైతుల నుంచి వెనక్కి తీసుకోనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ఈనిర్ణయం తీసుకుంది.ఇందుకు అనుగుణంగా ఇప్పటికే కీలక ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం.భూముల రీ-సర్వే పూర్తయిన 4,618 గ్రామాల్లో 20.19లక్షల భూ హక్కు పత్రాలు ఇప్పటి వరకు పంపిణీ చేసారు.వీటిన్నంటిపై మాజీ సిఎం జగన్ ఫోటో ముద్రించారు.జగనన్న భూహక్కు పత్రం పేరుతో ఈ పట్టాదారు పుస్తకాన్ని రూపొందించి అందజేసారు.ఇది రైతాంగంలో గత ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతకు దారి తీసింది.గత ప్రభుత్వహయంలోనే పొలాల్లో సరిహద్దు రాళ్లపై అప్పటి సిఎం జగన్ ముద్రను వేసి పాతారు. ఇటువంటి రాళ్లు 74.65లక్షల వరకు పొలాల్లో పాతారు.ఈ ఎన్నికల ప్రచార సందర్భంగా ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్‌ను తమ ప్రభుత్వం వస్తే రద్దు చేస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించారు.ఆయనఎన్నికల్లో గెలిచి, సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేస్తూ సంతకం చేసారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయంలో ఇచ్చిన భూమి హక్కు పత్రాలు(టైటిల్‌డీడ్స్),పట్టాదారు పుస్తకాలను వెనక్కు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ పుస్తకాలపై భూమి హక్కుదారు కన్నా పెద్దవిగా ఉన్న జగన్ ఫోటోలను తొలిగించడంతో పాటు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.ఎన్నికల కోడ్ తరువాత పంపిణీ నిలిచిన భూమిహక్కు పత్రాలను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుంది. వెనక్కి తీసుకుంటున్న పత్రాలు, పుస్తకాలు స్థానే కొత్తవాటిని ఎప్పుడు ఇస్తారనే అంశంపై రెవెన్యూశాఖ కీలక ప్రకటన చేస్తుంది.పొలాల్లో పాతిన సర్వే రాళ్ల స్థానే గత సిఎం బొమ్మలు లేని రాళ్ల ఏర్పాటు చేసే దిశలోనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

# పిన్నెల్లికి 14 రోజుల రిమాండ్

**మాచర్ల (పల్నాడుజిల్లా), జూన్ 27 ప్రభాతవార్త:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు, పోలింగ్ మరుసటి రోజున జరిగిన ఘర్షణలకు సంబంధించి పిన్నెల్లిపై పలు కేసులు నమోదయ్యాయి. బుధవారం >>2

# 4 అంశాలతో ముందుకు



రాష్ట్రంలో దిశ చట్టమే లేదు..

కొందరు ఐపిఎస్‌ల తీరువల్లే పోలీసు శాఖకు చెడ్డపేరు

- రాష్ట్ర హోం మంత్రి అనిత

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** గంజాయి నిర్మూలన, మహిళలకు రక్షణ,పోలీసుల సంక్షేమం,పోలీసు శాఖలో నియామకాల భర్తీ అనే నాలుగు అంశాలను అజెండాగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు.ఎవ్వరిపైన "రెడ్‌బుక్" కక్ష సాధింపు చర్యలకు కాదన్నారు.గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన అధికారులపై చట్టపరంగా చర్యలుంటాయని చెప్పారు.ఆమె డీజీపీ,ఇతర ఉన్నతాధికారులతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ తమకు కక్ష సాధింపు ఆలోచనలు లేవన్నారు.అదే ఉంటే తమ నాయకుడు చంద్రబాబు నాయుడు చెప్పినట్లు రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రమే పనిచేస్తామన్నారు. మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన ఈ 12 రోజుల్లో చాలా అంశాలను పరిశీలించాను. వైకాంగ్రెస్ ప్రభుత్వ >>2



గురువారం విజయవాడలో రామోజీరావు సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

# మంచినీటి కొరత రానివ్వకండి

## నీటిసరఫరా వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

శివారు గ్రామాలలో కూడా కచ్చితంగా మంచినీరు అందాలి

అధికారులతో సమీక్షలో డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థను గతప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల ఆరోపించారు.మంచినీటి సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రతి శివారు గ్రామానికి మంచినీరు అందాల్సిన అవసరం ఉందన్నారు.ఇంటింటికి మంచినీటి కుళాయి తప్పనిసరిగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ఆ దిశలో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు.మంచి నీరు కలుషితం కాకుండా,ఎప్పటికిప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జల్‌జీవన్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులకు సంబంధించి,రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వివరాలను ఇవ్వాలని ఆదేశించారు.గత ప్రభుత్వం ఈపథకం నిధులను వినియోగించుకోలేక పోయిందన్నారు.గురువారం గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో తన >>2



# రామోజీ పేరిట విజ్ఞాన

## అమరావతిలో నిర్మిస్తామన్న సిఎం చంద్రబాబు

సత్యశోధక జర్నలిజాన్ని నమ్మిన రామోజీ: ఎన్. రామ్

సంస్మరణ కార్యక్రమంలో అమరావతి నిర్మాణానికి రూ. 10కోట్లు అందజేసిన రామోజీ కుటుంబ సభ్యులు

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగువారు గర్వించదగిన మహావ్యక్తుల్లో చెరుకూరి రామోజీరావు ఒక్కరని సిఎం చంద్రబాబునాయుడు శ్లాఘించారు.నవ్యాంధ్ర రాజధానికి అమరావతి అనే పేరును సూచించిన వారు రామోజీ అన్నారు.ఆయన పేరిట అమరావతిలో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఐదేళ్లపాటు ఇబ్బందులు ఎదుర్కొన్న అమరా వతి దశ,దిశ ఇక మారుతుందన్నారు. అమరా వతిని విధ్వంసంచేయాలనుకున్న >>2

# తిరుమలేశుని నిధులు దుబారా!

## ఇంజినీరింగ్ పనులకు కేటాయింపుల్లో అవకతవకలు

సోదాలు జరిపిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్

టిటిడిలో కలకలం రేపుతున్న తనిఖీలు



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానమ్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో, వడ్డీకాసుల వేంకటేశ్వర స్వామి ఖజానా నుండి గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో నిధులు దుబారా చేశారని, లెక్కకు మించి ఇంజనీరింగ్ పనులకు నిధులు కేటాయించారనే ఆరోపణలపై రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోదాలు చేశారు. టిటిడిలో నిధుల దుబారాపై, ఇంజనీరింగ్ పనులకు కేటాయించిన పెద్దమొత్తంలో అక్రమాలు జరిగాయని, శ్రీవాణి దర్శనాలతోబాటు ఆర్జితసేవల టికెట్లు వ్యాపారంపై అందిన ఫిర్యాదులతో విజయవాడ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు,ఇద్దరు సిఐలు రెండురోజులపాటు తిరుమల జెఇఒ కార్యాలయం, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాల్లో ఈ తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో గత ఐదేళ్ళలో టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా (2019-2023జులై వరకు)వ్యవహరించిన వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో కేటాయించిన నిధులు ఏమేరకు ఖర్చుచేశారు, ఇంకా జరగాల్సిన పనులు ఏవి?2023 ఆగస్టులో నూతనంగా ఏర్పాటైన టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో కేటాయించిన నిదులు, ఏఏ పనులకు ఎంతమేరకు నిధులు తరలించారు అనే కోణంలో ఈ తనిఖీలు జరిగాయని తెలుస్తోంది. గత మూడునాలుగునెలల్లోనే ఇంజనీరింగ్ పనులకు సంబంధించి 1,500 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగినట్లు గణాంకాల ద్వారా గుర్తించారు. అయితే సాధారణంగా ప్రతిఏటా ఇంజనీరింగ్‌పనులకు కేటాయించేబడ్జెట్ నిదులు ఎంత?ఈ ఐదారునెలల్లో కేటాయింపులు ఎన్నివందల కోట్ల రూపాయలు అనేకోణంలో విజిలెన్స్ అధికారులు ఆరాతీసి కొన్ని >>2





అమరావతి నిర్మాణానికి సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్‌కు రూ.10కోట్లు విరాళం అందిస్తున్న రామోజీ కుటుంబసభ్యులు

# రామోజీ పేరిట విజ్ఞాన కేంద్రం

>> రీతిలో గుణపాఠం చెప్పేందుకు సాగిన పోరాటానికి రామోజీరావు వెన్ను దన్నుగా నిలిచారన్నారు. రామోజీ గ్రూపుల సంస్థ చైర్మన్, సీనియర్ సంపాదకులు పద్మవిభూషణ్ రామోజీరావు సంస్మరణ కార్యక్రమాన్ని విజయవాడ శివారు కానూరులో గురువారం ఏపీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఈ సభకు పలువురు పాత్రికేయ, సిని రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రామోజీరావు కుటుంబసభ్యులు, ప్రముఖ పాత్రికేయులు, రాష్ట్ర మంత్రులు చలనచిత్ర ప్రముఖులు హాజరై పుష్పాంజిలి ఘటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రామోజీ రావు వ్యక్తికాదు ఓ వ్యవస్థ అన్నారు. నీతికి, నిజాయితీకి ప్రతిరూపం అన్నారు. మారు మూల గ్రామంలో పుట్టి పట్టుదలతో అత్యున్నత స్థాయికి ఎదగారన్నారు. ఎందరో నటులు, కళాకారులు, జర్నలిస్టులకు జీవితం ఇచ్చారు. మీడియా రంగంలో చేసిన కృషికి అనేక అవార్డులు వచ్చాయి. అచంచలమైన విశ్వాసంతో ఎదిగిన గొప్ప వ్యక్తికి ఉదాహరణ రామోజీరావు అన్నారు. చరిత్రలో ఒక ఎన్టీఆర్, ఒక రామోజీ రావు ఉంటారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రామోజీరావు రాజీలేని పోరాటం చేసారని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. రామోజీరావు పేరుతో అమరావతిలో ఒక విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. హిందు పత్రిక పూర్వపు సంపాదకులు ఎన్.రామ్ మాట్లాడుతూ రామోజీరావు సత్యశోదక జర్నలిజాన్ని నమ్మేవార న్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన ఎడిటర్స్ గిల్డ్ చైర్మన్‌గా ఉన్నారన్నారు. అప్పట్లో ప్రభుత్వంపై అనేక కుంభకోణాలు వెలుగులోకి వస్తున్న సందర్భంలో ఆ ప్రభుత్వం పాత్రికేయ వ్యవస్థ స్వేచ్ఛను దెబ్బతీసే రీతిలో పరువునష్టం చట్టాన్ని తేవాలనుకున్నప్పుడు ఆయన నేతృత్వంలో మంచిపోరాటం సాగింద న్నారు. దాంతో అప్పటి ప్రభుత్వం ఆ చట్టాన్ని ఉపసంహరించుకుందన్నారు. అయినప్పటికి ఆయన చాలా సాదాసీదాగా ఉండేవారన్నారు. ప్రముఖ పాత్రికేయులు శేఖర్‌గుప్తా, గులాబ్ కోఠారి, రాష్ట్ర మంత్రులు కొలను పార్థసారధి, కొల్లురవీంద్ర, సిని ప్రముఖులు శ్యాంప్రసాద్‌రెడ్డి, మురళీమోహన్, కీరవాణి, రాజమౌళి, కె.రాఘువేంద్రరావు, జయసుధ తదితరలు ఈ సభలో ప్రసంగించారు. ఝాన్సీ, గాయత్రి తదితరులు వ్యాఖ్యాతలుగా వ్యవహ రించారు. ఈ సభలో రామోజీ కుటుంబసభ్యులు, ఆయన కుమారుడు కిరణ్‌లు అమరావతి రాజధాని నిర్మాణం నిమిత్తంరూ.10కోట్లును సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అందజేసారు.

# సీతారామప్రాజెక్టు ట్రయల్ రన్ సక్సెస్

**అశ్వాపురం,జూన్27,ప్రభాతవార్త :** భద్రాద్రికొత్త గూడెం జిల్లా అశ్వాపురం మండలపరిధిలోని బీజీ కొత్తూరు వద్ద వున్న సీతారామప్రాజెక్టు ఫేస్-1పంప్‌హౌజ్ ట్రయల్‌రన్ సక్సెస్ అయింది. ఈఏడాది లక్షన్నర ఎకరాలకు గోదా వరి జలాలను అందించేందుకు గురువారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. స్విచ్ఛాన్ చేయగానే గోదావరిజలాలు పంప్‌హౌజ్‌వద్ద ఎగిసిపడ్డాయి.

# భారత్ పైపైకి

>> పేపర్‌లీకులపైనా ప్రస్తావించారు. డిజిటల్ ఇండియా సాధనకు ప్రభుత్వం సంకల్పించిందని, బ్యాంకుల క్రెడిట్‌బేస్ పెంచి వాటిని బలోపేతం చేసామని, డిజిటల్ లావాదేవీలు భారీగా పెరిగాయన్నారు. సైనిక దళాల్లో స్థిరమైన సంస్క రణలు రావాలని మన దళాలు స్వయంసమృద్ధిని సాధించాయన్నారు. రక్షణరంగం ఎంతో బలోపేతం అయిందని, సైనికులకు ఒకే ర్యాంకు ఒకే పింఛన్ అమలుచేసామని, రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమ తులు కూడా పెరిగాయన్నారు. జులై ఒకటినుంచి కొత్త నేర చట్టాలు అమలుకు వస్తున్నాయని, సిఎఎ కింద శరణార్థులకు భారత పౌరసత్వం కల్పించామని రాష్ట్రపతి అన్నారు. ఎమర్జెన్సీ దేశ చరిత్రలో చీకటి అధ్యాయమని రాజ్యాంగంపై జరిగిన అతిపెద్ద దాడి అన్నారు. అత్యయిక స్థితినాటి రోజుల్లో దేశప్రజలు ఎన్నోబాధలు అనుభవించారని కానీ అటువంటి రాజ్యాంగ విరుద్ధశక్తులపై వ్యతిరేకంగా దేశం విజయం సాధించిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరి చేందుకు విభజన శక్తులు కుట్రలను అధిగమిం చాలని, ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే ఏచర్య అయినాసరే మనం తీవ్రంగా ఖండించాల న్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమంకోసం నిరంతరం పనిచేస్తోందని సన్నచిన్నకారు రైతులకు 3.20 లక్షలకోట్లు పిఎంకిసాన్ సమ్మానిధి ఇచ్చా మని, ఆర్థికభరోసాకోసం నేరుగా రైతుల ఖాతాల్లోనే జమచేస్తున్నామన్నారు. ఆరోగ్యరంగంలో ఆయు ష్మాన్‌భారత్ అనేది గేమ్‌ఛేంజర్‌గా మారిందని, దీనితోప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తు న్నామని 70 ఏళ్లు దాటిన అందరికీ ఆయుష్మాన్ భారత్‌కింద సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గడచిన పదేళ్లలో సుస్థిర అభివృద్ధిని సాధించామని, జమ్ముకాశ్మీర్‌పై శత్రువులు అంతర్జాతీయ వేదికలపై దుష్ప్రచారంచేస్తున్నారని, సంస్కరించు, పనిచేయి, పరివర్తనం తీసుకురా అన్న నినాదాలతో ప్రజలు ఎన్నికల్లో తీర్పు చెప్పారని త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

దేశంలో ఇటీవల జరిగిన నీట్, నెట్ వంటిప్రవేశ పరీక్షల్లో వెలుగుచూసిన అక్రమాలను రాష్ట్రపతి తన ప్రసంగంలోప్రస్తావించారు. ప్రభుత్వం చేపట్టే నియామకాలు పరీక్షల్లో పవిత్రత ఉండాలి. పారదర్శకంగాజరగాలని అన్నారు. పేపర్ లీక్‌లు, పరీక్షల్లో అక్రమాలకు సంబంధించినకేసుల్లో ఉన్నత స్థాయిలో విచారణ జరుగుతోందని ఇలాంటి ఘటనల్లో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించా ల్సిన అవసరం ఉందన్నారు.

నీట్ తదితర పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని, లీకేజి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్రపతిముర్ము ప్రకటించారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్‌నుంచి పార్ల మెంటుకు చేరుకున్న రాష్ట్రపతికి సింహద్వారంవద్ద ప్రధానిమోడీ, లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజులు సాదరస్వాగతం పలికారు. అనం తరం రాష్ట్రపతి ఉభయసభలనుద్దేశించి ప్రసంగిం చారు.

# తిరుమలేశుని నిధులు దుబారా!

>> రికార్డులు, ఆధారాలు కూడా సేకరించారు. సహజంగా టిటిడిలో 2కోట్ల రూపాయల వరకు ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ఆమోదం తెలిపి నిధులు విడుదల చేసే అర్హత టిటిడి ఇఒకు ఉంది. ఆ పై నిధులు కేటాయింపు జరగాలన్నా టిటిడి బోర్డులో ప్రతిపాదించి ఆమోదించిన తరువాత నిధులు విడుదల చేస్తారు. అయితే ఇంత భారీ మొత్తంలో నిధులు గోల్‌మాల్ జరగడం, ఆపై విచ్చలవిడిగా ఖర్చుచేశారనే ఒక అంచనాకు విజిలెన్స్ అధికారులు నిర్ధారణకు వచ్చారనేది తెలుస్తోంది.

ఈ నివేది కలను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అదనపు డిజి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించిన తరువాత మరింత లోతుగా విచారణ చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఏర్పాటైన టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమలలో ప్రక్షాళన చేస్తానని, టిటిడి నుండే రాష్ట్ర భవిష్య త్తును మార్పుచేసి, పారదర్శక పాలన తీసుకు వస్తానని ఈనెల 13వతేదీ తిరుమలలో ప్రకటించిన విషయంవిదితమే. ఇప్పుడు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్న విధంగానే తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో నిధులు దుబారా పై విజిలెన్స్ విచారణ మొదలుపెట్టడం టిటిడి వర్గాల్లో కలకలం రేపుతోంది.

తిరుపతి అలిపిరి వద్ద నూతన ంగా మార్కెటింగ్ గోడౌన్‌ల నిర్మాణానికి 11.05కోట్ల రూపాయలు టెండర్లు ఆమోదించడం, తిరుపతి రేణిగుంట రోడ్డులో 80అడుగుల రోడ్డు విస్తరణకు 15.12 కోట్లు రూపాయలు మంజూరు, నారాయణాద్రి ఆస్పత్రి కూడలినుండి తిరుచానూరు హైవేరోడ్డు వరకు నాలుగులేన్ల రోడ్డు విస్తరణకు 13.29కోట్లతో టెండర్లు ఆమోదం, పుదిపట్ల నుండి వకుళమాత ఆలయంవరకు జాతీయరహదారికి నాలుగులేన్ల రోడ్డుకు 21.10కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్ లో నూతన కార్డియో న్యూరో బ్లాక్ నిర్మాణానికి 74.24కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్ ఆస్పత్రి భవనాల ఆధునీకరణకు, పునర్నిర్మాణానికి మూడేలో దశలవారీగా 197కోట్ల రూపాయలు అనుమతికి ఆమోదం తెలపడం వంటివి ప్రధానంగా విజిలెన్స్ దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది.



గురువారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన మంత్రి డాక్టర్ పెమ్మసాని

# రైల్వే పనుల పూర్తికి సహకరించండి

## రైల్వేశాఖ మంత్రి అశ్విన్‌కు మంత్రి 'పెమ్మసాని' వినతి

**అమరావతి, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు ప్రజల ట్రాఫిక్ సమస్యల పరిష్కారా నికి మీ సహకారం కావాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను ఆయన కార్యాలయంలో డాక్టర్ పెమ్మసాని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పెమ్మసానిని కేంద్ర మంత్రి అశ్విన్ ఆత్మీయంగా ఆహ్వానించారు. స్థానిక నేపథ్యాలు, పరిస్థితులపై ఇరువురు చర్చించారు. అనంతరం పెమ్మసాని మాట్లా డుతూ, గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఏళ్ల తరబడి పలుసమస్యలపై ఇబ్బం దులు పడుతున్నారని కేంద్ర రైల్వే శాఖ మంత్రికి వివరించారు. ముఖ్యంగా రైల్వే పనులు పెండింగ్ పడటం వలన ప్రజానీకం , రైతులు తీవ్రంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలి పారు.

ఈక్రమంలో రైల్వే సంబంధిత పనులను పూర్తిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. పెండింగ్ పనులపై అశ్విన్ వైష్ణవ్ వివరణ కోరగా, పలు ప్రాజెక్టులను ఆయా ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇక్కట్ల గురించి పెమ్మసాని తెలి పారు. ప్రాజెక్టులు, పెండింగ్ నిధులను గురించి తెలుసుకున్న అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో ఆధ్వర్యంలో దేశానికి, దేశ ప్రజలకు సేవ చేసేందుకు కట్టుబడి ఉంటామని, సమస్య లను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషిచేస్తానని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలియజేశారు.

# జెఎన్‌టియు విసి, రిజిస్ట్రార్ రాజీనామా

**అనంతపురం సిటీ, జూన్ 27 ప్రభాతవార్త:** జెఎన్‌టియు విసి శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ శశిధర్‌లు గురువారం తమ పదవులకు రాజీ నామాచేశారు. జెఎన్‌టియు విసిగా శ్రీనివాస రావు జనవరి 20న బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల వ్యవధిలోనే తన దైన ముద్రను పాలన యంత్రంగంపై వేసి అనేక మార్పులను తీసుకొచ్చారు. అదే విధంగా రిజిస్ట్రార్ శశిధర్ సైతం మూడేళ్లకుపైగా రిజిస్ట్రార్‌గా విశేషమైన సేవలను అందించారు. జెఎన్‌టియు అభివృద్ధిలో రిజిస్ట్రార్ శశిధర్ తనదైన ముద్రవేసి అందరి మన్ననలను చూర గొన్నారు. జెఎన్‌టియు అభివృద్ధిలో విసి, రిజిస్ట్రార్ సమన్వయంతో పని చేస్తూ పరిపాలన వ్యవస్థలో విప్లవాత్మక మార్పులను తీసు కొచ్చారు.

ప్రతిష్టాత్మక నాక్-ఏ గుర్తింపు సైతం విసి రిజిస్ట్రార్ల సారధ్యంలోనే సాధ్యమైంది. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేప థ్యంలో తమ పదవులకు వారు స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు తె లుస్తోంది. రిజిస్ట్రార్ శశిధర్ తమ రాజీనామాను విసికి సమర్పించారు. అదే విధంగా విసి శ్రీనివాసరావు తన రాజీనామాను గవర్నర్‌కు పంపించారు.

# రిమాండ్

>> అర్థరాత్రి నరసరావుపేట నుంచి పోలీసు వాహనాలతో పిన్నెల్లిని మాచర్ల కోర్టుకు తీసుకొచ్చారు. టిడిపి ఏజెంట్ నంబూరి శేషగిరి రావుపై దాడి, కారంపూడి సీఐ నారాయణ స్వామిలపై జరిగిన దాడులకు సంబంధించి రిమాండ్ విధించారు. కాగా ఇవిఎం ధ్వంసం, మహిళపై దాడి కేసులో కోర్టు పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేసింది. పిన్నెల్లిని నెల్లూరు జైలుకు తరలించాలని జడ్జి ఆదేశించారు.

# కొరత రానివ్వకండి

>> క్యాంపు కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. మంచి నీటి సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి వనరులన్నింటిని గుర్తించి జియో ట్యాకింగ్ చేసుకుని పరిరక్షించా ల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ఇందుకై అన్ని లైన్ డిపార్టుమెంట్స్ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. మంచినీటిని శుద్ధిగా ఉంచాలని, ఆ విషయంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మంచినీటి సౌకర్యం లేని శివారు గ్రామాలపై దృష్టి పెట్టాలని, జల్‌జీవన్ మిషన్ పథకం నిధుల పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసారు.

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన మంత్రిత్వశాఖల పరిధిలోని వివిధ విభాగాలపై అధికారులతో కీలక సమీక్షలు కొనసా గిస్తున్నారు.. అన్ని గ్రామ పంచాయతీలకు అంటే ప్రతి గ్రామానికి, గ్రామానికి మధ్య అనుసంధాన రోడ్లు ఉండాలన్నారు. గ్రామీణ రోడ్లు అభివృద్ధి సక్రమంగా ఉంటేనే కదా రవాణా సదుపాయం మెరుగుపడుతుంది. తగినట్లు దారులు లేనందునే ఇంకా పేద ప్రజలు తమ కుటుంబాల్లో వైద్య అవసరతలున్నవారిని మంచాలపైన, ఇతర రీతుల్లో మోసుకుని వస్తున్నారన్నారు. ఇంకా శివారు గ్రామా లకు తగిన రహదారి లేదు. గ్రామాల్లో విద్యుత్తు సరఫరా వ్యవస్థ బాగుండాలన్నారు. గ్రామాలలో నూతన టెక్నాలజీ. అంతర్జాల వ్యవస్థలు మెరుగైన స్థితిలో ఉండాలన్నారు. మనం చేసే ప్రతిపనిని నిర్దేశిత చట్టాలకు అనుగుణంగా, వాటిని దృష్టిలో ఉంచుకొని పాలన ముందుకు సాగాలని. చట్టాల స్ఫూర్తిని అందిపుచ్చుకొని పనిచేద్దామన్నారు. ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు చోటుండ కూడదన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఉపాధి పనులు పరిధిలో చెల్లింపులు ఆగకూడదన్నారు.

అంతేకాకుండా వివిధ అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండకూడదన్నారు. పంచా యతీరాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే ఈ రాష్ట్ర మైన సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలన్ని కనీస మౌలిక వసతులతో పట్టణాలకు దీటుగా ఉండాలన్నారు. అధికారులతో ఆయన తన ఆలోచనలు పంచుకుంటూ మంచి ప్రణాళికలతో గ్రామీణ వ్యవస్థ పూర్తి స్థాయిలో అభివృద్ధిచేయాల న్నారు. పంచాయతీరాజ్ చట్టాలు, అదే సంద ర్భంలో అటవీ చట్టాలపైన ఒక అవగాహన మన కుండాలన్నారు. తనకు వీటిపై జిజ్ఞాస ఎక్కువగానే ఉందన్నారు. గ్రామాల్లో మంచినీటి వ్యవస్థ ఇప్పటికి తగిన స్థితిలో లేదన్నారు. ఈ వ్యవస్థను బలోపేతం చేసే దిశలో మన అడుగులుండాలన్నారు, ఆయా సమీక్షల సందర్భంలో అధికారులంతా తమ శాఖలకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని కలిగిఉండాలన్నారు.

# 4 అంశాలతో ముందుకు

>> హయంలో పోలీసు వ్యవస్థను నాశనం చేసారు. కేవలం బందోబస్తుకే వాడారు. ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కుడా భర్తీ చేయలేదు. పోలీసు అకాడమీ, గ్రేహౌండ్ అకాడమీ లేదు, కేంద్రం నుంచి నిధులొచ్చినా పోలీసు అకాడమీ నిర్మాణం పూర్తి చేయలేదు. నేటికి విశాఖపట్టణం జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్ రేకుల షెడ్డులోనే నడుస్తోంది. ఎస్కార్ట్ వాహనాలు కుడా పనిచేయడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి,. 2014లో ఇచ్చినవే ఇప్పటికే వాడుతున్నారు. ఠాణాల్లో స్టేషనరీ ఖర్చులకు కుడా గత ప్రభుత్వం నిధులు ఇవ్వవలేదన్నారు., గంజాయి రవాణా రాష్ట్రంలో బాగా పెరిగిందన్నారు., నేషనల్ క్రైం రికార్డులో రాష్ట్రాన్ని మూడో స్థానంలోకి తెచ్చారు. గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఉపసంఘం ఏర్పాటు చేసామన్నారు. 100రోజుల ప్రణాళిక ఏ విధంగా అమలు చేయాలనే దానిపై చర్చిస్తామన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయిని అరికట్టేందుకు వీలుంటుందన్నారు. మంచి ఆలోచనతో పనిచేస్తే విప్లవాత్మక మార్పులు తీసుకుని రావచ్చున్నారు. ఎలాంటి శిక్షణ లేకుండా సచివాలయాల్లో మహిళా పోలీసులను పెట్టారు. ఏ విధంగా వారు పోలీసు విధులు చేయగలరు, వారిని ఏ విధంగా వినియోగించాలనే దానిపై ఆలోచన చేస్తున్నామన్నారు. ఫలసికట్టుగా పనిచేసి పోలీసుల పనితీరులో మార్పు తెస్తామన్నారు. ప్రజలు ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బాధలు చెప్పుకొనెలా భరోసా ఇవ్వాలన్నారు. సిబ్బంది ప్రజలతో మర్యాదగా మెలగాలన్నారు. రాష్ట్రంలో ఆడపిల్లల అదృశ్యఘటనలు చాలా ఉన్నాయన్నారు. ఫిర్యాదులతో ఎవరైనా వస్తే వారిని కించపరిచేలా మాట్లాడవద్దు. పోలీసులు అంటే ప్రతిపక్ష పార్టీల నేతల అరెస్ట్‌లకే గత ప్రభుత్వం వినియోగించిందన్నారు. ఇకపై ఫ్రెండ్లీ పోలీసింగ్ రావాలన్నారచు. సోషల్ మీడియాలో నేటికి నేను బాధితురాలినే., కొంతమంది ఐపిఎస్ అధికారుల తీరు కారణంగా వ్యవస్థకు చెడ్డపేరు వస్తోంది. గత ప్రభుత్వంలో అక్రమ కేసులు పెట్టారు. నాపైనే 23 కేసులు నమోదు చేసారు. అసభ్యపోస్టులపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ కేసులపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. పోలీసులంటే ప్రజల్లో నమ్మకం గౌరవం తీసుకుని వస్తామన్నారు. ఏపీలో దిశ చట్టమే లేదన్నారు. ఇక ఆ స్టేషన్ల పేరుకుడా మారుస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-06-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి సా.4.28,
పూర్వాభాద్ర ఉ.10.10,
వర్జ్యం రా.7.13-8.44,
దు.ఉ.8.22-9.15, 2) మ.12.45-1.38
శుభసమయం : ఉ.9.30-10.15,
2) సా.5.30-6.10
రాహుకాలం : ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు, ఆశాజనకంగా ఉంటాయి. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**కర్కాటకం :** చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** దూరపుబంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** ఊహించని ప్రయాణాలు లాభిస్తాయి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**తుల :** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. విద్యార్థులకు నూతన విద్యావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు అనుకూలం.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. సంతానంతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మీనం :** కుటుంబ సమసయల నుండి బయట పడతారు. పనులలో ఆటంకాలు, ఎదురైనా అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:27/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 720757
2nd Prize Rs.7000/- 12289
3rd Prize Rs.3500/-
17090 36431 57884 60750 62369
62770 63780 66288 91817 92867
4th Prize Rs.200/-
0666 1034 2242 3496 4408 5329 6021
8754 8841 9428
5th Prize Rs.100/-
0099 3446 3798 4430 4868 5927 7247
7918 9794 9926
6th Prize Rs.50/-
0014 1897 2896 4694 6336 7893 8919
0133 1898 2935 4951 6446 8031 9218
0288 2263 3054 4991 6804 8068 9244
0289 2327 3144 5007 7147 8132 9291
0351 2394 3175 5107 7186 8208 9456
0504 2419 3308 5138 7357 8267 9473
0780 2451 3354 5266 7499 8475 9494
0783 2478 3359 5458 7557 8508 9719
0876 2526 3484 5480 7577 8615 9731
1070 2630 3593 5563 7623 8638 9791
1150 2682 3731 5568 7633 8640
1321 2701 4070 5663 7752 8648
1453 2709 4142 5972 7815 8739
1680 2780 4155 6222 7853 8814
1770 2785 4387 6311 7858 8827

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 128794
2nd Prize Rs.7000/- 51139
3rd Prize Rs.3500/-
02766 03024 11620 22058 55425
73270 81767 93776 94632 96117
4th Prize Rs.200/-
1166 1171 4463 4491 4620 4672 8561
8573 8602 8616
5th Prize Rs.100/-
0113 1268 2246 3086 3329 3392 4993
6638 8618 9454
6th Prize Rs.50/-
0018 1063 2646 4301 5990 7351 8295
0040 1251 2885 4314 6014 7392 8542
0043 1364 2927 4434 6139 7449 8622
0187 1429 3068 4967 6147 7652 8886
0282 1831 3178 5025 6177 7710 8958
0319 1910 3188 5081 6203 7739 8960
0348 2138 3234 5135 6336 7747 9465
0387 2144 3367 5299 6392 7956 9648
0427 2161 3503 5309 6587 7957 9682
0455 2317 3586 5436 6647 8080 9796
0502 2363 3715 5530 6935 8089
0532 2373 3757 5828 6946 8124
0816 2416 3804 5873 7025 8129
0852 2481 4020 5878 7147 8185
0948 2523 4284 5968 7167 8231

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:27/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 556338
2nd Prize Rs.7000/- 46460
3rd Prize Rs.3500/-
16575 31574 46531 51483 53345
59403 64019 65129 92175 99699
4th Prize Rs.200/-
0830 0944 3167 3530 3757 3818 6154
7586 8772 9850
5th Prize Rs.100/-
0157 0419 2452 2642 2946 5700 6719
8092 8532 9661
6th Prize Rs.50/-
0134 1904 3460 4695 6260 7114 8695
0252 2039 3464 4696 6390 7309 8738
0522 2085 3599 4707 6426 7352 8891
0698 2087 3621 4748 6456 7559 9198
0934 2121 3676 4781 6630 7563 9299
1027 2137 3727 4872 6632 7919 9469
1242 2167 3747 5177 6698 7995 9636
1272 2437 3957 5270 6717 8097 9816
1465 2483 4123 5286 6733 8220 9873
1475 2532 4233 5589 6805 8344 9913
1744 2693 4286 5603 6884 8369
1753 2792 4435 5631 6979 8487
1776 2928 4508 5706 7030 8504
1811 3187 4583 5852 7033 8647
1856 3397 4693 6194 7072 8668

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 873944
2nd Prize Rs.7000/- 79236
3rd Prize Rs.3500/-
00135 13697 34019 58068 86833
91171 91807 94131 95974 98481
4th Prize Rs.200/-
1892 3922 5232 5236 5674 7673 8389
8532 9162 9745
5th Prize Rs.100/-
1147 2779 5446 5715 7507 8018 8078
9210 9372 9715
6th Prize Rs.50/-
0159 1997 3526 5044 6294 7455 8835
0215 1999 3535 5102 6311 7472 9077
0233 2089 3562 5246 6386 7482 9186
0501 2296 3667 5421 6504 7522 9350
0694 2315 3715 5516 6659 7776 9485
1010 2474 4048 5584 6765 7833 9646
1049 2612 4098 5742 6809 7835 9678
1080 2670 4121 5780 6854 8201 9740
1581 2752 4178 5827 6875 8213 9811
1627 2762 4245 5873 6995 8271 9907
1670 3011 4465 5996 7222 8301
1802 3019 4573 6042 7224 8403
1973 3062 4607 6141 7227 8524
1976 3141 4634 6147 7244 8601
1985 3439 4711 6211 7437 8765

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:27/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 345240
2nd Prize Rs.7000/- 09393
3rd Prize Rs.3500/-
04992 12148 21299 54527 56593
59974 79087 91006 93867 99690
4th Prize Rs.200/-
0033 0370 1705 2027 5461 5685 7157
9000 9496 9539
5th Prize Rs.100/-
0148 1623 3215 3925 5705 6813 7200
7332 7541 9263
6th Prize Rs.50/-
0015 1898 2630 4374 6234 7258 8869
0210 1901 2709 4394 6270 7350 8917
0328 1922 3217 4413 6296 7668 9117
0422 2100 3272 4567 6337 7687 9358
0479 2106 3320 4593 6374 7794 9513
0695 2218 3351 4702 6414 7813 9522
0866 2256 3391 4892 6662 7952 9647
0909 2350 3517 5582 6724 8005 9758
0941 2394 3560 5651 6754 8264 9838
1497 2413 3679 5665 6926 8347 9859
1582 2443 3712 5701 6946 8357
1629 2464 3878 5806 7052 8536
1815 2510 4139 5844 7082 8539
1847 2547 4187 5970 7153 8732
1890 2587 4295 6168 7169 8811

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 929835
2nd Prize Rs.7000/- 95141
3rd Prize Rs.3500/-
28525 28938 40747 48922 56435
68170 79378 79854 92262 95806
4th Prize Rs.200/-
2868 3433 4761 5575 6646 7204 7653
9225 9525 9920
5th Prize Rs.100/-
0872 1356 1671 5951 6607 7501 8045
8942 9089 9224
6th Prize Rs.50/-
0199 2034 3581 5004 6624 7595 8545
0264 2068 3758 5109 6730 7823 8962
0331 2100 3869 5155 6764 7881 9221
0341 2272 3924 5203 6813 7894 9235
0776 2449 3931 5251 6866 7963 9314
0920 2559 3978 5372 7158 7967 9335
1163 2574 4005 5385 7195 8039 9504
1212 2612 4034 5389 7215 8098 9515
1499 2711 4069 5846 7224 8125 9590
1532 2876 4228 5906 7237 8207 9636
1633 2880 4322 6078 7303 8238
1656 3021 4348 6088 7411 8326
1685 3237 4409 6129 7428 8346
1831 3270 4701 6132 7564 8385
1839 3328 4709 6188 7576 8542

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:27/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 425431
2nd Prize Rs.7000/- 56792
3rd Prize Rs.3500/-
16144 23224 23748 45015 49501
62832 63920 77959 84999 98846
4th Prize Rs.200/-
0108 1443 2828 3794 4316 6299 7932
7992 9030 9358
5th Prize Rs.100/-
0491 2561 3301 4604 5369 8602 9522
9835 9975 9983
6th Prize Rs.50/-
0005 1523 3260 5057 6107 7894 9073
0012 1780 3261 5083 6137 7972 9082
0287 1796 3292 5136 6167 8006 9111
0338 1838 3528 5361 6356 8158 9126
0410 2044 3550 5429 6381 8343 9204
0591 2078 3568 5595 6469 8353 9663
0682 2457 3572 5715 6521 8431 9826
0733 2853 3686 5741 6859 8519 9858
0839 2910 3769 5761 6946 8588 9872
0861 2927 3964 5849 7066 8595 9940
0977 3000 4066 5922 7418 8696
1116 3037 4205 5932 7596 8746
1313 3047 4564 5943 7696 8760
1445 3153 4612 5984 7791 8794
1453 3212 4847 5992 7794 8886

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 218153
2nd Prize Rs.7000/- 01088
3rd Prize Rs.3500/-
00739 07464 15919 24424 42494
68377 83643 90748 92863 98946
4th Prize Rs.200/-
0569 1350 4962 6758 7124 7201 8921
8969 9171 9561
5th Prize Rs.100/-
2063 2267 2648 6995 7375 7455 7785
8009 9132 9920
6th Prize Rs.50/-
0031 1594 3305 4668 6322 8005 9397
0052 1656 3410 4809 6428 8038 9404
0055 1679 3457 4982 6591 8073 9498
0272 1706 3538 5140 6794 8092 9643
0436 1776 3594 5244 6954 8212 9686
0473 2096 3652 5458 7036 8300 9831
0584 2149 4008 5555 7056 8559 9908
0691 2460 4229 5707 7270 8614 9913
0707 2660 4286 5763 7386 8687 9929
0724 2722 4391 5772 7416 8695 9940
1112 3017 4408 5883 7518 8799
1332 3060 4449 5917 7638 8861
1428 3111 4553 6038 7781 8970
1473 3227 4555 6058 7866 9194
1593 3236 4615 6273 7986 9310

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:27/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 742816
2nd Prize Rs.7000/- 27915
3rd Prize Rs.3500/-
14238 19459 24806 29404 32023
46391 61568 62807 67794 68131
4th Prize Rs.200/-
0053 0883 3307 3440 4445 6336 6511
7711 8031 8375
5th Prize Rs.100/-
1016 1244 1365 2977 4220 4278 7733
7975 8022 8711
6th Prize Rs.50/-
0208 1547 3057 4708 6451 7423 8848
0216 1569 3102 4764 6533 7608 8906
0281 1580 3139 4901 6676 7696 8987
0370 1681 3388 4953 6695 7853 8997
0413 1819 3726 5029 6736 7987 9142
0447 1943 4095 5108 6888 7989 9225
0636 1970 4119 5146 7237 8046 9403
0655 2103 4135 5300 7240 8174 9675
0974 2130 4316 5409 7241 8213 9780
1079 2134 4331 5481 7242 8516 9843
1234 2291 4352 5488 7288 8565
1274 2423 4497 5804 7343 8600
1305 2784 4581 5914 7380 8610
1490 2908 4582 6181 7399 8727
1544 2968 4641 6417 7415 8784

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 837313
2nd Prize Rs.7000/- 63633
3rd Prize Rs.3500/-
08760 12762 21561 27944 40930
55253 65823 67149 67755 84403
4th Prize Rs.200/-
0402 1439 4824 4953 5144 6775 7339
8405 9350 9889
5th Prize Rs.100/-
0353 0749 3457 3637 4302 5441 6407
7615 7837 8311
6th Prize Rs.50/-
0067 2279 3289 4693 5883 7628 9327
0229 2322 3327 4697 5904 7709 9446
0286 2335 3489 4743 6298 7820 9449
0373 2372 3639 4914 6324 7833 9513
0498 2547 3705 4989 6560 8018 9521
0660 2719 3740 5066 6883 8106 9592
0691 2880 3777 5070 6929 8129 9694
0919 3008 3905 5079 6937 8272 9758
1046 3087 3927 5130 6961 8399 9787
1205 3099 4105 5265 7077 8415 9891
1361 3101 4481 5266 7234 8498
1673 3154 4515 5555 7398 8517
1945 3188 4523 5750 7487 8747
2250 3225 4535 5762 7521 8889
2254 3265 4575 5853 7609 9080

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:27/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 454638
2nd Prize Rs.7000/- 98654
3rd Prize Rs.3500/-
19687 21383 21818 32585 43479
43917 54335 65546 76846 87805
4th Prize Rs.200/-
0147 0219 2292 2508 4187 4347 4393
5343 7185 9351
5th Prize Rs.100/-
0288 0566 1696 4060 5540 7036 7134
9089 9383 9783
6th Prize Rs.50/-
0187 1980 3048 4703 5838 7077 9118
0363 2054 3103 4794 5848 7196 9132
0447 2066 3119 4868 5851 7342 9224
0723 2076 3190 4960 5934 7391 9380
0834 2120 3230 4980 6108 7536 9420
1176 2135 3435 5110 6170 7821 9487
1223 2174 3656 5141 6199 7934 9734
1450 2190 3848 5207 6226 7943 9828
1483 2252 3858 5215 6234 8182 9919
1527 2426 3911 5270 6336 8360 9992
1602 2487 3919 5403 6429 8580
1775 2541 4002 5428 6455 8803
1832 2814 4294 5510 6662 8817
1912 2821 4539 5654 6733 8889
1971 2854 4612 5655 6903 8896

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 564822
2nd Prize Rs.7000/- 42808
3rd Prize Rs.3500/-
18752 29829 31236 42306 53926
64514 75668 75773 86997 97939
4th Prize Rs.200/-
2828 3338 3625 3719 4617 4904 5335
6242 6691 9777
5th Prize Rs.100/-
1155 2083 2326 2456 2900 3800 4398
5976 8929 8949
6th Prize Rs.50/-
0066 1250 3219 5001 6288 8222 9218
0074 1284 3349 5048 6424 8304 9253
0083 1389 3383 5105 6640 8362 9319
0089 1508 3420 5213 6649 8486 9324
0109 1622 3692 5237 6716 8613 9378
0138 1683 3731 5410 7012 8619 9453
0207 1724 3786 5502 7447 8670 9526
0422 1760 3943 5518 7501 8707 9564
0631 1789 3948 5551 7514 8744 9763
0881 2151 4192 5824 7883 8768 9966
0908 2192 4332 5863 8031 8816
1016 2248 4338 5909 8046 8849
1140 2324 4577 6003 8101 8954
1143 2910 4842 6074 8119 9031
1163 3104 4984 6228 8204 9190

# విశాఖ ప్రత్యేక రైళ్లు ఆగస్టు వరకు కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 27 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని సికింద్రాబాద్, తిరుపతిల నుంచి వివాఖపట్నంల మధ్య రైల్వే శాఖ నడుపుతున్న వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆగస్టు వరకు కొనసాగిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి ఆగస్టు 28 వరకు కొనసాగుతుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జూలై 04 నుంచి ఆగస్టు 30 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జూలై 01నుంచి ఆగస్టు 26 వరకు, తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూలై 02 నుంచి ఆగస్టు 28 వరకు కొనసాగుతాయన్నారు.

# డాక్టర్ పిసి ఆదిత్యకు ఉత్తమ దర్శకుడు పురస్కారం



**చిత్తూరురూరల్, జూన్ 27 ప్రభాతవార్త:** గత రెండు శతాబ్దాలుగా సినీరంగంలో వినూత్న ప్రయోగాలతో సమాజానికి సందేశాన్ని ఇస్తూ పూర్తిస్థాయి, లఘు చిత్రాలను రూపొందిస్తున్న దర్శకుడు పిసి ఆదిత్యకు కలకత్తాకు చెందిన సాంస్కృతిక సంస్థ కళాసంఘం ఉత్తమ దర్శకుడిగా పురస్కారం ప్రదానం చేసారు. సినీ ప్రతిభాశాలి డాక్టర్ పిసి ఆదిత్యకు ఉత్తమ దర్శకుడిగా పురస్కారం అందజేయడం తమ సంస్థకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకురాలు దేవాంజలి అధికారి ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పిసి ఆదిత్య స్పందిస్తూ తన సుదీర్ఘ ప్రయాణంలో ఇప్పటికే ఎన్నో పురస్కారాలు, సత్కారాలు, అవార్డులు పొందడం జరిగిందనీ, అయితే ప్రపంచస్థాయిలో సాహితీ కేంద్రంగా పేరు ప్రఖ్యాతులు కలిగిన కలకత్తా నుంచి ఉత్తమ దర్శక పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా వుందన్నారు. ఈ స్ఫూర్తితో మరిన్ని మంచి చిత్రాలను రూపొందిస్తూ నూతన కళాకారులకు, సాంకేతిక నిపుణులకు అవకాశం కల్పిస్తానని తెలిపారు. కాగా ఉత్తమ దర్శక పురస్కారం అందుకొన్న ఆదిత్యను పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తరెడ్డిపల్లిలో దారుణం.. ఆస్తి కోసం తల్లిదండ్రులను చంపిన కొడుకు, కోడలు

**రాయచోటి, జూన్ 27, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలోని గుర్రప్పగారిపల్లి గ్రామం కొత్తవడ్డీపల్లెలో తల్లిదండ్రులను ముష్టి చెక్క రసం ఇచ్చి చంపిన దారుణం గురువారం చోటు చేసుకుంది. ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను కడతేర్చిన కొడుకు, కోడలు ముష్టి చెక్క నూరి పసరును తల్లిదండ్రులకు తాపించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొడుకు రమణయ్య, కోడలు కళావతిలు కలిసి పసరు తాపడంతో ఉప్పు తోళ్ల నాగసుబ్బన్న(75), నాగమ్మ (70) మృతి చెందినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న వీరబల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# పెద్దిరెడ్డికి భారీషాక్..



టిడిపిలో చేరిన మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు

## ఛైర్మన్ సహా 17మంది కౌన్సిలర్లు జంప్

## నేడో.. రేపో సర్పంచ్‌లు,ఎంపిటిసిలు

**పుంగనూరు,జూన్ 27 ప్రభాతవార్త** మున్సిపల్ ఛైర్మన్‌తో సహా 17 మంది వైకాపా కౌన్సిలర్లు గురువారం ఆపార్టీ వీడి తెలుగుదేశంలో చేరడంతో పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి భారీషాక్ ఇచ్చినట్లయింది. రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ, చివరకు ప్రతిగ్రామ రాజకీయంలోనూ అన్నీతానే అయి చక్రం తిప్పిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఏకగ్రీవంగా గెలిపించుకున్న పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్లు తాము ఎమ్మెల్యే విధానాలు నచ్చక, సిఎం చంద్రబాబు పరిపాలన మీద, దేశం నాయకుడు చల్లాబాబు నాయకత్వం మీద నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషాతో పాటూ 17 మంది కౌన్సిలర్లు ప్రకటించారు. దేశం నాయకుడు చల్లాబాబు స్వగ్రామం రొంపిచర్లలో ఆయన నివాసగృహానికి గురువారం ఉదయం కల్లా పట్టణం నుంచి ఛైర్మన్‌తో పాటూ కౌన్సిలర్లు చేరుకున్నారు. తాము వైకాపా వీడుతున్నామని, పెద్దిరెడ్డి నాయకత్వానికి గుడ్‌బై చెప్పామని ప్రకటించారు. వీరితో చాలాసేపు సమావేశమైన చల్లాబాబు,దేశంనాయకులు సివిరెడ్డి,సీనియర్ న్యాయవాది వెంకటముని తదితరులు కౌన్సిలర్లు స్వయంగా తమ అభిమతాన్ని ప్రకటించడం విన్నారు.ఆ తరువాత ఈవిషయాన్ని పార్టీ అధిష్టానానికి తెలియచేసిన చల్లాబాబు ఛైర్మన్‌తో సహా 17 మంది కౌన్సిలర్లను తెలుగుదేశం పార్టీలోనికి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఈవిషయాన్ని మీడియా ముందర ఛైర్మన్ అలీంబాషాతో పాటూ 17 మంది కౌన్సిలర్లు ప్రకటిస్తూ, సిఎంకు, చల్లాబాబుకు మద్దతుగా నిలుస్తామన్నారు. చల్లాబాబు నివాసగృహంలో ఈ ఆకస్మిక, ఆసక్తికర పరిణామం క్షణాల్లో నియోజవర్గమంతా వ్యాపించడంతో పలుమండలాలలో కూడా చర్చలు మొదలైనట్లు వెంటనే వార్తలు వచ్చాయి. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డిలు ప్రజలను నిలువునా మోసగించారని దేశం నాయకుడు చల్లాబాబు ఆరోపించారు. మోసపూరిత విధానాలు ఎంతో కాలం సాగవని హెచ్చరించారు. పుంగనూరు మున్సిపాలిటీతో పాటూ నియోజకవర్గమంతా దారుణ అకృత్యాలకు పాల్పడ్డ వారికి ఇంతకంటే దారుణమైన పరిస్థితి ఎదురు కాబోతుందని హెచ్చరించారు. పుంగనూరు మున్సిపాలిటీ తెలుగుదేశం కైవశం కావడంతో ఇక మండలాలకు చెంది పలు కాంట్రాక్టుపనులు నిర్వహించి దారుణంగా నష్టపోయిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఇప్పటికే లక్షల్లో డబ్బులు ఖర్చుపెట్టేసి లబోదిబో మంటున్నారు. వీరందరూ కూడా రోజుల వ్యవధిలో తెలుగుదేశంలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. మొత్తానికి పుంగనూరులో వైకాపా పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే పరిస్థితులకు కౌన్సిలర్లు బీజం వేశారు. గత ప్రభుత్వంలో అన్నీతానే అయి,వ్యవహరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డికి వరుస దెబ్బలు ప్రారంభమయ్యాయి. ఇటీవల ఆయనను పుంగనూరులోనికి రానీయకుండా నిరసన సెగ తగలడంతో ఆయన పర్యటన విరమించుకున్నారు. ఇంతలోనే ఆయన తాను ఎన్నికలే జరగకుండా కౌన్సిలర్లుగా చేసుకున్న ఛైర్మన్‌తో సహా 17మంది గురువారం తెలుగుదేశం నాయకుడు చల్లాబాబు సమక్షంలో రొంపిచర్లలో ఆయన నివాసగృహంలో తెలుగుదేశం పార్టీలోనికి చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సంఘటన పెద్దిరెడ్డికి తీవ్ర విఘాతమే. అయితే, ఈవ్యవహారం వెనుక తెలుగుదేశం కుట్ర ఏమాత్రమూ లేకపోవడం విశేషం. ఛైర్మన్ అలీంబాషాతో పాటూ,కౌన్సిలర్లు 17 మంది కౌన్సిలర్లు తాము ఇంతకాలం మోసపోయామని, తమకు వివిధ పదవులు కేటాయించినట్లు గతంలో ప్రకటించినా, అధికారమంతా పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డిల కనుసన్నల్లోనే నడిచిందని ఆవేదన చెందారు. వారి నాయకత్వంలో తాము ఎంతగానో క్షోభ అనుభవించామని, చాలా అవమానాలు,దారుణ దూషణలు చవిచూసామని పేర్కొన్నారు. ఇపుడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్వర్యంలో పట్టణాభివృద్ధి సాధించాలనే నిశ్చయంతో వైకాపా వీడామన్నారు. దీనిపై దేశం ఇన్‌చార్జి చల్లాబాబు మాటాడుతూ ఛైర్మన్‌తో పాటూ 17 మంది కౌన్సిలర్లకు తెలుగుదేశం పార్టీ స్వాగతం చెబుతోందన్నారు. పట్టణాభి వృద్దిని దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్లను స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సివిరెడ్డి, ఆర్వేటిబాబు, పోలీస్‌గిరితో పాటూ దేశం నాయకులు కౌన్సిలర్లను స్వాగతించారు.

# శాస్త్రీయ పద్దతుల ద్వారా చిరుధాన్య పంటలలో అధిక దిగుబడి



## - పోషక ఆహార భద్రతలో చిరుధాన్య పంటల పాత్ర కీలకం
## - ఎన్జీ రంగా వ్యవసాయ వర్శిటీ ఉపకులపతి డాక్టర్ శారద జయలక్ష్మీ

**తిరుపతిరూరల్, జూన్ 27 ప్రభాతవార్త:** శాస్త్రీయమైన పద్దతులను అవలంభించి చిరుధాన్య పంటలలో అధికదిగుబడి సాధించాలని ఐసిఎఆర్ న్యూడిల్లీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్‌రాజ్ శర్మ సూచించారు. అఖిల భారత చిరుధాన్యాల పరిశోధనపై రెండు రోజుల సదస్సు గురువారం తిరుపతిలోని పశువైద్య విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ప్రారంభమైంది. ఈ సదస్సులో డాక్టర్ టి.ఆర్.శర్మ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చిరుధాన్య పంటల సాగు తక్కువుగా ఉన్నప్పటికీ...ఉత్పాదకత అధికంగానే ఉందని, ఇంకా పెంచటానికి వ్యవసాయ పరిశోధనలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సజ్జ పంట దాదాపు 5000 సంవత్సరాలుగా సాగులో ఉన్న సాంప్రదాయ పంటగా తెలియజేసారు. ప్రపంచ వ్యాప్తంగా సాగులో ఉన్న చిరుధాన్యాలలో ఉత్పత్తి సగం సజ్జ పంట ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడించారు. చిరుధాన్య పంటలలో వంగడాలు అభివృద్ది చేయటానికి వీలైన అన్ని శాస్త్రీయ పద్దతులను ఉపయోగించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశం కలుగుతుందన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ వర్శిటి ఉప కులపతి డాక్టర్ శారద జయలక్ష్మి దేవి మాట్లాడుతూ పోషక ఆహార భద్రతలో చిరుధాన్యాల పంట పాత్ర కీలకమని, కోవిడ్-19 తర్వాత చిరుధాన్య ఆహారంపైన అవగాహన పెరిగినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాలో ఒక్కొక్క రకం చిరుధాన్య పంట సాంప్రదాయ పంటగా సాగులో ఉన్నట్లు తెలిపారు. ఐసిఎఆర్ సహకారంతో వ్యవసాయ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నాలుగు పరిశోధన స్థానాలలో చిరుధాన్యాలపై పరిశోధనలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అనువైన చిరుధాన్య రకాలను సాగుకు అవసరమైన శాస్త్ర సాంకేతికతను అందజేస్తున్నాయని తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విద్యాలయం విడుదల చేసిన చిరుధాన్యాల రకాలు విస్తృతంగా ప్రాచుర్యం పొందినట్లు తెలిపారు. రైతు..పంట ఉత్పత్తి సంఘాల ద్వారా చిరుధాన్యల పంటలను విలువజోడించే ప్రక్రియలు చేయడంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ పురోగతిలో ఉందని తెలిపారు. రాగి పంట అధిక ఉత్పత్తి వచ్చిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి, ప్రజా పంపిణి వ్యవస్త ద్వారా సరఫరా చేసిన విషయాన్ని గుర్తు చేసారు.

Eastern power
ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
ఆపరేషన్ డివిజన్ : నర్సీపట్నం
బహిరంగ ప్రకటన తేదీ: 28-06-2024
ఇందుమూలంగా అనకాపల్లి జిల్లా (పూర్వపు విశాఖపట్నం జిల్లా) ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, నర్సీపట్నం వారికి పెదిమికొండ రిజర్వ్ ఫారెస్టు, నాతవరం సెక్షన్, అనకాపల్లి అటవీ డివిజన్ లో కంపార్టుమెంట్ నెంబర్ 1181 మరియు 1182 లలో నర్సీపట్నం నుండి తుని వెళ్లే రోడ్ ప్రక్కన తాండవ జంక్షన్ - గాంధీనగర్ మధ్య 33 కె.వి. విద్యుత్ లైను వేయు నిమిత్తం 1.06 హెక్టార్ల అటవీ భూమిని బదలాయింపు చేయు నిమిత్తం మొదటి దశ (స్టేజి-1) అనుమతి ఇవ్వబడినది. ఇందుకు సంబంధించి భారత ప్రభుత్వం అటవీ మంత్రిత్వ శాఖ వారి అనుమతి పత్రం F.No.4-AP-B232/2024-VIJ/286 తేదీ 05-ఏప్రిల్-2024 మరియు పి.సి.సి.ఎఫ్. గుంటూరు వారి అనుమతి లేఖ EFFS02-15035/6/2018-FCA-SEC-PCCF/FCA-3 తేదీ 25-06-2024 ... "https://parivesh.nic.in" ...
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, ఏపిఈపిడిసిఎల్, నర్సీపట్నం

# సామాజిక పింఛన్లు ప్రభుత్వ ఉద్యోగులే పంచాలి

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్



సచివాలయం నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**సచివాలయం,జూన్ 27,ప్రభాతవార్త :** వచ్చే నెల ఒకటో తేదీన సామాజిక భద్రత ఫించన్లు పంపిణీలో భాగంగా ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్.జూలై ఒకటో తేదీన ఉదయం 6గంటల నుండి పెన్షనర్ల ఇంటి వద్దే గ్రామవార్డు సచివాలయం ఉద్యోగులు పంపిణీ చేయాలని ఆదేశించారు.అదేరోజు ఫించన్ల పంపిణీని పూర్తి చేయాలన్నారు.ఒక్కొక్క ఉద్యోగి 50గృహాల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. అదనంగా ఉద్యోగులు అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు.మొత్తం నాలుగు రకాల క్యాటగిరీల ఫించనుదారుల్లో 11సబ్ క్యాటగిరీలకు చెందిన పెన్షన్‌దారులకు మొత్తం రూ. 7000లు,అంటే జూలై మాసానికి సంబంధించి రూ.4000లు మరియు ఏప్రిల్,మే,జూన్ మూడు నెలలకు సంబంధించి నెలకు రూ.1000లు చొప్పున ఏరియర్స్ మొత్తం రూ.3000లు పంపిణీ చేయాలని మరియు మిగిలిన క్యాటగిరీలకు ప్రస్తుత ప్రభుత్వం పెంచిన విధంగానే నగదును పంపిణీ చేయాలని ఆదేశించారు.రాష్ట్ర గృహనిర్మాణ, గ్రామ వార్డు సచివాలయాల స్పెషల్ సిఎస్ అజయ్ జైన్,పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శశిభూషణ్,ఆర్థిక శాఖ కార్యదర్శులు సౌరబ్ గౌర్,సత్యనారాయణ, గ్రామవార్డు సచివాలయాల శాఖ సంచాలకులు శివప్రసాద్ తదితరులతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో

# స్వచ్ఛందంగానే లొంగిపోయిన 'పిన్నెల్లి'

## - మాచర్ల మాజీ ఎమ్మెల్యే అరెస్టుపై 'అంబటి' వ్యాఖ్య



**అమరావతి, జూన్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకరవర్గంలో పోలింగ్ కేంద్రంలో ఈవిఎంలను ధ్వంసం చేయటంతో పాటు పలు కేసుల్లో తాజాగా అరెస్టు అయిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టుపై, మాజీ మంత్రి అంబటి రాంబాబు కొత్త రాగం పాడటం ఇపుడు చర్చనీయాంశమైంది. పోలీసులు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని అదుపులోకి తీసుకోలేదని, ఆయనేస్వచ్ఛందంగా లొంగిపోయారని వ్యాఖ్యానించారు. గడచిన సార్వత్రిక ఎన్నికలకు ముందే పిన్నెల్లిని ఓడించాలని ప్లాన్ చేశారని, ఈ పథకం ప్రకారమే పనులు కానిచ్చారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. పిన్నెల్లి కుటుంబ సభ్యులను వేధించాలని చూస్తున్నారని , కుట్రపూరితంగా ఆయనపై కేసులు పెట్టారని అంబటి పేర్కొన్నారు. పిన్నెల్లిని వేధించటమే కాదు, తమ పార్టీ నాయకులపై కేసులు పెడతారని తాము ఊహించామని, అపుడు తాము న్యాయపరంగా పోరాటం చేస్తామని అన్నారు. వైకాపా చాలా బలమైన రాజకీయ పార్టీ అని, తమపై ఎన్నికేసులు పెట్టినా మరింతగా రాటుదేలుతామే తప్ప భయపడే ప్రసక్తే లేదని అన్నారు.

# కోర్టుల్లో అనుకూల తీర్పు వచ్చినా పట్టించుకోని ట్రిబ్యునల్

## -శ్రీకాళహస్తీశ్వరుని ఆస్తుల దుస్థితి

**శ్రీకాళహస్తి, జూన్ 27 ప్రభాతవార్త:** ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరునికి పూర్వం పరిపాలించిన రాజులు ఎన్నో ఆస్తులు అందించారు.భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరగణాలు అందించారు. ఇక ఈ ప్రాంతాలకు వచ్చేభక్తుల సదుపాయం కోసం ధర్మసత్రాలు, జనాన్ని విద్యావంతుల్ని చేయుటకు సంస్కృతపాఠశాలలు నిర్మించారు. అయితే దేవాదాయ శాఖ పర్యవేక్షణ లేకపోవటంతో అవి పరాధీనమయ్యాయి. ఈ నేపథ్యంలో నేడు కోట్లు విలువ చేసే శివయ్య ఆస్తులు పట్టణ నడిబొడ్డులో ఉన్నా ఉపయోగించుకోలేని దుస్థితి చోటు చేసుకుంది. కొన్ని ఆస్తుల వివాదాలు దేవాదాయశాఖకు సంబంధించి ట్రిబ్యునల్‌లో ఫైళ్ళు కునుకు తీస్తుండగా మరి కొన్ని ఆస్తులకు సంబంధించిన వివాదాలు సుప్రీం కోర్టు స్టేటస్‌కోలో శిధిలావస్థకు చేరుకుంది. అయితే ఇక్కడ పని చేసే అధికారులు మాత్రం రాహుకేతుదోష నివారణ పూజలు ఆదాయాలు, బ్యాంకు డిపాజిట్లు తమ పబ్బం గడుపుకుంటున్నారు.ఆర్‌జెసిలు వివాదాలు పరిష్కరించాల్సి ఉండగా ఇప్పటికి నలుగురు ఆర్‌జెసిలు శ్రీకాళహస్తీశ్వరాలయ ఇటలుగా వచ్చారు.కానీ ఏ ఒక్కరు కూడా తమ పరిధిలోని సమస్య జోలికి వెళ్ళక పోవటంలో అంతర్యమేమిటన్నది డాలర్లప్రశ్నగా మారింది.ఈ కోట్ల విలువ చేసే ఆస్తులకు సంబంధించి పట్టించుకుంటున్న పాపాన పోలేదు. దాంతో ఈ ఆస్తుల కథ కోర్టు గడపల్లో నలుగుతుంది. మరి శివయ్య అధికారులకు మంచి మనసు ఎప్పుడిస్తాడో ఏమో?

**ట్రిబ్యునల్ పరిధిలో సంస్కృతపాఠశాల,నాళ్వార్ మఠం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సదుపాయాలకు కొందరు దాతలు రాజులు ఏర్పాట్లు చేశారు. అయితే ఈ భూములకు సంబంధించి 1995లో అప్పటి దేవాదాయశాఖ శ్రీకాళహస్తిలోని దేవాదాయశాఖ ఆస్తులకు సంబంధించి విచారణ జరిపారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలో సుమారు 12 సత్రాల్ని దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నట్లు ధృవీ కరించారు. అయితే కొన్ని ట్రస్టులు తమ లెక్కల్ని చూపి ట్రస్టుల్ని నిర్వహిస్తున్నట్లు తమ పరిధిలోనే ఉంచుకున్నారు.అయితే దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం సత్రాలు అనేది భక్తుల సదుపాయాలకు కల్పించబడినవి కాబట్టి అవి దేవాదాయశాఖకు చెందినవిగా చట్టం చెబుతుందన్నారు. అయితే ఇక్కడి రూ.కోట్ల విలువ చేసే సత్రాల్ని కొందరు ఆక్రమించు కున్నారు. మరి కొందరు నిర్వాహాకులు విచ్చల విడిగా అమ్ముకున్నారు.ఈ నేపథ్యంలో పట్టణ నడిబొడ్డులోని సంస్కృతపాఠశాలను చొక్క లింగం అనే కుటుంబీకులు విక్రయించు కున్నారు.

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
INDOSTAR
స్వాధీనతా ప్రకటన (నిబంధన 8(1) మరియు (2))
LNELRLAP-12210020846, LNELRLAP-01230028042
రూ.8,89,060/-
25-06-2024
ప్రదేశం : పశ్చిమ గోదావరి, AP
తేది : 28.06.2024
సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

# యుద్ధప్రాతిపదికన డయేరియా నివారణ చర్యలు చేపట్టండి : వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న వైద్యఆరోగ్యశాఖ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా డయేరియా ప్రభలకుండా యుద్ధప్రాతిపదికన నివారణా చర్యలు చేపట్టాలని ఎక్కడైనా అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని వైద్యఆరోగ్యశాఖ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్ డియంహెచ్‌ఓలను ఆదేశించారు. మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్‌లోని వైద్యఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం నుండి అన్ని జిల్లాల వైద్యఆరోగ్యశాఖ అధికారులతో ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్ మాట్లాడుతూ డయేరియాను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో కమిటీని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా డయేరియా కేసులు వస్తే రాష్ట్రకమిటీ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సురక్షితంగా లేని నీటి వనరుల్ని తనిఖీ చేసి దృవీకరించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రయివేటు వైద్యశాలలో చేరిన డయేరియా కేసుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేయాలని కోరారు. ఎక్కడైనా డయేరియా కేసులు నమోదయితే వెంటనే రాష్ట్ర కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. డయేరియా పై ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు సమీక్షించారని గుర్తుచేసారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లు నీటిపరీక్షలు చేస్తున్నదీ లేనిది తరచు తనిఖీలు చేయాలని, వీటిపై పిహెచ్‌సి వైద్యాధికారులదే బాధ్యత అన్నారు. సక్రమంగా నీటిపరీక్షలు చేయని హెల్త్ ఆఫీసర్‌లపైనా, పర్యవేక్షణా లోపం ఉంటే పిహెచ్‌సి వైద్యధికారిపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సికిల్‌సెల్ ఎనిమియా రోగులకు నెలాఖరులోగా గుర్తింపుకార్డులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సున్నా ప్రసవాలు ఉన్న తిరుపతి, శ్రీకాకుళం జిల్లాల డియంహెచ్‌ఓలు, సంబందిత పిహెచ్‌సిల మెడికల్ ఆఫీసర్‌లతో సమావేశమై తక్షణ చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్ సూచించారు. పిహెచ్‌సిలో ప్రసవాలు జరిగేలా చూడాలని, ఈదిశగా గర్భిణిలకు అవగాహన కల్పించటంతోపాటు, వారిలో నమ్మకాన్ని కలిగించేలా వైద్యాధికారులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజారోగ్యకుటుంబసంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనీల్‌కుమార్, నేషనల్ హెల్త్‌మిషన్ స్టేట్‌ప్రోగ్రాం మేనేజర్ యం.శ్రీనివాసరావు, సిఎఓ ఆర్.గణపతిరావు, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి డిడిలు, పిలోలు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

Vi
మాతో చెప్పండి
మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.
Vi కేర్
మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయిల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగల్ ప్లే స్టోర్ లేదా ఆప్ స్టోర్ నుంచి Vi ఆప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరిన్ని అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.
VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ
మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.
- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.
సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం
- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పేయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.
అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు
Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శ్రీ. గిరీష్ హోల్లా, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు, ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమేయిల్ చేసి లేదా శ్రీ. గిరీష్ హోల్లా, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN – L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్– 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.
రిజిస్టర్డ్ కార్యాలయం
వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్– 382011, గుజరాత్
ఫో: +91 796671 4000
Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345

వార్త

అందరికీ ఆశయాలుంటాయి. కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు. చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.

-బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# ప్రకృతి పగబట్టిందా?

ఈసారి కూడా నైరుతి రుతుపవనాలు దోబూచులాడుతున్నాయి. వచ్చినట్టే వచ్చి రైతన్నకుతీవ్ర నిరాశను మిగులుస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభం కావలిసిన రోహిణికార్తె మృగశిర కార్తెలు దాటిపోయాయి. ఆరుద్ర గడిచిపోతున్నది. అయినా ఇంకా వర్షాల జాడ కన్పించడంలేదు. వాతావరణశాఖ యథాప్రకారం అదిగో ఇదిగో వస్తున్నాయి అంటూ కాలం గడుపుతున్నారు. రోజుకొక మాట మారుస్తూ అన్నదాతలను గందరగోళంలో పడేస్తున్నాయి. ఎందుకోఏమోకానీ ఇటీవల కాలంలో వాతావరణశాఖ అంచనాలు వాస్తవరూపం దాల్చడం లేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలతో అమెరికా లాంటి పాశ్చాత్యదేశాలు ఎన్నో వాతావరణానికి సంబంధించి అంతోఇంతో కచ్చితమైన సమాచారం అందిస్తూ పురోగాభివృద్ధివైపు పరుగులీడుతుంటే భారత్‌లో కాలం చెల్లిన పరికరాలతో చాలీచాలని సిబ్బందితో వాతావరణశాఖ కుదేలవుతున్నదనే ఆరోపణలను కొట్టివేయలేం. బంగాళాఖాతంలో అల్పపీడనమో, మరొకటో ఏర్పడితే తప్పవర్షాలు కురిసే అవకాశం లేకుండాపోతున్నది.ఈసారి కూడా వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ఏంచేయాలో రైతులకు దిక్కుతోచడం లేదు.వాస్తవంగా చూస్తే ఈ ఖరీఫ్‌లో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, మే నెలలోనే వాతావరణ శాస్త్రజ్ఞులు చేసిన ప్రకటనలతో రైతుల్లో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి ఎరువులు, విత్తనాలు అన్నీ సమకూర్చుకున్నారు. అదే వాతావరణశాఖ కొద్దిగా ఆలస్యం కావొచ్చన్నారు. ఆ తర్వాత కేరళను తాకాయి, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు ద్వారా తెలుగురాష్ట్రాల్లోకి ప్రవేశిస్తాయని చెప్పారు. ఇప్పుడు కూడా మరో రెండు రోజులు వర్షాలున్నాయంటూ ఎప్పటికప్పుడు చెప్తూనే ఉన్నారు. అయితే అక్కడక్కడ అల్పపీడనమో, రుతుపవనాల పరిస్థితోఏమోకానీ వర్షపు జల్లులు పడుతున్నాయి. వాస్తవంగా చూస్తే హిందూ మహాసముద్రం నుంచి వచ్చే రుతుపవనాలు రెండుపాయాలుగా విడిపోతాయి. అందులో ఒకటి అరేబియా మీదుగా కేరళ, మహారాష్ట్ర ద్వారా భారత్‌లోకి ప్రవేశిస్తాయి. మరో పాయ అండమాన్ దీవుల మీదుగా బంగాళాఖాతం ద్వారా ఈశాన్య భారతంలోకి ప్రవేశిస్తాయి. ఇది ప్రతి యేడాది జరిగే నైరుతి రుతుపవనాల గమనం. అలాగే వాతావరణ శాస్త్రజ్ఞులు కూడా అంచనాలువేశారు. తెలుగు రాష్ట్రాల్లోకి వచ్చిన తర్వాత బలహీనపడినట్లు చెప్తున్నారు. కేరళ, కర్ణాటక ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. రాయలసీమలో కూడా జల్లులు కురిశాయి. తెలంగాణకు సంబంధించినంతవరకు అక్కడక్కడ కురిసిన వర్షాలతో రైతులు లక్షలాది ఎకరాల్లో మెట్టపంటలు విత్తారు. పర్యావరణంలో కాలుష్యం పెరగడం వల్ల రుతుపవనాలు అంచనాల మేరకు కదలడం లేదని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. అయితే బంగాళాఖాతంలో ఏర్పడనున్న ద్రోణుల కారణంగా కదలికలు ఏర్పడవచ్చునని అంచనా వేస్తున్నారు. ఈ అంచనాలతో రైతుల్లో ఆశలు పుట్టుకు వస్తున్నాయి. కారణాలు ఏమైనా వర్షాలు ఆలస్యమయ్యే కొద్దీ రైతుల్లో ఆందోళన అంతకంతకు పెరిగిపోతున్నది. భూగర్భజలాల మట్టం ఏదో కొన్నిప్రాంతాల్లో తప్ప చాలా ప్రాంతాల్లో తగ్గిపోతుండడంతో బోరుబావులు నోరెళ్లబెడుతున్నాయి. వరినార్లు పోసిన రైతులు బోరుబావుల కింద కొద్దోగొప్పో సాగు చేసేందుకు చేస్తున్నప్రయత్నాలు ఫలించడం లేదు. నీటి లభ్యత ఆశించినమేరకు లేకపోవడంతో ఆకాశం వైపు చూస్తున్నారు. అన్నింటికంటే మెట్టపంటల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. రోహిణికార్తె చివరల్లో కురిసిన జల్లులతో దుక్కులు చేసుకొని విత్తిన మెట్టపంటలు కళ్లముందే మాడిపోతున్నాయి. ముఖ్యంగా పత్తి ఈసారి దాదాపు యాభైలక్షల ఎకరాలవరకు విత్తినట్టు అధికార లెక్కలే చెబుతున్నాయి. ఇందులో సగానికిపైగా విత్తనాలు భూమిలోనే మాడిపోయాయి. మరో నాలుగైదు రోజుల్లో వర్షం రాకపోతే మిగిలినవి కూడా మట్టిలో కలిసిపోతాయని రైతులు వాపోతున్నారు. ఇక ప్రాజెక్టుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. దాదాపు అన్ని ప్రాజెక్టులలోనూ కేవలం డెడ్‌స్టోరేజీ నీరు మాత్రమే ఉంది. కనీసం నార్లు పోసేందుకు కూడా నీరుఇవ్వలేని పరిస్థితి. పాలకులు వ్యవసాయరంగాన్ని పురోగాభివృద్ధివైపు నడిపేందుకు ఎన్నివేల కోట్లు ఖర్చుపెడుతున్నా మరెన్ని పథకాలు ప్రవేశపెడుతున్నా రైతుల బతుకులు ఏమాత్రం ఆశాజనకంగా లేవు. విత్తే దగ్గర నుంచి విక్రయించే వరకు అన్నీ సమస్యలే. అడుగడుగునా తోటి మానవుడు చేస్తున్న దగాతో రైతులు విలవిల్లాడిపోతున్నారు. ఈ దళారీ వ్యవస్థను రూపుమాపేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దళారీ వ్యవస్థ అంతకంతకు పెరుగుతున్నదే తప్పతగ్గడం లేదనేది జగమెరిగిన సత్యం. దళారీ వ్యాపారంతో కొందరు రాజకీయ నాయకులు పరోక్షంగా సంబంధాలు ఉండడం వల్ల దీనిని పూర్తిగా నియంత్రించలేకపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ప్రకృతి కూడా రైతుల పట్ల పగబట్టి వ్యవహరిస్తున్నదా అనిపిస్తున్నది. ఏదిఏమైనా వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ప్రభుత్వమే యుద్ధప్రాతిపదికపై చర్యలుచేపట్టి అన్నదాతలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. విత్తిన విత్తనాలు వర్షాభావంతో మొలకెత్తకుండా భూమిలోనే కలిసిపోవడంతో రెండోసారి విత్తే రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించాలి. వర్షాలు ఆలస్యమయ్యే కొద్దీ అందుకు అనుగుణంగా ఖరీఫ్ ప్రణాళికల్లో మార్పులు చేసి రైతులకు ఆచరణయోగ్యమైన సలహాలు అందించడమేకాక సకాలంలో సరసమైన ధరలకు ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలి.

రథం ఒకే చక్రంతో ఎలా నడవలేదో అలాగే కేవలం అదృష్టంతోనే పనులు నెరవేరవు. అదృష్టం, మానవ ప్రయత్నం రెండూ కార్యసాధన అనే రథానికి రెండు చక్రాలు.



ఎమర్సన్

హింసకు హేతువు అహంకారం. అహంకారమే స్వపరభేదాలను సృష్టిస్తుంది. ఈ విభేదాలు హింసకు దారితీస్తాయి.



శ్రీ రమణ మహర్షి

# ప్రజావాక్కు



### తెలుగు వెలుగు

పద్దెనిమిదోవ లోక్‌సభలో తెలుగురాష్ట్రమంత్రులు తెలుగులోనే ప్రమాణస్వీకారం చేయడం ఒక శుభ పరిణామం. తెలుగువెలుగు దేశంలో ప్రసరించుటలో ఇది ఒక మొదటి మెట్టు. చాలా మంది సభ్యులు హిందీలో మాతృభాషలో ప్రమాణస్వీకారంచేస్తున్నారు. అలాంటప్పుడుమన తెలుగు రాష్ట్ర మంత్రులు కూడా ఉత్సాహంతో తమ మాతృభాషలో ప్రమాణస్వీకారం చేయడం ఆహ్వానించదగినది. తెలుగు భాషకు ఆదరణ కరువైన ఈ రోజుల్లో కేంద్ర మంత్రులు, సభ్యులు తెలుగులో ప్రమాణ స్వీకారం చేయడం ఒక గొప్పమార్పు. ఇంకా అందరిని ఆశ్చర్య గొలిపే తెలుగు వెలుగు ఏమిటంటే తమిళనాడు సభ్యుడు క్రిష్ణగిరి ఎంపి గోపినాథ్ తెలుగులో ప్రమాణస్వీకారం చేయడం.

-డాక్టర్ జయప్రకాష్‌రెడ్డి, నల్గొండ

### ధరలను తగ్గించండి సారు

సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెరుగుతున్నాయి. గత కొన్ని వారాలుగా నిత్యావసరాలకు రెక్కలొచ్చాయ్. కందిపప్పు, పెసరపప్పు, నూనె, చింతపండుఎండుమిర్చి అన్ని ధరలు ఆకాశాన్ని అంటాయి. వాటికితోడు కూరగాయల ధరలు కూడా పెరగడం వలన జనం విలవిల లాడుతున్నారు. మరోపక్క ఉల్లి ధర కూడా భారీగా పెరిగింది. టమాటలు కిలో నూరురూపాయలు. కావడంతో ఏంకొనాలో ఏమి తినాలో తెలియకప్రజలు నానాపాట్లు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణం పెరిగిన ధరలను నియంత్రించాలి. సబ్సిడీలో ఉల్లిపాయలను టమాటలు అందివ్వాలి. రైతులనుండి, పొరుగు రాష్ట్రాల నుండి, కూరగాయలు సరుకును ప్రభుత్వమే కొని ప్రజలకు అందివ్వాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఐకమత్యం

జీవులలోకెల్లా అతిచిన్న జీవి చీమ. క్రమశిక్షణకు మారుపేరుగా వరుసగా నడుచుకుంటాయి చీమలు. ఆహారాన్ని పొదుపుచేసి, భద్రపరచి అవసరమైనప్పుడు అన్ని చీమలు కలిసి పంచుకుంటాయి. ఇది వాటిల్లో ఉన్న త్యాగగుణం. వాటికి నేను సంపాదించాననే అహంకారం ఉండదు. ఈ పుట్టనాదనే స్వార్థం ఉండదు. నిత్యం కులమతాలతో, అక్రమ సంపాదనతో, ఈర్ష్య, ద్వేషాలతో రగిలిపోయేవారు. వీటి నుండి నేర్చుకోవాల్సింది ఎంతైనా ఉంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఏకపక్ష నిర్ణయాలు సమంజసం కాదు

భారతీయ న్యాయసంహిత, భారతీయ సురక్ష సంహిత లాంటి బిల్లులు తీసుకురావడంలో ఎవరికి ఎటువంటి అనుమానాలు ఇబ్బందులు ఉండనవసరంలేదు. ఏదోనాలుగు మంచి మాటలు వ్యవస్థీకృతంనేరాలు మహిళల హత్యానేరాలు పిల్లలపైన అఘాయిత్యాలు లాంటివి జరిగినప్పుడు తీసుకునే కఠిన శిక్షల విషయంలో ఏమి సందేహంలేదు. అనుమానం లేదు. కానీ సమగ్రమైన చర్చవేయకుండా పబ్లిక్ డొమైన్‌లో సలహాలు స్వీకరించకుండా ఇంత ముఖ్యమైన శాసనాలు ఎలా రూపొందిస్తారు అని ప్రశ్న. అంతేకాదు ఉపా లాంటి కఠిన చట్టాల విషయంలో స్పష్టమైన హామీ బాకీ పడకపోవడం విడ్డూరం. ఎందుకంటే ఈ కఠినమైన చట్టాలవల్ల కేవలం అనుమానంతో మాత్రమే మనుషులను ఏళ్లకుఏళ్ల జైలులో వేస్తే వచ్చేలాభం ఏమిటి. స్వేచ్ఛపైనసంకెళ్లుతప్ప. అసలువిచారణ లేకుండాఎలాజైళ్లలో వేస్తారు.

-భారత అవినాష్, జనగామ

### తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

దేశ భాషలందు తెలుగు లెస్స అన్నారు శ్రీకృష్ణదేవరాయులు. గత దశాబ్దకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ఆంగ్ల భాషలో మాట్లాడడం గొప్పగా భావిస్తున్న ఈతరుణంలో తమిళనాడు ఎంపి గోపీనాథ్ లోక్‌సభలో ప్రమాణస్వీకారం తన మాతృభాష తెలుగులో చేయడం హర్షణీయం. ఈ పరిణామం తెలుగు భాషాభిమానులను పులకింపచేసింది. ఇదే స్ఫూర్తిని చట్టసభల్లో జరిగే చర్చల్లోనూ, ప్రశ్నలను లేవనెత్తడంలోనూ చేయాలి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల శాసనసభ సమావేశాలు జరిగేసందర్భంలో సభాపతులు తెలుగుకు ప్రాధాన్యత కల్పించాలి. ప్రభుత్వ ఉత్తర్వులు కూడా తెలుగు భాషలో ఉండేటట్లు చూడాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

మన తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి మహానటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజాచైతన్యం కలిగించిన వ్యక్తిశక్తిఎన్టీఆర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా కేంద్రంలో చక్రం తిప్పిన మహామనిషి ఎన్టీఆర్. ఎన్టీఆర్. కేంద్రంలో మోడీ, ఎపిలో చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని గమనించి ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అనర్హుల ఏరివేతే సరైన పరిష్కారం

**గతంలో రేషన్ కార్డు మంజూరు చేసినప్పుడు రూల్స్ సరిగా వర్తింపచేయలేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అనర్హులకు రేషన్ కార్డులు దక్కాయనే ఆరోపణలు వచ్చాయి. దీంతో రేషన్ కార్డుల ఏరివేతకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించిన, రాజకీయ కారణాల వల్ల ముందుకు సాగలేదు. అయితే విమర్శల భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనర్హులకు రేషన్ కార్డులను రద్దు చేసే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందా? అనేది అనుమానంగా ఉన్నది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అర్హులకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి రిస్క్ తీసుకోక తప్పని పరిస్థితి ఉంది.**



ఫిరోజ్ ఖాన్

అర్హులందరికీ రేషన్‌కార్డులు, ప్రభుత్వ పథకాలు అందచేస్తామని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అనర్హులకు రేషన్ కార్డులు తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే ఆ ధైర్యం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేయగలదా? అనే అనుమానం వ్యక్తమవుతున్నది. రాష్ట్రంలో ఇప్పటికే 90 లక్షలకుపైగా రేషన్‌కార్డులున్నాయి. మరో 10 నుంచి 15 లక్షల రేషన్ కార్డుల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. మరోవైపు రేషన్‌కార్డులతో ఆధార్‌కార్డు లింక్ ప్రక్రియ కొనసాగుతున్నది. దీని గడువును కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరు 30 వరకు పొడిగించింది. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాటి అమలుకు కసరత్తు ప్రారంభించింది. 2023 డిసెంబరు 28 నుంచి 2024 జనవరి 6వ తేదీవరకు ప్రజాపాలన పేరిట గ్రామ, పట్టణ, వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహించి అభయహస్తం పేరిట దరఖాస్తులను స్వీకరించింది. దీంతోపాటు కొత్త రేషన్ కార్డుల కోసం రైతు దరఖాస్తులను తీసుకున్నది. ఇందులో సుమారు పది లక్షల మంది వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మరో ఐదులక్షల దరఖాస్తులను పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో సుమారు 15 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. కొత్త వాటిని జారీ చేస్తే రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటి దాటే అవకాశముంది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలైనా లేదా ఆరోగ్యశ్రీ లాంటి ఏ ఇతర సంక్షేమ పథకాలైనా వాటి ద్వారా లబ్ధిపొందాలంటే రేషన్‌కార్డు తప్పనిసరి. గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ ఆహార భద్రతకార్డులు కేవలం రేషన్ కోసమేనని చాలాసార్లు ప్రకటించినా ప్రతి పథకానికి రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకున్నది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబమని నిరూపించేందుకు రేషన్‌కార్డే ప్రధాన కార్డుగా మారింది. ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్న గృహజ్యోతి, మహాలక్ష్మిలోని గ్యాస్‌సిలిండర్ స్కీమ్స్‌కు రేషన్‌కార్డు తప్పనిసరిగా మారింది. ఇందిరమ్మ ఇండ్లు, చేయూత వంటి స్కీమ్స్ ప్రయోజనాలు సైతం రేషన్‌కార్డు ఉంటేనే అందుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరోగ్యశ్రీ వైద్యసేవలు కూడా రేషన్‌కార్డు ఉన్న వారికే అందుతున్నాయి. దీంతోపాటు స్థానికధ్రువీకరణ, ఆదాయ ధ్రువపత్రం మంజూరుకు కూడా అధికారులు రేషన్ కార్డు అడుగుతున్నారు. దీంతో రేషన్‌కార్డు ఎంత ముఖ్యమైందో ప్రజలకు అర్థమైంది. రేషన్‌కార్డుల కోసం అర్హులను గుర్తించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో కొన్ని మార్గదర్శకాలు విడుదల చేశాయి. అనర్హులు సైతం రేషన్ కార్డు ద్వారా వివిధ ప్రయోజనాలను పొందుతున్నట్లు గురించి, వారి రేషన్ కార్డులను తొలగించేందుకు కసరత్తు సైతం చేశాయి. కరోనా అనంతరం అనర్హులు తమ రేషన్ కార్డులను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వంద చదరపు మీటర్ల కంటే ఎక్కువ నిడివి గల ఇల్లులేదా ఫ్లాట్, కారు లేదా ట్రాక్టర్, గ్రామంలో రూ.2 లక్షలఎక్కువ వార్షికాదాయం, నగరాల్లో రూ. 3లక్షల కంటే ఎక్కువ వార్షికాదాయం గలవారు సంబంధిత తహసీల్దార్‌కు లేదా డిఎస్‌వో ఆఫీసులోగానీ రేషన్ కార్డు సరెండర్ చేయాలని కేంద్రం పేర్కొన్నది. అంతేకాకుండా ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువకాలం పాటు రేషన్ కార్డు ద్వారా ఆహార ధాన్యాలు సేకరించని వారి రేషన్ కార్డులను సైతం రద్దు చేయవచ్చనే ఆలోచన చేసింది. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కోసం గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం 360 డిగ్రీస్



అనే సాఫ్ట్‌వేర్‌ను తయారు చేయించింది. ఎన్ఐసి, ఐటి తదితర శాఖలు సంయుక్తంగా రూపొందించిన ఈ సాఫ్ట్‌వేర్‌లో ఆదాయపు పన్ను చెల్లించేవారు, ఉద్యోగులు, ఇలా పౌరులకు సంబంధించి వివిధ శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని పొందుపరిచింది. దీనిద్వారా కొత్త రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను ఆధార్ నంబర్ల ద్వారా జల్లెడ పట్టింది. ఒకవేళ ఈ సాఫ్ట్‌వేర్‌లో దరఖాస్తుదారుడికి సమాచారం దొరికితే సదరు అప్లికేషన్‌ను తిరస్కరించాలని భావించింది. లేకపోతే సదరు దరఖాస్తును సంబంధిత జిల్లా అధికారులకు పంపేందుకు సిద్ధమైంది. అనర్హులకు చెక్‌పట్టేందుకు ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నట్లు అప్పట్లో పౌరసరఫరాల శాఖ చెప్పింది. అంతేకాకుండా కొత్త నిబంధనలు సైతం అప్పటి ప్రభుత్వం తయారు చేసినట్లు ప్రచారం జరిగింది. దరఖాస్తుదారుడు తెలంగాణకు చెందిన వాడై ఉండాలనీ, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్‌కం ట్యాక్స్ చెల్లించేవారు, కార్లు, బంగ్లాలు ఉన్నవారు, మూడున్నర ఎకరాల కంటే ఎక్కువ భూమి రైతుబంధు తీసుకుంటున్నవారు రేషన్‌కార్డులకు అనర్హులుగా ప్రకటించాలని గత ప్రభుత్వం భావించినట్లు ప్రచారంజరిగింది. అయితే ఈ 360 డిగ్రీస్ సాఫ్ట్‌వేర్ ఫెయిల్ అయినట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఎంతో మంది అర్హుల దరఖాస్తులు సైతం ఈ సాఫ్ట్‌వేర్ వల్ల రిజెక్ట్ అయ్యాయని విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత బిఆర్‌ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ముందుకు సాగించలేదు. రేషన్ షాపుల్లో సరుకుల కోటా చాలా వరకు మిగిలిపోతుండడంతో గత ప్రభుత్వం పరిస్థితి గురించి ఆరా తీసింది. చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరుకులను చాలా మంది తీసుకోవడం లేదని గుర్తించింది. చాలామంది ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందడానికి మాత్రమే రేషన్ కార్డులను తీసుకున్నారని తేల్చింది. ఈ క్రమంలో ఆదాయపు పన్ను చెల్లించేవారు. కారు కలిగి ఉన్నవారు, ఇలా పలు రకాలుగా వివరాలను ఆయాశాఖల నుంచి సేకరించింది. ఆ సమాచారం ఆధారంగా కొందరి కార్డులను తొలగించింది. ఆ లెక్కన ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే లక్షకుపైగా కార్డులను రద్దు చేశారు. రాష్ట్రవ్యాప్తంగానూ చాలాకార్డులు రద్దయ్యాయి. దీంతో అప్పుడు పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. తాము అర్హులమని అయినా తమ కార్డులను తొలగించామని చాలామంది వాపోయారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 90 లక్షల కార్డుల్లో ఇరవై శాతానికిపైగా అనర్హుల చేతుల్లోనే ఉన్నాయనే చర్చ ఉంది. కార్లు, పెద్దపెద్ద బంగ్లాలు కలిగిఉండి నెలకు లక్షల రూపాయలు అద్దెల రూపంలో తీసుకుంటున్న వారు సైతం రేషన్ కార్డు కలిగి ఉన్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారాలతో కోట్లాది రూపాయలు కూడబెట్టుకున్నవారు సైతం రేషన్‌కార్డు ద్వారా వివిధ సంక్షేమ పథకాలు పొందుతున్నారు. కోట్లాది రూపాయల ఇండ్లలో ఉంటూ గృహజ్యోతి, మహాలక్ష్మి వంటిస్కీమ్స్‌ను యూజ్ చేసుకుంటున్నారు. అదే సమయంలో కాంట్రాక్టు, ప్రైవేట్ ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనల వల్ల రేషన్ కార్డు పొందలేక అనేక రకాల స్కీమ్స్‌కు దూరమవుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు రూపొందించి రేషన్‌కార్డులు మంజూరు చేస్తేనే అర్హులకు లాభం జరిగే అవకాశముంది. ఇందుకోసం ముందుగా బిపిఎల్ ప్రమాణాలను మార్చాల్సిన అవసరముంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో యేడాదికి రూ.లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో యేడాదికి రెండు లక్షల లోపు ఆదాయం ఉన్నవారిని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిగా ప్రభుత్వం గుర్తిస్తున్నది. ఈ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో రూ.నాలుగు లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. ఐదు లక్షలుగా పెంచితే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. యెల్లో ప్లేట్ కార్లను మినహాయించి వైట్ ప్లేట్ కార్లు కలిగిన వారు, నివాస యోగ్యానికి అదనంగా ఉన్న స్థలాల్లో షట్టర్లు, మడిగెలువేసి అద్దెలు పొందుతున్నవారు, రూ.ఏడు లక్షలకుపైగా సంపాదిస్తూ ఐటి కడుతున్నవారు, ప్రభుత్వ ఉద్యోగుల్లోనూ ఏడు లక్షలకుపైగా సంపాదిస్తున్నవారి వద్దరేషన్ కార్డులుంటే వాటిని రద్దుచేసి, అర్హులకు అందిస్తే బాగుంటుంది. గతంలో రేషన్ కార్డు మంజూరు చేసినప్పుడు రూల్స్ సరిగా వర్తింపచేయలేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అనర్హులకు రేషన్ కార్డులు దక్కాయనే ఆరోపణలు వచ్చాయి. దీంతో రేషన్ కార్డుల ఏరివేతకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించిన, రాజకీయ కారణాల వల్ల ముందుకు సాగలేదు. అయితే విమర్శల భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనర్హులకు రేషన్ కార్డులను రద్దు చేసే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందా? అనేది అనుమానంగా ఉన్నది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అర్హులకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి రిస్క్ తీసుకోక తప్పని పరిస్థితి ఉంది.

# విద్యావ్యవస్థలో సమూల మార్పు అవసరం

చిలగాని జనార్దన్

విద్యావిధానంలో సమూల మార్పుతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం. పాఠశాల, ఇంటర్, ఉన్నత, సాంకేతిక, ఇలా ఆయా విభాగాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నేటి చదువు సర్టిఫికెట్లకే పరిమితమవుతున్నట్లు స్పష్టమవుతుంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనతోపాటు సత్‌ప్రవర్తన, సామాజిక సేవ, విజ్ఞానం, మానవీయ విలువలు పెరిగేలా విద్యావిధానాన్ని రూపొందించాల్సిన అత్యవసరం ఉంది. పాఠ్యాంశాల్లో చేర్పులు మార్పులు చేయాల్సి ఉంది. ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే తప్ప అభివృద్ధి సాధ్యంకాని పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొంత ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తున్నా శరవేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో మొత్తం 41 వేల369 పాఠశాల్లో 10వేల 967 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. మొత్తం విద్యార్థుల్లో సగానికిపైగా ప్రైవేట్ విద్యను బలోపేతం చేయడంతోపాటు సమాంతంగా ప్రైవేటు దోపిడీని నియంత్రించాలి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మార్పుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టినా కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ లోపించినట్లు కనిపిస్తోంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. ఇవిఎంల ఖాళీలు భర్తీకాకపోవడం, డిఇవోల నామమాత్ర పర్యవేక్షణవల్ల ప్రభుత్వ లక్ష్యంనెరవేరడం లేదు. ఈనెల 1 నుండి 19 వరకు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో నామమాత్ర ప్రవేశాలే ఇందుకు నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచకపోవడం వల్ల పౌష్టికాహారం అందక విద్యార్థులు చురుకుగా ఉండలేకపోతున్నారు. ఎక్కువ శాతం మంది బాలికలు ఎనిమీయాతో బాధపడుతున్నట్లు వైద్యశాఖ లెక్కలే చెబుతున్నా, నష్ట నివారణ చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో గురుకులాల్లో చదువుతున్న తొమ్మిది లక్షలమంది విద్యార్థులకూ పౌష్టికాహారం అందని పరిస్థితి నెలకొంది. ఆరో తరగతి పిల్లోడికి రోజులో రెండుపూటల భోజనం, ఉదయం అల్పాహారానికి ప్రభుత్వం రూ.31.66 ఖర్చు చేస్తుందంటే ప్రస్తుతం పెరిగిన సరుకుల ధరలవల్ల ఏ మేరకు పౌష్టికాహారం అందుతుందో అర్థమవుతుంది. గురుకులాల్లో ప్రవేశాలకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నా మౌలికసదుపాయాల కల్పనపై దృష్టి సారించడం లేదు సర్కారు. అయితే వేలాదిసంఖ్యలో గురుకులాలు అద్దెభవనంలో సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు హామీ ఎలాఉన్నా ప్రస్తుత దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలలపై నిర్లక్ష్యం, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు వరంగా మారింది. ప్రచార ఆర్భాటాల్లో ముందంజలో ఉన్నా యి. కలర్‌ఫుల్ బ్రోచర్లతో సిబ్బంది ఇంటింటా ప్రచారం కొనసాగిస్తున్నారు. తల్లిదండ్రులను ప్రలోభాలకు గురి చేస్తూ ప్రవేశాలు చేయిస్తున్నారు. ఇక ఫీజులు రూ.25 వేలనుండి లక్షా 20 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షలకు పైగా విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతుండగా ఇందులో 20లక్షల వరకు మధ్యతరగతి వర్గాల పిల్లలే ఉన్నారు. సగటున యేటాఒక్కో విద్యార్థిపై రూ.45వేలవరకు అప్పులు చేసి మరీ చదివిస్తున్నారంటే పరిస్థితి ఎలా దారుణంగా ఉందో తెలుస్తుంది. పుస్తకాలు, యూనిఫాం, షూస్ పేరుతో ఒక్కో విద్యార్థి నుండి రూ.15వేల వరకు అదనంగా దోపిడీ చేస్తున్నాయి సంస్థలు. కేవలం వీటివల్ల రాష్ట్రవ్యాప్తంగా మధ్య తరగతి తల్లిదండ్రులు రూ.మూడువేలకోట్ల వరకు దోపిడీకి గురవుతున్నట్లు అంచనావేయవచ్చు. గత బిఆర్‌ఎస్ ప్రభు త్వం హయాంలో విద్యాదోపిడీ పెరిగిందని చెప్పుకునే ప్రస్తుత కాంగ్రెస్‌ప్రభుత్వం. ఈ విద్యాసంవత్సరానికి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాపార కట్టడికి తీసుకున్న చర్యలేవీ లేవనేది దీనిద్వారా స్పష్టమవుతుంది. 6-14 సంవత్సరాల వయసు గల వారి కొరకు 2009లో ఉచిత, నిర్బంధ విద్య చట్టంచేసింది కేంద్రసర్కారు. ఆర్టికల్ 21-ఏ ప్రకారం ప్రతి పిల్లవాడికి ప్రాథమికోన్నతస్థాయి వరకు సంతృప్తికరమైన, సమాన నాణ్యమైనవిద్యను పొందడం వారిహక్కు.

# ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలి

ఉజ్జిని రత్నాకర్ రావు

దేశవ్యాప్తంగా 60 గనులను కేంద్రం వేలం వేయుచున్న నేపథ్యంలో తెలంగాణలోని 'శ్రావణ పల్లి' గనితోపాటు గతంలో రెండున్నర సంవత్సరాల క్రితంవేలం వేసి ప్రైవేటు వారికి కేటాయించినప్పటికీ వారు ఉత్పత్తి ప్రారంభించనందున వాటిని కూడా సింగరేణికి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నది. తెలంగాణ నుంచి రెండవసారి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన జి.కిషన్ రెడ్డి కేంద్ర గనుల శాఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, వారి సారథ్యంలోనే హైదరాబాద్‌లో ఈనెల జూన్ 21నుండి గనుల వేలం పాట హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నందు వారు సింగరేణిని కాపాడుకుంటామని గత ఎన్నికల్లో వాగ్దానం చేసిన మేరకు ఈ వేలంలో తెలంగాణలోని 'శ్రావణపల్లి' గని సింగరేణికి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఎల్‌జిపి (లిబరలైజేషన్, గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్) విధానాలతో ముందుకు వెళుతున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వారికి అప్పచెప్పడానికే మొగ్గుచూపుతుంది. తమ ప్రభుత్వం వ్యాపారం చేయదని, అందుకే ప్రభుత్వరంగ పరిశ్రమలు ప్రైవేటీకరిస్తామనిప్రధాన మంత్రి నరేంద్రమోడీ 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే స్పష్టమైన ప్రకటన చేశారు. దానికి అనుగుణంగానే ప్రైవేటీకరణ స్పీడును పెంచారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడానికి డిజిన్వెస్ట్‌మెంట్ కొరకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు. అందుకు అనుగుణంగానే 2015 మార్చి 4, 20 తేదీలలో పార్లమెంటు ఉభయ సభల్లో బొగ్గుగనుల నిబంధనల ప్రత్యేకచట్టం 2015 ఆమోదించారు. ప్రభుత్వ బొగ్గు పరిశ్రమకు రక్షణగా ఉన్న బొగ్గు గనుల జాతీయికరణ చట్టం 1973ను 2018 జనవరి 18న రద్దు చేశారు. కమర్షియల్ మైనింగ్ ప్రాతిపదికన బొగ్గు గనులను కేటాయించడానికి వేలంపాటను ప్రారంభించినారు. దీనితో ప్రభుత్వ బొగ్గు పరిశ్రమ భవిష్యత్తుపై ఆందోళనలు ఎక్కువైనవి. ఈ నేపథ్యంలో సంస్కరణలను మరింత స్పీడ్‌గా అమలు చేపడుతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మల సీతారామన్ బాధ్యతలు చేపడుతూ ప్రకటించారు. అందుకు వారు ఎంచుకున్నది, గత సంవత్సరం పాటుగా వాయిదా పడుతూ వస్తున్న బొగ్గు గనులను వేలం ద్వారా ప్రైవేట్ వారికి అప్పచెప్పాలని నిర్ణయించినారు. 1889లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైన 135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన



సంస్థ. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రధాన భాగస్వామ్యమైన సంస్థ. పాలకులు అనుసరిస్తున్న విధానాలకు గతంలో నష్టాలకు గురవుతూ బిఐఎఫ్ఆర్ (బోర్డు ఆఫ్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ రీ కన్‌స్ట్రక్షన్) పరిధి నుండి కాపాడుకున్నారు. 1998-1999 నుండి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించుతూ లాభాలను సాధించుతున్నారు. సింగరేణిలో కేంద్రం వాటా 49శాతం ఉండగా, 51 శాతం వాటాలు రాష్ట్ర ప్రభుత్వం కలిగిఉన్నది. సింగరేణి పరిధిలో 17ఓపెన్‌కాస్ట్, 27అండర్ గ్రౌండ్ గనులలో బొగ్గు వెలికి తీయడం జరుగుతున్నది. మొదట్లో సింగరేణి వ్యాప్తంగా ఒక లక్ష 16వేలకుపైగా కార్మికులు విధులు నిర్వర్తించేవారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్థిక సంస్కరణలు రావడం, మిషన్ మైనింగ్ యాంత్రీకరణ లాంటి సంస్కరణలు రావడంతో ప్రస్తుతం 42 వేల మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. గనులలో బొగ్గు నిల్వలు తగ్గిపోతూ 10-15 సంవత్సరాలలో మూతపడే పరిస్థితి దాపురించబోతున్నది. ఈ పది సంవత్సరాల కాలంలో ఒక కొత్త బొగ్గు బావిని తొవ్వలేదు. హైదరాబాద్ కేంద్రంగా దేశవ్యాప్తంగా ఉన్న 60బ్లాక్‌ల వేలం జరుగుతుంది. అందులో సింగరేణి గనుల మధ్యలో ఉన్న 'శ్రావణపల్లి' బ్లాక్ (శ్రీరాంపూర్, మందమర్రి) కూడా ఉంది. ఈబ్లాక్‌లో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు గతంలోనే సింగరేణి నిర్వహించిన అన్వేషణలో తేలింది. అయితే సింగరేణి తాజా వేలంపాటలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తుంది. సింగరేణి ప్రాంతంలో కొత్తగా మూడు బ్లాకులలో బొగ్గు నిల్వలు ఉన్నాయని స్వయంగా సింగరేణి అన్వేషించి గుర్తించింది. అయితే రెండున్నర ఏళ్లక్రితం తెలంగాణలోని రెండు బ్లాకులను కేంద్రప్రభుత్వం వేలం వేసిన సందర్భంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం వేలానికి దూరంగా ఉండిపోవాలనే నిర్ణయం మేరకు వేలంలో పాల్గొనలేదు. దాంతో సత్తుపల్లి బ్లాక్-3, కోయగూడెం బ్లాక్-3 (ఇల్లందు) గనులను సింగిల్ బిడర్లుగా ప్రైవేట్ సంస్థలు దక్కించుకున్నాయి. అయితే అవి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించలేకపోయాయి. బొగ్గును వెలికితీసే సాధన సంపత్తి ఆసంస్థలకు లేకపోవడమే ఈపరిస్థితికి కారణమని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ రెండు బ్లాకులను తమకు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్నికోరింది. వేలంలో దక్కించుకున్న సంస్థలకు విధించిన షరతులన్నీ తాము నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నామని కూడా చెప్పింది. కేంద్రం నుంచి స్పందన రాలేదు. సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు గని వేలం వేస్తే ఊరుకోమని రాష్ట్రం తరపున పోరాడి తీరుతామని, రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులన్నింటిని సింగరేణికి కేటాయించాలని కేంద్ర మంత్రిని రాష్ట్రం ప్రభుత్వం కోరింది.

# నీట్ లీకులపై తొలి అరెస్టులు



## బీహార్‌లో ఇద్దరిని అరెస్టుచేసిన సిబిఐ

**న్యూఢిల్లీ,జూన్ 27:** నీట్ యుజి పేపర్ లీక్‌కేసుకు సంబంధించి కేసునమోదుచేసిన సిబిఐ మొట్టమొదటి అరెస్టుచేసింది. బీహార్ రాజధాని పాట్నానుంచి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుంది. మనీష్‌కుమార్, అశుతోష్ లుగా వీరిని గుర్తించారు. మనీష్‌కుమార్ తన కారులో విద్యార్థులను తీసుకెళ్లి ఒకఖాళీ స్కూలులో దించేవాడని, కనీసం రెండు డజన్లమంది విద్యార్థులకు లీక్ అయిన పేపర్ ఇచ్చి వాటి జవాబులు పత్రాలు కూడా ఇచ్చి రాయించారని, అలాగే రెండో వ్యక్తి అశుతోష్ తన నివాసంలో విద్యార్థులకు వసతిని కల్పించారని అన్నారు. వీరిద్దరిని ముందు ప్రశ్నించేందుకు పిలిపించిన సిబిఐ విచారణ తర్వాత వారినిఅరెస్టుచేసింది. లీకేజి కేసులో సిబిఐ ఆరు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసింది. మొదటి ఎఫ్ఐఆర్ ఆదివారం నమోదుచేసిన సిబిఐ తర్వాత విద్యాశాఖ దర్యాప్తును సిబిఐకి అప్పగిస్తున్నట్లు ప్రకటించడంతోమరికొన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసింది. సిబిఐ అరెస్టులకు ముందు బీహార్‌పోలీసులు కొంతమందిని అనుమానితులుగా అదుపులోకి తీసుకున్నారు. బీహార్, మహారాష్ట్ర, ఢిల్లీల్లో ఈ అరెస్టులుచేసారు. పరీక్షలకు ఒకరోజు ముందే తమకు ప్రశ్నాపత్రం జవాబులు అందాయని ఒక అభ్యర్థి చెప్పడంతో మొత్తం అందరినీ అదుపులోకి తీసుకున్నారు.

సుమారు 24 లక్షలమంది విద్యార్థులు నీట్ యుజి 2024 పరీక్షకు హాజరయ్యారు. అండర్ గ్రాడ్యుయేట్ వైద్యవిద్యకోర్సులకు గతమేనెల ఐదవ తేదీ పరీక్షనిర్వహించింది. ఫలితాలు ఈనెల 4వ తేదీనే విడుదలచేసింది. షెడ్యూలుకు పదిరోజులముందే విడుదలయింది. అయితే ప్రశ్నాపత్రం లీకులపైనా, 1500 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వడంపైనా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. వివిధకోర్టుల్లో కేసులు కూడా దాఖలయ్యాయి. సుప్రీంకోర్టులో దాఖలుచేసిన కేసులో ఎన్టీయేకు చురకలు కూడా పడ్డాయి.

రానురాను ఈ నీట్ లీకేజి రాజకీయ నినాదంగా మారిపోయింది. నీట్ లీకేజికి సంబంధించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రభుత్వం నిష్పాక్షిక విచారణకు కట్టుబడి ఉందని, నిందితులపై కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నదని వెల్లడించారు. పేపర్ లీకుల్లో ఇటీవలికాలంలో అనేక అవక తవకలు బయటకు వచ్చాయి. పరీక్షలప్రక్రియను మరింత కట్టుదిట్టంచేసేందుకు ప్రభుత్వం మళ్లీ తాజా ప్రణాళికలు చేపట్టింది. నీట్ వివాదంపైనే విపక్ష ఇండియా కూటమి ఇపుడిపుడే పార్లమెంటు సమావేశాల్లో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు అస్త్రశస్త్రాలు సిద్ధంచేసింది.




సిబిఐ, ఇడి దుర్వినియోగం పట్ల నిరసనగా పార్లమెంటు భవనం వద్ద ప్రదర్శన జరిపిన విపక్షాలు

## దేశవ్యాప్తంగా బుల్లెట్ రైళ్లు..



**న్యూఢిల్లీ, జూన్ 27 :** దేశవ్యాప్తంగా బుల్లెట్ రైళ్లను విస్తరించేలా మోడీ సర్కారు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.దేశంలో అత్యున్నత స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము నేడు పార్లమెంట్ ఉభయ సభ లను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రస్తావించారు. 'నా ప్రభుత్వం అధ్యయనం చేపట్టనుంది. తూర్పు, దక్షిణ ఉత్తర ప్రాంతాల్లో ఇవి జరగనున్నాయి' అని పేర్కొన్నారు. సరికొత్త భారత్ ముఖ చిత్రాన్ని అత్యాధునిక మౌలిక సదుపాయాలు మార్చేస్తాయిని తెలిపారు. ఇప్పటికే మొదలైన అహ్మాదాబాద్ – ముంబయి హై స్పీడ్ రైలు వ్యవస్థ పనులు చాలా వేగంగా జరుగుతున్నా యని పేర్కొన్నారు. దాదాపు 508 కిలోమీటర్ల పొడవుతో నిర్మిస్తున్న ఈ కారిడార్ దేశంలోనే మొదటిది.

సాధారణంగా బెల్లెట్ రైళ్ల గంటకు 320 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఈ లెక్కన రెండు నగరాల మధ్య ప్రయాణం కేవలం 2గం. 7 నిమిషాల్లో ఇది పూర్తి చేస్తుంది. ఈ క్రమంలో సూరత్, వడో దరలో దీనికి స్టాప్‌లు ఉన్నాయి.ది నేషనల్ హై స్పీడ్‌రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈప్రాజెక్టును నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టులో తొలి ఫేజ్‌లో సూరత్ – బిల్మోర మధ్య నిర్మాణాన్ని ఆగస్టు 2026నాటికి పూర్తి చేయనున్నారు. తొలిదశలో ఆరు రైళ్లను జపాన్ నుంచి కొనుగోలు చేస్తారు.

ఈ మొత్తం ప్రాజెక్టు ఉన్న మార్గంలో విఖ్రోలీ వద్ద 21 కిలోమీటర్ల మేర హై స్పీడ్ రైలు మార్గం భూగర్భ సొరంగంలోనే ఉంటుంది. ఇందులో ఏడు కిలోమీటర్ల మార్గం సముద్ర గర్భంలో సాగుతుంది. పర్వతాలను తొలుచుకుంటూ అయిదు కిలోమీటర్ల సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. గుజరాత్‌లో ఎనిమిది, మహారాష్ట్రలో నాలుగుచొప్పున మొత్తం 12 రైల్వే స్టేషన్లు రానున్నాయి. బాంద్రాకుర్లా కాంప్లెక్సు వద్ద దాదాపు 10 అంతస్తుల లోతైన నిర్మాణం ఒకటి రానుంది. థాణే – వాపీ మధ్య ఎత్తయిన కారిడార్ పనులూ వేగంగా సాగుతున్నాయి.

## ప్రశ్నపత్రాల లీకేజి నిందితులపై కఠిన చర్యలు

### ఆరు నెలల్లోగా చట్టం: బీహార్ డిప్యూటి సిఎం

**పాట్నా, జూన్ 27:** నీట్ ప్రశ్నాపత్రం లీక్‌పై బీహార్ డిప్యూటీ సిఎం స్రామాట్ చౌధరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై కఠిన చర్యలు చేపడతామని, దీనిపై తాము కఠిన చట్టం తీసుకొస్తామని, భారత ప్రభుత్వం కూడా చట్టంలో ఓ నిబంధన తీసుకొచ్చిందని చెప్పారు. ప్రశ్నాపత్రాల లీకేజ్ బాధ్యులకు పదేళ్ల శిక్ష, జరిమానా విధిస్తారని తెలిపారు. దీనిపై తాము కూడా తదుపరి శాసనసభా సమావేశాల్లో చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడించారు. నిందితులపై కఠిన చర్యలు చేపట్టడం, వేగంగా దర్యాప్తు నిర్వహణతో పాటు నిందితులను మూడు నుంచి ఆరునెలల్లోనే శిక్షించేలా చట్టాన్ని తీసుకొస్తామని తెలిపారు. ఇక నీట్ యూజీ పేపర్ లీక్ కేసుకు సంబంధించి సిబిఐ గురువారం బీహార్‌లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసింది. పాట్నా నుంచి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుంది. అరెస్టయిన నిందితులను మనీష్ ప్రకాష్, అశుతోష్‌గా గుర్తించారు.

## బీహార్‌లో కూలిన మరో బ్రిడ్జి

- వారం వ్యవధిలో నాలుగో ఘటన..
- వంతెనల పటిష్టతపై సర్వత్రా అనుమానాలు



**పాట్నా, జూన్ 27:** బిజెపి, జెడియూ కూటమి పాలనలోని బీహార్ రాష్ట్రంలో వరుసగా వంతనలు కూలిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే మూడు బ్రిడ్జిలు కుప్పకూలగా తాజాగా మరో వంతెన కూలిపోయింది. ఈ వంతెన బహదూర్‌గంజ్, దిఘల్‌బ్యాంక్ బ్లాక్‌లను కలుపుతుంది. ప్రస్తుతం ఈ వంతెన కూలిపోవడంతో రెండు పట్టణాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ప్రస్తుతం కంకై నదిలో నీటిమట్టం పెరిగినట్లు పేర్కొన్నారు. నీటి ప్రవాహం ఉదృతి కారణంగా వంతన మధ్యలో ఉన్న పలు స్తంభాలు సుమారు ఒకటిన్నర అడుగుల మేర మునిగిపోయాయని వివరించారు. కాగా, వారం వ్యవధిలోనే బీహార్ రాష్ట్రంలో వంతెనలు కూలిపోవడం వరుసగా ఇది నాలుగో ఘటన. అరారియా జిల్లాలోని పరారియా గ్రామంలో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయిన విషయం తెలిసిందే. రూ.12 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఈ వంతెనలో అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని ఇంకా చేపట్టలేదు. దీంతో ఈ వంతెనపై ప్రజా రవాణాకు ఇంకా అనుమతి ఇవ్వలేదు. బక్రా నదిపై కుర్సా కంటా, స్కిటీ ప్రాంతాలను కలుపుతూ ఈ బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జి కూలడానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ఆ తర్వాత సివాన్ జిల్లాలో చిన్నపాటి వంతెన ఒకటి కుప్పకూలింది. దారౌండా, మహారాజా గంజ్ బ్లాక్స్‌లోని రెండు గ్రామాలను కలుపుతూ కెనాల్‌పై కట్టిన ఈ బ్రిడ్జ్ చాలా ఏళ్ల క్రితం నాటిదని, కెనాల్‌లోని నీటి ప్రవాహధాటికి పిల్లర్లు దెబ్బతిని వంతెన కూలిందని జిల్లా కలెక్టర్ ముకుల్ కుమార్ గుప్తా తెలిపారు.

ఆతర్వాతిరోజు తూర్పు చంపారన్‌లో నిర్మాణంలో ఉన్న 16 మీటర్ల వంతెన కుప్పకూలింది. మోతిహారి బ్లాక్‌లో ఘోరసహన్‌లో జరిగిన ఈ ఘటనలో ఎలాంటి ముప్పు వాటిల్లలేదని జిల్లా అధికారులు వెల్లడించారు. ఆమ్వా అనే గ్రామానికి ఇతర ప్రాంతాలకు కలుపుతూ కెనాల్‌పై ఈ బ్రిడ్జిని రూరల్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నది. మోతీహారిలో రూ.1.5 కోట్లతో 40 అడుగుల విస్తీర్ణంలో వంతెన నిర్మిస్తున్నారు. ఇది అర్ధరాత్రి ఒక్కసారిగా కూలిపోయింది. సిమెంటు, ఇసుక తగిన పాళ్లలో సరిపోకపోవడం, కాస్టింగ్ కోసం ఏర్పాటు చేసిన సెంట్రింగ్ పైపు బలహీనంగా ఉండటంతో బ్రిడ్జి కూలిపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వరుసగా వంతెనలు కూలిపోతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నదులు, కాలువలపై నిర్మించిన వంతెలన పటిష్టతపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పబ్లిక్ వర్క్స్‌లో నాణ్యతా లోపాలు, అక్రమాల వల్లే ఈ ఘటనలు జరుగుతున్నాయని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. వరుస ప్రమాదాలతో అధికారులు కూడా ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ప్రమాదవశాత్తు కూలిపోయాయా? లేక ఎవరైనా కావాలనే కూల్చి వేస్తున్నారా? అనే కోణంలో దర్యాప్తు చేపడుతున్నారు.



## ప్రజా ఉద్యమంతో దిగివచ్చిన కెన్యా అధ్యక్షుడు

**నైరోబి, జూన్ 27:** సంస్కరణల పేరుతో పన్నుల భారం మోపడంపై ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలపడంతో కెన్యా అధ్యక్షుడు విలియం రూటో ఒక మెట్టు దిగి వచ్చారు. ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైన ద్రవ్య బిల్లుపై సంతకం చేయబోనని ప్రకటించారు. ఉద్యమకారులతో చర్చలకు సిద్ధమని తెలిపారు. దేశ రాజధాని నైరోబిలో నిరసన కారులు చేపట్టిన ప్రదర్శన హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. పార్లమెంటు ప్రాంగణంలోకి ఉద్యమకారులు దూసుకెళ్లి విధ్వంసం సృష్టించారు. ఓ భవనానికి నిప్పంటించారు. ఈ సందర్భంగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన వారి సంఖ్య 23కు పెరిగినట్లు మానవ హక్కు కమిషన్ తెలిపింది. పాత్రికేయులు సహా 300 మంది వరకు గాయపడ్డారని, 50 మంది అరెస్టు అయ్యారని వెల్లడించింది. రెండో రోజు కూడా ప్రజలు ఆందోళనలకు దిగవచ్చనే అంచనాతో అధికారులు నైరోబి వీధుల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆస్ట్రేలియా చేరుకున్న అసాంజె

**కాన్‌బెర్రా, జూన్ 27:** వికిలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజె ఎట్టకేలకు తన సొంత దేశం ఆస్ట్రేలియాకుచేరుకున్నారు. బ్రిటన్ నుంచి అమెరికా అధీనంలోని ఉత్తర మారియానా ద్వీపానికి చేరుకున్న ఆయన అక్కడి ఫెడరల్ కోర్టులో హాజరయ్యారు. అమెరికా సైనిక రహస్యాలను బహిరంగ పరిచిన కేసులో నేరాన్ని అంగీకరించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా సాగుతున్న కేసుకు అనూహ్య ముగింపు లభించింది. దీంతో 52 ఏళ్ల అసాంజెకు ఊరట లభించింది. స్వదేశానికి వెళ్లేందుకు అమెరికా అంగీకరించడంతో ఆయన ఆస్ట్రేలియా చేరుకున్నారు. కాన్‌బెర్రా విమానాశ్రయంలో ఆయనకు తండ్రి జాన్ షిప్టన్ స్వాగతం పలికారు. అసాంజె భార్య ఆయనతోనే బ్రిటన్ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చారు.

## శునకం కోసం సాయం చేయాలన్న రతన్ టాటా



**ముంబయి, జూన్ 27:** ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ప్రపంచ బిలియనీర్లలో ఆయనొకరు. గొప్ప మనసున్న టాటా ఎంతో మందికి సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన ముంబయి వాసులను సాయం చేయమని కోరారు. జంతువుల కోసం నిర్మించిన ఆసుపత్రిలో ఆనారోగ్యంతో బాధపడుతున్న ఓ శునకాన్ని కాపాడమంటూ ఆయన తాజాగా సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. .రతన్ టాటాకు జంతువులంటే ఎంత ప్రేమో మనకందరికీ సుపరిచితమే. జంతువుల కోసం ఓ ఆస్పత్రిని కూడా నిర్మించారు.

అయితే ఆనారోగ్యంతో బాధపడుతున్న ఏడు నెలల వీది శునకానికి సిబ్బంది ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. అయినా దాని ఆరోగ్యం మెరుగు పడుతున్నట్లు తేలింది. ఆ మూగజీవి పరస్థితిపై టాటా ఆందోళన వ్యక్తం చేశారు. దాన్ని కాపాడేందుకు సాయం చేయాలని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ముంబయివాసులను కోరారు. 'ఏడు నెలల శునకం మా ఆస్పత్రిలో చేరింది. అది ఎనిమియాతో బాధ పడుతోంది. ఆ మూగజీవాన్ని కాపాడేందుకు మా సిబ్బంది ఎంతో శ్రమిస్తోంది. కానీ చికిత్స కోసం శునకాన్ని దాత రక్తం అవసరమైంది. ముంబయివాసులారా దయచేసి సాయం చేయండి. మీ వద్ద పూర్తి ఆరోగ్యంతో ఉన్న శునకం నుంచి రక్తాన్ని దానం చేయండి. మీరు సాయం చేస్తారని ఆశిస్తున్నా' అని రతన్ టాటా కోరారు.

బాధిత శునకం ఫొటోను షేర్ చేసిన ఆయన దాతకు ఉండాల్సిన అర్హతలను తెలిపారు. ఆయన పెట్టిన పోస్టుపై నెటిజన్లు స్పందిస్తూ 'నిత్యం బిజీగా ఉండే టాటా ఓ వీధి శునకం కోసం ఇంతలా ఆలోచించడం నిజంగా గొప్ప విషయం' అని ఒకరు. దాన్ని కాపాడేందుకు ముంబయి తప్పకుండా సాయం చేస్తుంది. మీ మంచి మనసుకు నా సెల్యూట్' అని మరొకరు.. 'ఈ రోజు మాకు మంచి పాఠాన్ని నేర్పించారు, మూగ జీవాలను కాపాడేందుకు మీరు చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తినిస్తోంది' అని కామెంట్లు గుప్పించారు.

## పాక్ ఎన్నికలపై దర్యాప్తునకు అమెరికా ప్రతినిధుల సభ తీర్మానం



**వాషింగ్టన్, జూన్ 27:** పాకిస్థాన్‌లో జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ అమెరికా ప్రతినిధుల సభ తీర్మానం చేసింది. దీన్ని రెండు ప్రధాన పార్టీలు దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించాయి. పాక్‌లో ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలనకు పిలుపునిస్తూ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీవ్ర ఆర్థిక సంక్షోభం, భద్రతా సవాళ్ల మధ్య జీవిస్తున్న పాక్ ప్రజల హక్కుల పరిరక్షణ చాలా కీలకమని తీర్మానం పేర్కొంది. నిష్పక్షపాత ఎన్నికలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో అక్కడి ప్రజలకు అమెరికా అండగా ఉంటుందని తెలిపింది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సామాన్యుల మెరుగైన భవిష్యత్తు కోసం అవినీతిని అరికడుతూ చట్టబద్ధమైన పాలన అందించాల్సిన అవసరం ఉందని గుర్తు చేసింది. పాక్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియల్లో భాగస్వామ్యం కాకుండా ప్రజలను బెదరించడం, హింసకు పాల్పడడం, నిర్బంధించడం, ఇంటర్నెట్‌పై ఆంక్షల వంటి చర్యలను తీర్మానం ద్వారా అమెరికా తీవ్రంగా ఖండించింది.

అమెరికా తీర్మానంపై పాక్ విదేశాంగ శాఖ స్పందించింది. తమ దేశ రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన లేకుండా చేసిన చర్యగా అభివర్ణించింది. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్న తరుణంలో ఇలాంటి తీర్మానం రావడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. రాజ్యాంగ విలువలు, మానవ హక్కులు, చట్టబద్ధ పాలనకు పాక్ కట్టుబడి ఉందని చెప్పుకొచ్చింది.

ఈ యేడాది ఫిబ్రవరిలో పాక్ సార్వత్రిక ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగినట్లు అక్కడి ప్రధాన రాజకీయ పార్టీలే ఆరోపించాయి. ఇంటర్నెట్‌పై ఆంక్షలు, రిగ్గింగ్, హింసాత్మక చర్యలు వంటి ఘటనలు నమోదయ్యాయి. నిర్బంధంలో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్, ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్–ఇ–ఇన్సాఫ్.. ఎన్నికల ఫలితాలను వ్యతిరేకించాయి. ఆయన పార్టీ మద్దతుగా నిలిచిన స్వతంత్ర అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందారు. కానీ, నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్–నవాజ్, బిలావల్ భుట్టో జర్దారీ ఆధ్వర్యంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. షెహబాజ్ షరీఫ్ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

## కస్టడీలో.. మేకప్ వేసుకొన్న పవిత్రాగౌడ



**న్యూఢిల్లీ, జూన్ 27 :** హత్యకేసులో అరెస్టయిన కన్నడ నటి పవిత్రా గౌడ పోలీసు కస్టడీలో మేకప్ వేసుకోవడం వివాదానికి దారి తీసింది. దీంతో పోలీసులకు నోటీసులు జారీ అయ్యాయి. కన్నడ నటుడు దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసులో అరెస్టయిన నటి పవిత్రా గౌడ ప్రవర్తన నివ్వెరపరుస్తోంది. పోలీసు కస్టడీలో ఆమె మేకప్ వేసుకుని, లిప్‌స్టిక్ రాసుకుని కన్పించిన దృశ్యాలు దుమారం రేపాయి. దీంతో పోలీసులు చర్యలు చేపట్టారు. రేణుకాస్వామి హత్యకేసులో విచారణ నిమిత్తం జూన్ 15న పవిత్రా గౌడను పోలీసులు బెంగళూరులోని ఆమె నివాసానికి తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆమె ముఖానికి మేకప్ వేసుకుని, లిప్‌స్టిక్ రాసుకుంది. లోపలికి మామూలుగా వెళ్లిన ఆమె .. ఆతర్వాత పోలీసు సిబ్బందితో కలిసి ఇంటి నుంచి వస్తుండగా మేకప్‌తో నవ్వుతూ కన్పించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ హత్యపై ఆమె ముఖంలో ఎలాంటి పశ్చాత్తాపం కన్పించకపోవడంతో పవిత్రపై నెట్టింట ఆగ్రహం వ్యక్తం మైంది. పోలీసులతీరును కూడా కొందరు నెటిజన్లు తప్పు పట్టారు. ఈ క్రమంలోనే చర్యలు చేపట్టిన డిసిపి మహిళా ఎస్సైకి నోటీసులు జారీ చేశారు. 'పవిత్రా గౌడతో పాటు వెళ్లిన మహిళా ఎస్సై నటి ప్రవర్తనను గమనించి అడ్డుకోవాల్సింది నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గానూ ఆ పోలీసు అధికారిణికి నోటీసులు జారీ చేసి వివరణ అడిగాం' అనిడిసిపి వెల్లడించారు. మరోవైపు జైల్లో పవిత్రను ఆమె తల్లి, కుమార్తెను కలిశారు. ఆ సమయంలో నటి కన్నీళ్లు పెట్టుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. తన అభిమాన నటుడు దర్శన్ వ్యక్తిగత జీవితంలో పవిత్ర గౌడ్ చిచ్చుపెడుతోందంటూ ఆయన అభిమాని రేణుకాస్వామి సోషల్ మీడియా అసభ్యకర పోస్టు పెట్టాడు. ఈ క్రమంలోనే అతడు హత్యకు గురికావడం సంచలనం రేపింది.

ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం 17 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో పవిత్రాగౌడను ఏ1, దర్శన్‌ను ఏ2గా పేర్కొన్నారు. వీరిపై త్వరలో ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నారు. హత్యకు ముందు అతడిని చిత్రహింసలకు గురిచేసినట్లు పోస్ట్‌మార్టం నివేదికలో వెల్లడైంది. మరోవైపు, హత్య అనంతరం మృతదేహాన్ని ఎవరికంటా పడకుండా మాయం చేసేందుకు దర్శన్ మరో నిందితుడికి రూ. 30 లక్షలు ముట్టజెప్పినట్లు దర్శన్ విచారణలో అంగీకరించినట్లు సమాచారం.

## మార్కుల గణనపై ఎన్‌టిఎకు సుప్రీం కోర్టు నోటీసులు!

**న్యూఢిల్లీ, జూన్ 27:** నీట్ – యూఐజీ 2024లో అవకతమకలపై దాఖలైన పిటిషన్లకు నేడు సుప్రీం కోర్టు స్పందించింది. ఎన్‌టిఎకు నోటీసులు జారీ చేసింది. జులై 8వ తేదీలోగా దీనికి తగిన సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. నీట్–యూజీ 2024పై వచ్చిన మిగిలిన పిటిషన్లతో కలిపి అదేరోజు విచారణచేపడతామని పేర్కొంది. నీట్ – యూజీ 2024 మార్కుల గణనలలో ఇష్టారీతిన వ్యహరించా లంటూ పిటిషన్‌ను ఓ లెర్నింగ్ యాప్ దాఖలుచేసింది. మెడికల్ పరీక్షకు హాజరైన చాలా మంది ఓఎంఆర్ షీట్లను పొందలేదని పేర్కొంది. దీనిపై నేడు జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీ బెంచ్ నేడు వాదనలను వినింది. 'ఓఎంఆర్ షీట్లు ఇవ్వడానికి ఏమైనా టైమ్‌లైన్‌ను మీరు పెట్టుకొన్నారేమో తెలియజేయండి. దీనిపై ఎన్‌టిఎను స్పందించనీయండి' అని బెంచ్ పేర్కొంది. సంబంధిత పార్టీలు ఈ అంశంపై జులై 8వ తేదీలోగా వివరణలు పంపాలని ఆదేశించింది. అదే సమయంలో కోచింగ్ సెంటర్లు పిటిషన్లు దాఖలు చేయడాన్ని కూడా న్యాయ స్థానం ప్రశ్నించింది. 'ఇది కోచింగ్ సెంటర్లవైపు నుంచి వచ్చిన 32వ పిటిషన్. ఇందులో మీ ప్రాథమిక హక్కులకు ఏం ఉల్లంఘన జరిగింది? ఈ అంశంలో వారు పోషించడానికి ఏపాత్ర కనిపించడంలేదు. చెప్పిన సేవలు అందించ డంతోనే వారిపాత్ర ముగుస్తుంది. కేంద్రం చేయాల్సిన పనులను వారు చూడాల్సిన అవసరం లేదు' అని పేర్కొంది.

## దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీపై రాష్ట్రపతి మౌనం

### ఎంపి చంద్రశేఖర్ ఆజాద్



**న్యూఢిల్లీ, జూన్ 27:** రాష్ట్రపతి ప్రసంగంలో ఎమర్జెన్సీ గురించిన ప్రస్తావన తీసుకు రావడం మంచి దేకానీ దేశంలో ఇవాళ నెల కొన్న అప్రకటిత ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించలేదని ఆజాద్ సమాజ్ పార్టీ ఎంపి చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. మనం ప్రాథమిక అంశాల గురించి మాట్లాడనప్పుడు పురోగతి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నదని, ఉపాధి అవకాశాలు లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

వెనుకబడిన కులాలు, దళితుల అణచివేత వంటి వెన్నో సమస్యలున్నాయని వీటిపై రాష్ట్రపతి మాట్లాడతారని తాము భావించాని వాటి ప్రస్తావన లేదని అన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలన్నింటిపై తాము మాట్లాడతామని, ప్రజల ముందు చర్చిస్తామని చంద్రశేఖర్ ఆజాద్ చెప్పారు.

## నేడు రేవళ్లపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూన్27, ప్రభాతవార్త

28న శుక్రవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి రేవళ్లపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా వల్లినగర్, మధురవాడ హైస్కూల్ ఏరియా, రేవాళ్ళపాలెం విలేజ్, రేవాళ్ళపాలెం పోలీస్ స్టేషన్, ఉజ్వల హాస్పిటల్, భాస్కర్ నగర్, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖ పట్నం తెలిపారు.

## మెనూ సక్రమంగా అమలు చేయాలి

డుంబ్రిగుడ, జూన్ 27, ప్రభాతవార్త



పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ సక్రమంగా అమలు చేయాలని విద్యాశాఖ అధికారి సుందర్‌రావు ఆదేశించారు. గురువారం తూటంగి పంచాయితీ లాసేరు జిపిఎస్‌డబ్ల్యూటి పాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాలు ఎలా సాగుతుంది. పరిశీలించి మధ్యాహ్న భోజన పథకం మెనూ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యాబోధనపై ప్రత్యేకమైన దృష్టి సారించి ప్రైవేటు పాఠశాల కన్న ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగుపరచల ఉపాధ్యాయులు పని చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారం అందజేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రత్యేక డి.ఎస్.సి నిర్వహించి ఆదివాసీ గిరిజన యువతను ఆదుకోవాలి

### ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రసన్నకుమార్

వి.ఆర్.పురం, జూన్ 27, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, ఏజెన్సీ ప్రత్యేక డి.ఎస్.సి నిర్వహించి ఆదివాసీ గిరిజన యువతలో నిరుద్యోగ సమస్యను రూపు మపాలని, ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి కె.ప్రసన్నకుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రం రేఖపల్లిలోని ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో, ఎం.పి.టి.సి పూనెం ప్రతీఫ్ కుమార్ అధ్యక్షతన యువతి, యువకులకు నేటి రాజకీయాపై అవగాహన, శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణా తరగతుల్లో ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి ప్రసన్నకుమార్ పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు జిఒ నెం.3 పునరుద్ధరణ చేయాలన్నారు. స్థానిక ఆదివాసీ యువతతోనే అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. 2024 డి.ఎస్.సిలో ఏజన్సిలోని నిరుద్యోగ గిరిజన యువతకు న్యాయం చేయాలంటే, ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొని వచ్చి, ఆదివాసీ నిరుద్యోగులతో ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. చింతూరు ఐటిడిఎ పరిధిలోని నాలుగు ముంపు మండలాల ఆదివాసీ నిరుద్యోగులకు ఐటిడిఎ ద్వారా ఉచిత డి.ఎస్.సి కోచింగ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కారం లక్ష్మీ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ నాయకులు కారం సుందరయ్య, చీరపు తతబాబు రెడ్డి, నాళ్ళరపు ప్రకాష్ రావు, వడ్లాది రమేష్, కుంజా నాగిరెడ్డి, కమ్మచిచ్చు సత్తిబాబు, పసుపులేటి ప్రవీణ్ కుమార్, పండా వెంకటేష్, కుంజా సుదీర్ పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ

అనకాపల్లి, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని నాగులాపల్లి అన్నదాత సుఖీభవ కేంద్రంలో రైతులకు విత్తనాలు పంపిణీ జరిగింది. నాగులాపల్లి మాజీ సర్పంచ్ ఎల్లపు వెంకట భాస్కర రావు, నాగులాపల్లి సర్పంచ్ జామి చిన్న మ్ములు, నాగులాపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు మల్ల ఉమా మహేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గోసాల గోవింద, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలమరశెట్టి నాగు, వార్డు మెంబర్ రాపేటి శ్రీను, మల్ల కాళేశ్వరరావు, దొడ్డి శివ, మల్ల సరోజినీ, రాజు, మల్ల శివాజీ, గుల్లిపల్లి సత్తిబాబు, రైతులు పాల్గొన్నారు.

## సెయిల్‌లో విశాఖ ఉక్కు విలీనంతో మంచి భవిష్యత్తు

### -రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి కూటమి ఎంపీల చొరవ అభినందనీయం : బీజేపీ నేత కెఎన్ఆర్


గాజువాక, జూన్ 27, ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి నాయకత్వంలో కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనువాస వర్మ అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, సెయిల్ డైరెక్టర్ కాశీరాజు ఢిల్లీలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి కుమార స్వామి దృష్టికి తీసుకెళ్లడం శుభపరిణామం అని గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు కూటమి నేతలతో కలిసి గాజువాక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉక్కు కార్మికులు ప్లాంటు పరిరక్షణకై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. తాజాగా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి నేతృత్వంలో పార్టీ నేతలతో కలిసి ఎంపీలు కేంద్ర మంత్రితో చర్చించారని, విశాఖ స్టీలుప్లాంటును సెయిల్‌లో విలీనం చేయాలని మంత్రిని కోరారని ఇది ఉక్కు కార్మికులకు కొండంత ధైర్యాన్నిచ్చే అంశమని పేర్కొన్నారు. ప్లాంటుపై తొలినుంచీ వామపక్షాలు విష ప్రచారం చేస్తూనే ఉన్నాయని ఆరోపించారు. సెయిల్‌లో విలీనం అయితే ప్లాంటు మరింత పురోగతి సాధిస్తుంది అన్నారు. గత 12 వందల రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా ఏనాడూ వైసీపీ నేతలు వారికి అండగా నిలిచిన సందర్భాలు లేవన్నారు. ప్రస్తుత కూటమి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్లాంటు కోసం ఆమరణ దీక్ష చేపట్టారని గుర్తు చేశారు. ఈసారి ఎన్నికల్లో తాను గెలిస్తే ప్లాంటు పరిరక్షణకు పాటు పడతానని చెప్పిన పల్లా ఆ మాటపై నిలబడుతూ ఉక్కు పరిరక్షణకోసం పోరాడుతున్నారని చెప్పారు. సెయిల్‌లో విలీనం అంశం త్వరలోనే ఫలిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి కూటమి నేతలు గంధం వెంకటరావు,విళ్ళా రామ్మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గుమ్మడి సంధ్య రాణికి టిడిపి అరకు నియోజకవర్గం ఇంచార్జి సివేరి దొన్ను దొర శుభాకాంక్షలు


అరకులోయ, జూన్ 27, ప్రభాతవార్త



రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణిని గురువారం సాలూరులో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి సివేరి దొన్ను దొర పార్టీ నాయకులతో మర్యాద పూర్వకంగా కలసి తమ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి దృష్టికి అరకు నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. ముఖ్యంగా జి.ఓ నెంబర్.3తో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొన్న మంచినీరు, రోడ్డు, విద్య, వైద్యం వంటి ముఖ్య సమస్యలపై చర్చించి, వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు దొన్ను దొర విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకులోయ నియోజకవర్గం ఆరు మండలాల నాయకులు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డంగి రామూర్తి, పెదబయలు మాజీ ఎంపిపి వేచ్చంగి కొండయ్య, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు అప్పన్న దొర, వనభసింగి సర్పంచ్ లక్ష్మణ రావు, కిలాగాడ సర్పంచ్ కోడా శివ శంకర్, సర్పంచ్ పాడి బాలన్న, నాయకులు సతక బొంజు బాబు, కామేష్, ఎస్టీ సెల్ అరకు అసెంబ్లీ అధికార ప్రతినిధి శంకర్, నాయుడు, దాసు, వంతల వెంకటరావు, పాడి సుమన్, బరడ కామేష్, రామారావు, శంకర్, బాలకృష్ణ, మత్స్యరాజు, చిట్టిబాబు, సుబ్బారావు, బాబీ, కార్యకర్తలు పల్లి సింహాచలం, జానకి, మహేష్, కొర్ర నర్సింగ్, మూర్తి, నాయుడు, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు ఐరన్ మాత్రలు అందజేయాలి..

పీఎం పాలెం, జూన్ 27, ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు పట్టణ ఆరోగ్య కేంద్రం దుర్గా బజార్, అరి లోవలను సందర్శించి అక్కడ ఆరోగ్య సిబ్బందిని ఆరోగ్య కార్యక్రమాలను, అడల్ట్ బి.సి.జి.వాక్సిన్, చేశారు. ఎనిమియా మీద ఎఎన్ఎంస్ ఆశా కార్యకర్తలు, సూపర్‌వైజర్లను లబ్దిదారులను గుర్తించి ప్రతీ గర్భిణులకు ఐరన్ మాత్రలు అందచేయాలని తెలిపారు. తదుపరి ఎఎన్ఎంఎస్ ఆశా కార్యకర్తలకు, వైద్యాధికారులకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి-సెక్షన్ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని ముఖ్యంగా స్టాప్ డయేరియా ప్రోగ్రాం మీద ప్రజలందరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాబోయే వర్షాకాలం కాబట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రై డే పాటించాలని తెలిపారు. ఈ సందర్భనలో శశి భూషణ్, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, నాగభూషణం, ఎంహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ వేగవంతం చేయాలి

డుంబ్రిగుడ రూరల్, జూన్ 27, ప్రభాతవార్త



వ్యాక్సినేషన్ మూగజీవులకు వేగవంతం చేయాలని అల్లూరి సీతారాజు జిల్లా జెడి నరసింహులు అన్నారు. గురువారం అరకులోయ పశుసంవర్ధక శాఖ ఏరియా ఆసుపత్రిలో అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రైతుల నుంచి పశు బీమా అందించే విధంగా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు రికార్డులు నిర్వహణ పక్కగా ఉండాలని సూచించారు. మృతి చెందిన మూగజీవులకు బీమ కట్టిన రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి మూగజీవులకు వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశువు సంవర్ధక శాఖ వైద్యులు గణేష్, సీనయ్య, సందీప్, సిబ్బంది అనురాధ, దివ్య, సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫారం పంపిణీ

డుంబ్రిగుడ రూరల్, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని కించుమండ పంచాయితీ కోసం గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన యూనిఫారంను ఆ పాఠశాల హెచ్ఎం విలియం కేరి చేతుల మీదుగా యూనిఫారం దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన యూనిఫారంను ప్రతిరోజు పాఠశాలకు వచ్చినప్పుడు వేసుకుని రావాలని సూచించారు. యూనిఫారం దుస్తులు సక్రమంగా సద్వినియోగం పరుచుకోవాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాల ఏర్పాటు నూతన వరవడికి శ్రీకారం

### జనసేన నేత ములకాల సాయికృష్ణ

వి.ఆర్.పురం, జూన్ 27,ప్రభాతవార్త



ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రితోపాటు, ఉప ముఖ్యమంత్రి చిత్ర పటాల ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో నూతన వరవాడికి శ్రీకారమని, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ స్పష్టం చేశారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను సాయికృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడారు. స్థానిక తహశీల్దార్ మౌలానా ఫాజిల్ విధి నిర్వహణ విషయంలో అనుసరిస్తున్న క్రమశిక్షణను కొనియాడారు. గత తహసీల్దార్లకు భిన్నంగా మౌలానా ఫాజిల్ ప్రజలతో మమేకమై, తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు తీర్చడంలో చొరవ చూపుతున్నారని, వారి సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు బాగుల ప్రమీలారాణి, మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు బీరక ప్రకాశరావు, జనసేన పార్టీ మండల యూత్ నాయకులు ముంజపు సాయిరాం, గూటాల సమ్మరాజు, పెదపెట్ల పవన్ కళ్యాణ్, మండల సహాయ కార్యదర్శులు కోట్ల విజయరామరాజు, కొత్తూరి శేషు, ముంజపు శ్రీరామ్, మామిళ్ళ వంశి, కోట్ల సాయి బాబు, కోట్ల పండు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు భాజపా యువ నాయకులు దుక్కేరి శుభాకాంక్షలు

### గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అభ్యర్థన

గూడెంకొత్తవీధి, జూన్ 27, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధానకార్యదర్శి దుక్కేరి ప్రభాకరరావు విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు తన పార్టీ కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లాలో నెలకొన్న సమస్యలపై వివరించి బీజేపీ జనసేన టీడీపీ కూటమి పార్టీ అధికారుల సహాయ సహకారాలు ఎప్పుడు ఉండాలనీ కోరారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్రంలో కూటమి అధికారంలో ఉంటే గిరిజన ప్రాంత ప్రజలు తమ గోడును చెప్పుకోవడానికి అవకాశం ఉంటుందని గత ప్రభుత్వ హయాంలో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు ఉండేవారన్నారు. గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అభ్యర్థించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అల్లూరి జిల్లాలో నెలకొన్న సమస్యలన్నీ కేంద్రం రాష్ట్ర దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

## వర్షాలతో చిద్రమైన ఎల్లవరం అడగరపల్లి రహదారి

### అధికారులు దృష్టి సారించాలంటూ గ్రామస్తుల ఆవేదన



గూడెంకొత్తవీధి, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలో వంచుల పంచాయితీ పరిధిలో ఎల్లవరం, అడగరపల్లి గ్రామాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రహదారులు ఛిద్రమయ్యాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రులకు చేరాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అధికార ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించిన రహదారి సమస్యకు మోక్షం కలగలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధుల చొరవతో రహదారి సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

## ప్రజలకు నాణ్యమైన సేవలందించడమే లక్ష్యం

### జిల్లా అధికారులు క్షేత్ర పర్యటనలు చెయ్యాలి -జాప్యం లేకుండా సమస్యలు పరిష్కారం- ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరగాలి -అనవసర సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

పాడేరు,జూన్27,ప్రభాతవార్త



జిల్లాలో ప్రజలకు నాణ్యమైన సేవలందించడమే అధికారుల లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ దిశానిర్దేశం చేసారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించి నిర్లక్ష్యంగా వ్యవహిస్తే ఉపేక్షించనని అన్నారు. గురు వారం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతులు స్వీకరిం చిన అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశ మయ్యారు. చింతూరు, రంపచోడవరం డివిజన్ల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాపై పూర్తి అవగాహన ఉందన్నారు. అధికారుల విధులు బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించనని చెప్పారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని జాప్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. గ్రామ సచివాలయం సిబ్బందితో జిల్లా అధికారులు సమావేశాలు నిర్వహించి సమర్థవంతంగా పని చేయాలని చెప్పారు. ఉపాధిహామీ పనులు ముమ్మరంగా జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట, రంప చోడవరం ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే సబ్ కలెక్టర్, పాడేరు సబ్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఎస్. ప్రశాంత్ కుమార్ చింతూరు ఆర్‌డిఓ చైతన్య, డి.ఆర్.ఓ బి.పద్మావతి, ఎన్‌డిసిలు వి.వి. ఎస్. శర్మ, భవాని, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం. రాజు, డి.ఆర్.డి. ఏ.పి.డి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా, డి.హెచ్.ఓ రమేష్ కుమార్ రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకలు ఐ.కొండలరావు, పలువురు జిల్లా అధికారులు, ఎంపిడి ఓలు, తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే సుందరపు ఆదేశాలు బేఖాతర్

యలమంచిలి, జూన్27, ప్రభాతవార్త

కొద్దిరోజుల క్రితమే నూతన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ యలమంచిలి పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న యానాద్రి కాలువ పూర్తి స్థాయిలో పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రెండు రోజులు హడావిడిగా యానాద్రి కాలువ పూడికతీత పనులను చేస్తున్నామని చెబుతున్న బుధవారం కురిసిన భారీ వర్షానికి రోడ్లు వీధులన్నీ కాలువ నీటితో ప్రవాహంగా మారి దీంతో వీధుల్లో నివసించే ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. కాలవలో ఉన్న చెత్త అంతా రోడ్లపై ప్రవహించడంతో వీధుల్లో నివసించేవారు మురికి వాసనకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో వర్షం పడినప్పుడల్లా ఇదే పరిస్థితి నెలకొంటుందని పట్టణవాసులు వాపోతున్నారు. ప్రజా ఆరోగ్యశాఖ అధికారులు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో ఈ సమస్యను పరిష్కరించాలని కోరుచున్నారు. ఎన్నో ఏళ్లుగా యలమంచిలి పట్టణంలో ఈ సమస్యను పరిష్కరించే దిశగా ఎవరు చర్యలు చేపట్టడం లేదు. నూతన ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ ఈ సమస్యపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన సచివాలయ ఉద్యోగులు

డుంబ్రిగుడ రూరల్, జూన్ 27, ప్రభాతవార్త



అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగంను తోటంగి గ్రామ సచివాలయ ఉద్యోగులు అరకు ఎమ్మెల్యేకు గురువారం ఆయన నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. డిజిటల్ అసిస్టెంట్ రామకృష్ణ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్టి సెల్ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా నూతన కలెక్టర్‌గా ఎ.ఎస్.దినేష్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ

పాడేరు, జూన్27,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా మూడవ కలెక్టర్‌గా 2013 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఎఎస్ దినేష్ కుమార్ గురువారం కలెక్టర్‌గా పదవీ భాద్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టేందుకు వస్తున్న కలెక్టర్‌కు పాడేరు ఘాట్‌లో ఉన్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పాదాలు వద్ద రంపచోడవరం, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, పాడేరు, రంపచోడవరం సబ్ కలెక్టర్లు ధాత్రి రెడ్డి, ఎస్.ప్రశాంత్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మావతి, డిపిఆర్ఓ గోవింద రాజులు, స్థానిక తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి నూతన కలెక్టర్‌కు పులాబొక్లను అందజేసి ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి పాడేరు పిఎంఆర్సి అతిధి గృహం చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు సంయుక్త కలెక్టర్ భావన వశిస్ట్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి చైతన్య స్వాగతం పలికారు. అనంతరం 12.10కి కలక్టరేట్ చేరుకున్న కలెక్టర్ అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. 12.14 గంటలకు సీటులో ఆశీనులై భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, కలక్టరేట్ సిబ్బంది కలెక్టర్ స్వాగతం పలికి అభినందించారు.

## ప్రభాస్ అభిమానుల సందడి




అనకాపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన కల్కి మూవీ విడుదల సందర్భంగా స్థానిక రామ చంద్ర థియేటర్ వద్ద ప్రభాస్ అభిమానులు హంగామా చేశారు. అనకాపల్లి పట్టణం శ్రీ రామచంద్ర థియేటర్‌లో ప్రభాస్ అభిమానుల కేరింతల నడుమ అట్టహాసం గా ప్రతి థియేటర్‌లో రెబల్ స్టార్ నినాదాలతో సందడి చేశారు. హాలీవుడ్ స్థాయిలో రూపొందిన కల్కి మూవీ చరిత్ర సృష్టి స్తుందని, సినిమా భారీ కలెక్షన్స్‌తో ముందుకు సాగుతుందని అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. అన కాపల్లి పట్టణ ప్రభాస్ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు ఆళ్ళ ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు జీ.వి.ఎల్. ఎన్.రాజు ఆధ్వర్యంలో శ్రీ రామచంద్ర థియేటర్ దగ్గర భారీ ఎత్తున కేక్ కటింగ్ మందు గుండు సామాగ్రితో భారీ ఫ్లెక్సీలతో థియేటర్ వద్ద పండుగ వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో ఆళ్ల ప్రసాద్, బావిశెట్టి కిషోర్, కర్రి ప్రసాద్, కాకరపర్తి నాని, కార్తీక్, చింతల ధర్మేష్, కొణతాల మనోజ్, బిల్లా సురేష్, కరణం ప్రభు కిషోర్ ప్రభాస్ వందలాది మంది ప్రభాస్ అభిమానులు ఇతర హీరో అభిమానులు పాల్గొన్నారు.

## టోల్ బాదుడికి చెల్లు.. తొలి వాగ్దానం నెరవేర్చిన పల్లా

### అగనంపూడి టోల్‌గేట్ తొలగించిన అధికారులు -హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు -ఇచ్చిన ప్రతీమాటకు కట్టుబడిఉన్నాం : ఏపీ తెదేపా అధ్యక్షులు పల్లా

గాజువాక,జూన్ 27,ప్రభాతవార్త



విశాఖ వాసులకు టోల్ బాదుడు తప్పింది. ఎన్నికల్లో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఇచ్చిన హామీలలో ఒకటైన అగనంపూడి టోల్ గేట్ సమస్యకు ఏపీ రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చెక్ పెట్టడంతో ఆయన వాగ్దానం నెరవేరినట్లయింది. గాజువాక దాటిన తర్వాత అగనంపూడి వద్ద దశాబ్దాలుగా నడుస్తున్న టోల్ గేట్ను గురువారం అధికారులు తొలగించారు. దీనిపై స్థానికులకు టోల్ గేట్ నిర్వాహకులకు చాలాకాలంగా వివాదం కొనసాగుతోంది. అనకాపల్లి-ఆనందపురం హైవే పూర్తి స్థాయిలో సిద్ధం కావడంతో వాహనాల రాకపోకలు ఆ మార్గంలో జరుగుతున్నాయి. దీంతో టోల్‌గేట్ తొలగించాలని రెండు రోజుల క్రితం కూడా స్థానికులు గొడవ చేశారు. స్పందించిన అధికారులు టోల్ గేట్‌ని పూర్తిగా తొలగించారు. కాగా 2014 ఎన్నికల్లో గెలిచిన పల్లా శ్రీనివాసరావు స్థానికుల అభ్యర్థన మేరకు కేంద్రంతో పోరాడి అగనంపూడి వద్ద నున్న టోల్ ప్లాజా మూసివేయించారు. దింతో వాహనదారులకు టోల్ భాదుడు తప్పింది. అప్పట్లో స్థానికులు పల్లాపై ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆ తరవాత వచ్చిన వైకాపా ప్రభుత్వం హయాంలో మళ్ళీ టోల్ బాదుడుకు శ్రీ కారం చుట్టారు. దీంతో టోల్ గేట్ కథ మళ్ళీ మొదటికి వచ్చింది. ఈసారి ఎన్నికల్లో తనను గెలుపిస్తే నెల రోజులలో టోల్ గేట్ తొలగించెందుకు చర్యలు చెప్పడతానని ఎన్నికల్లో గాజువాక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈసారి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గాజువాక ఎమ్మెల్యేగా పల్లా గెలవడంతో ఇచ్చిన హామీ ప్రకారం టోల్ గేట్ తొలగింపుకు చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా అధికారులు టోల్గేట్ తొలిగించారు. దీంతో స్థానికులు, వాహన దారులు హర్షంవ్యక్తం చేస్తూ పల్లాకు అభినందనలు తెలిపారు. ఇదిలాఉండగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీలను నేరవేర్చి గాజువాక ప్రజల ఋణం తీర్చుకుంటానని పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఎనిమియా ముక్త భారత్ అమలుపై చర్చ

పీఎం పాలెం, జూన్27, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో కేంద్ర బృందం సభ్యులు జితేంద్ర సిం, కుమారి ఎస్.పూజ, డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు కలిసి సంబంధిత ప్రోగ్రాం అధికారులతో సమావేశంలో ఎనిమియా ముక్త భారత్ విశాఖ జిల్లాలో అమలుపై చర్చించి తదుపరి క్షేత్ర సందర్శన హెల్త్ వెల్నెస్ కేంద్రాలను, హై స్కూల్స్‌ను, ప్రైమరీ స్కూల్స్‌ను, అంగన్వాడీలను పరిశీలించారు. తదుపరి ప్రోగ్రాం అధికారి డా.ఎస్.సమత వారితో కలిసి మధురవాడ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను, ప్రైమరీ స్కూల్స్‌ను, హైస్కూల్స్‌లో కార్యక్రమ అమలు తీరుపై వైద్యాధికారి వారిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అం దించే ఐరన్ సిరప్స్, ఐరన్ మాత్రలు గురించి తెలుసుకున్నారు. గర్భిణులను, బాలింతలను వారి సంపూర్ణ పోషణ కార్యక్రమం వారు వాడే ఐరన్ టాబ్లెట్ విధానం గురించి తెలుసుకుని సంతృప్తి చెందారు. డా.ఎస్.జీవన రాణి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, బి.నాగేశ్వర రావు, డెమో, డా.బి.ఉమావతి, డా.ప్రశాంతి, డా.హీన దీక్షిత్, ఐ.మనోరమ, శాంతిప్రియ, నాగభూషణం ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## జీకేవీధిలో భారీ కుండపోత వర్షం

### గంటల తరబడి కురుస్తుండడంతో నదులను తలపించిన పంట పొలాలు

గూడెంకొత్తవీధి, జూన్ 27 ప్రభాతవార్త



మండలంలో గురువారం భారీ వర్షం కురి సింది. ఏకధాటిగా గంటల తరబడి వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఇళ్ల వద్దకే పరి మితమయ్యారు. పంట పొలాలు నదులను తలపించి వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. అక్కడక్కడ రహదారులు ఛిద్రమ వడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిం ది. ఉన్నట్టుండి వాతావరణంలో మార్పు కారణంగా రోజంతా ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురవడం తో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. జీకేవీధిలో అంతరాష్ట్ర రహదారి వంతెనకు తాకుతూ నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. వంతెనపై అధికారులు దృష్టి సారించి పరిశీలించాలని వంతెన దృఢత్వాన్ని పరీక్షించాలని భారీ వర్షాల కారణంగా ఉప్పొంగి ప్రవహి స్తున్న నదుల కారణంగా ప్రమాదం పొంచి ఉందని అధికారులకు తెలిపారు.భారీ వర్షాల కారణంగా వాతావరణంలో మార్పులతో ప్రమాదం పొంచి ఉందని అవసరమైతే తప్ప ప్రజలెవరు బయటకు రావద్ద ని తహశీల్దార్ సూచించారు. ఎటువంటి ప్రమాదం సంభవించిన తమదృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## తాళ్లవలస పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం

భీమునిపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

27న శుక్ర వారం 33/11కేవి తాళ్లవలస సబ్ స్టేషన్ లో 11కేవీ తాళ్లవలస రూరల్‌పై మెంటెనెన్స్ వర్క్ చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం15గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. తాళ్లవలస లెజెండ్ లేఔట్, తాళ్లవలస వాలందపేట, మహిత లేఔట్, హాసిని లేఔట్, హార్మోనే లేఔట్, ఎరుసుపేట, ఓనుముపేట, రాయణపేట, తాళ్లవలస రాజులవీధి ఏరియా గల ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగునని కావున పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.





మానవతా దృక్పథంతో ఎంతో మంది రోగులకు నాణ్యమైన వైద్యసేవలందించి, వైద్య వృత్తికే వన్నెతెచ్చి ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలిచిన సంస్థ ప్రతినిధులను అభినందిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మాజీ వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ , తదితరులు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త



గౌరవ ప్రధాని మోదీని గురువారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, అతని కుటుంబ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా శాలువాను కప్పి సత్కరించారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

### అల్లూరి కలెక్టర్‌గా దినేష్‌కుమార్

## పదవీ బాధ్యతల స్వీకరణ



6లో

- పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపిన కలెక్టరేట్ ఉద్యోగులు
- స్వాగతం పలికిన జెసి భావన వశిష్ఠ్, చింతూరు ఐటిడిఏ పివో చైతన్య

## కెజిహెచ్ అభివృద్ధికి మరింత కృషి

- దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ - రూ. 15 లక్షలతో రోగులు వేచియుండు గది ప్రారంభం





8లో

## గెడ్డలు, కాలువల్లో పూడికలు తొలగించండి

- జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ





8లో

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



8లో

## మత్స్యకారులను అన్నివిధాలా ఆదుకుంటాం

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్



8లో

## ఎమ్మెల్యే సుందరపు ఆదేశాలు బేఖాతర్

- పూడికతీతపై మున్సిపల్ అధికారులకు దిశానిర్దేశం - అయినప్పటికీ చర్యలు శూన్యం
- యానాద్రి కాలువ నుంచి రోడ్లపైకి చేరిన చెత్త నీరు - ఎలమంచిలి పట్టణ వాసులకు తప్పని అవస్థలు



6లో

### వాటర్ మాఫియాపై ..

## జివిఎంసి కమిషనర్ సీరియస్



8లో

**వార్త ప్రభావం**

- విచారణ జరిపి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

## పొంచి ఉన్న తుఫాన్ ముప్పు

- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక



8లో

## బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్-24


- ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




8లో

## బాలికపై అత్యాచారం

- కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష ఖరారు




8లో

## రేపు జడ్పీ స్థాయీ సంఘ సమావేశం

**విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సమావేశాలు ఈ నెల 29 నుంచి నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి ఎం.పోలి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒకటి నుంచి ఏడో స్థాయీ సంఘాల సమావేశాలు జిల్లా పరిషత్ చైర్మపర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు రెండు, ఐదో స్థాయా సంఘాల సమావేశాలు ఉదయం 11 గంటలకు నాలుగు, మూడో స్థాయి సంఘ సమావేశాలు అదేవిధంగా మధ్యాహ్నం 12 గంటలకు ఒకటి, ఆరు ఏడో స్థాయా సంఘ సమావేశాలు జరుగునున్న నేపథ్యంలో సభ్యులందరూ హాజరుకావలసిందిగా ఆయన కోరారు.

జడ్పీ సీఈవో పోలినాయుడు



### ఇద్దరు సిపిఐ (మావోయిస్టు)

## దళ సభ్యుల లొంగుబాటు

- లొంగిపోయిన వారిని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం ఓఎస్డీ మహేశ్వర్‌రెడ్డి




9లో

### జాతీయ లోక్‌అదాలత్‌ను

## వినియోగించుకోవాలి

- అనకాపల్లి ఎస్పీ కెవి మురళి కృష్ణ
- రేపటి నుంచి అన్ని కోర్టులలో నిర్వహణ
- జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు..



8లో

## ఏపీకి పొంచివున్న తుఫాన్ ముప్పు

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఉపరిత ఆవర్తనం ఏర్పడనుంది ఇది క్రమంగా అల్పపీడనంగా మారి 72గంటల్లో ఏపీ వైపే కదులుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది దీని ప్రభావంతో ఈనెల 26నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉంది శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం, విశాఖపట్నం అల్లూరి , కాకినాడ, కోనసీమ, తూ.గో., ప.గో., ఏలూరు, కృష్ణా ఎన్టీఆర్, గుంటూరు బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## కేజీహెచ్ అభివృద్ధికి మరింత కృషి

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రకే తలమానిక మైన కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) లో మరిన్ని మెరుగైన సౌకర్యాలను అంఆదించడానికి తమ వంతు కృషి చేస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. గురువారం ఉదయం కేజీహెచ్ లోని నవజాత శిశు తీవ్ర వ్యాధుల చికిత్స కేంద్రం ఎరుదుగా రూ. 15లక్షల ఆసుపత్రి ఆభివృద్ధి నిధులతో చేపట్టిన రోగుల సహాయకుల వేచి ఉందు గదిని శాషనసభ్యులు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్త రాంధ్రలో ముఖ్యంగా విశాఖపట్నాకికే ఆయువుపట్టు కేజీహెచ్ అని కొనియాడారు. జిల్లా వాసులే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లా నుంచి నిత్యం రోగులు ఇక్కడకు విచ్చేస్తుంటారని, ఇటువంటి ఆసుపత్రికి మరిన్ని వసతులు కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. అందులో భాగంగా సుమారు 100మంది రోగుల సహాయకులు వేచి ఉండేలా విశ్రాంతి గదిని నేడు ప్రారంబించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ గదికి అవసరమైన వాటర్‌ప్లాంటును దాతల సహకారంతో త్వరలో ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారుఅలాగే రోగుల సహాయకులు వేచి ఉండేలా మరిన్ని గదులను నిరి ్మంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వీటితో పాటు కేజీహెచ్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని శాసనసభ్యులు స్పష్టం చేశారు. తొలుత నవజాత శిశు తీవ్ర వ్యాధుల చికిత్య కేంద్రం నవజాత శిశు చికిత్స కేంద్రాన్ని ఆయన సందర్శించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. పి శివానంద్ మాట్లాడుతూ గతంలో నవజాత శిశు త్రీ్వ వ్యాధుల చికిత్స కేంద్రంకు విచ్చేసే తల్లిదండ్రులు వారి సహాయకులు ఆసుపత్రి వెలువల వేచి ఉండాల్సి వచ్చేందన్నారు. ప్రసుత్తం ఈ గదిని ప్రారంభించు కోవడం వలన సుమారు 100మంది సహాకులు వేచి ఉండేందుకు అవకాశం లభించిందని తెలిపారు. అంతేకాకుండా వార్డుకు ఎదురుగా ఈ గదిని నిర్మించడం వలన వైద్యులు పిలిచిన తక్షణమే తల్లి దండ్రులు హాజరయ్యేందుకు వీలు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. శాసనసభ్యులు సహకారంతో వాటర్ ప్లాంట్ మరిన్ని గదులను నిర్మిస్తామని వివరించారు. ఈకార్యక్రమంలో ఆంధ్రా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. బుచ్చిరాజు కేజీహెచ్ డిప్యూటీ సూపరిం టెండెంట్ డా. వాణి, ఏపీఎంఎస్ఐడిసి కార్య నిర్వాహక ఇంజనీర్ డి అచ్చంనాయుడు, ఏడీ శ్రీనివాస్ ఇతర వైద్య సిబ్బంది రోగుల సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను అన్నివిధాలా ఆదుకుంటాం

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

హుద్‌హుద్, తిత్లీ వంటి తుఫానుల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రభుత్వం ద్వారా కోటి ముప్పై ఐదు వలే రూపాయల చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా వంశీ మాట్లాడుతూ ద్వారా మరిన్ని సంక్షేమ పధకాలు మత్స్యకారులకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని ఎటువంటి కష్టం వచ్చినా వెంటనే సహాయ సహకారాలు అందించుటలో ముందు ఉంటారని ఈ సందర్భంగా అందిస్తామని అన్నారు. మత్స్యకారుల ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని ఎటువంటి కష్టం వచ్చినా వెంటనే సహాయ సహకారాలు అందించుటలో ముందు ఉంటారని తెలిపారు ఫిషింగ్ హార్బర్‌లో త్వరలో అనేక కార్యక్రమాలు చేపడతానని స్దానిక మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు చేపడతామని తెలిపారు సీసీ కెమెరాలు, నీటి సదుపాయాలు వంటి అనేక పనులు తక్షణమే చేపడతామని అన్నారు. కార్యక్రమంలో జేడీ విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్-24 ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

విశాఖ వేదికగా జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వార్షిక జిల్లా ఛాంపియన్ షిప్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ఛాంపియన్ షిప్‌ను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. 27 నుంచి 30జూన్ వరకు జరిగే ఈ పోటీల్లో 700 మంది క్రీడాకారులు పాల్గొనిఒ వారి ప్రతిభను చాటునున్నారు. ఈ ఛాంపియన్ షిప్‌లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. క్రీడాకారులును ప్రోత్సహించేలా జిల్లా స్థాయి ఛాంపియన్ షిప్‌ను నిర్వహిస్తున్న జిల్లా షిటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వాహకులను ఈసందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు ఏసీపీ, సీఈఓ ఏపీబీఏ పల్లా శ్రీనివాసరావు కార్యదర్శి ఎస్‌బివిడి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం ఎస్సీ వర్గీకరణ చేస్తామనడం సరికాదు

### -మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లీశ్వరి

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన ఓట్లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పుడు రెండు కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించడం సరికాదని మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లీశ్వరి అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకివచ్చినా ఎస్సీలను చిన్నచూపు చూస్తునే ఉంటారని ఆక్షేపించారని కుప్పంలో ఎస్సీలకు సంబంధించిన విధానాన్ని ఆయన మాట్లాడటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఎస్సీలు అన్నదమ్ముల్లా ఉన్నవారి మధ్య చిచ్చు పెట్టడానికి ఆయన వర్గీకరణ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారన్నారు. నిజంగా అంబేద్కర్ ఆశాభావాలు రాజ్యాంగాన్నికి విలువనిస్తే ఏ నాయకుడైనా మేమంతా మద్దతు తెలియజేస్తామన్నారు. కేవలం మా జాతి ఓట్లతోనే సమిష్టిగా వేసిన ఓట్లతో అధికారంలోకి వచ్చిన నాయకుడు నేడు వర్గీకరణ చేస్తామనడం సరికాదన్నారు. ఈ విషయంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మాలలంతా ఏకమై ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తామన్నారు. అంబేద్కర్ రచించిన విధానానికి ఎవరు అడ్డుపడిన వారిని నామరూపాలు లేకుండా చేసిన చరిత్ర వాలాకే ఉందన్నారు. ఆయనమాయలలో దళితులు రాజ్యాంగ పదవులతో పాటు రాజకీయాలు ఎందుకు అని పదేపదే మాట్లాడిన విషయాలను ఆమె గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు సభ్యులు పాల్గొన్నారు.


## జాతీయ లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

అనకాపల్లి, జూన్ 26, ప్రభాతవార్త

జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులకు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ పిలుపునిచ్చారు. జాతీయ రాష్ట్ర,న జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో జూన్ 29న శనివారం నాడు జాతీయ లోక్అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. లోక్అదాలత్ లో రాజీ చేయదగిన క్రిమినల్ సివిల్ వివాదాలు రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో కోర్టు వారు ఇచ్చిన నివేదిక జిల్లా పరిధిలోని పోలీసు స్టేషన్ లలో నమోదైన కేసులు ప్రకారం రాజీ అవకాశం ఉన్న ఏడులలో కక్షిదారులకు నోటీసులు జారీ చేసారన్నారు. ఇరుపక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి జాతీయ లోక్అదాలత్ గురించి అవగాహన కలిపించి వారి సమ్మతితో కేసుల పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలనిపోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. నోటీసులు అందిన కక్షిదారులు వారి కేసులను జాతీయ లోకఅదాలత్ లో రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న జాతీయ లోక్అదాలత్ కార్యక్రమంలో అనేక కేసులలో రాజీపడే అవకాశం వున్నదని కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కేసుల కోసం ఏళ్ళ తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని డబ్బు ఆదా అవుతుందని సత్వర పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇరు పక్షాల మధ్యస్నేహపూరిత సంబంధాలు ఉంటాయన్నారు. ఇప్పటికే జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి జాతీయ లోకఅదాలత్ గురించి కక్షిదారులకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన లోకఅదాలత్ ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

## డా.సూరజ్ ప్రకాష్ చిరస్మరణీయులు

జగదాంబ, జూన్ 27, ప్రభాతవార్త



న్యూఢిల్లీలో జాతీయ సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ స్థాపించిన దివంగత డా.సూరజ్ ప్రకాష్ చిరస్మరణీయులని రమేష్‌చంద్ జైన్ పేర్కొన్నారు. అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో భారతీవికాస్‌పరిషత్ (బివిపి) విశాఖపట్నం శాఖ యూనిట్ లక్ష్మీబాయి మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో దివంగత డాక్టర్‌సూరజ్‌ప్రకాష్ 104వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బివిపి జాతీయస్థాయి పర్యావరణ పరిరక్షణ వైస్‌ఛైర్మన్ రమేష్‌చంద్‌జైన్ జ్యోతి వెలిగించి పక్షోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ బివిపి సంస్థను స్థాపించినద్వారా వారు జీవితకాలంలో బివిపి ద్వారా నిర్వహించిన సేవలను కొనియాడారు. భారతీవికాస్‌పరిషత్ దేశమంతటా విస్తరించి వివిధ రాష్ట్రాల ద్వారా 1,50.000మంది సభ్యులతో విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తున్నారు. ఈ రోజు నుండి వచ్చే.నెల 10వ తేదీ వరకు పక్షోత్సవాల పేరిట మహానగర విశాఖలో గల వివిధ ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బివిపి ప్రతినిధులు సత్యనారాయణ, భాస్కరరావు, మాహేశ్వరరావు, ఎంవివి సత్యనారాయణ,ఎం.వి.రాజశేఖర్, వెంకటేశ్వరరావు, శైలజ,పద్మశ్రీ, వనజ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ మాఫియాపై జీవీఎంసీ కమిషనర్ సీరియస్

### విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ఆదేశాలు

(విశాఖపట్నం- ప్రభాతవార్త)

మహా విశాఖ నగర పరిధిలో వాల్టా చట్టానికి పాతర వేస్తూ కొందరు ఎక్కడపడితే అక్కడ బోరులను తవ్వి నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా పరిశ్రమలు, హేచరీస్, ఇతర వ్యాపార సంస్థలకు అమ్ముకొంటున్నట్టున్నారు దీంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. తద్వారా చాల ప్రాంతాల్లో నీటి సమస్యలు తలెత్తుతుం డగా సముద్ర తీర ప్రాంతాల్లో అయితే మంచి నీటికి బదులు ఉప్పు నీరు పడుతుంది. ఈ రకమైన వాటర్ మాఫియా జీవీఎంసీ, జోన్-1 పరిధిలోని కాపులుప్పాడ, తిమ్మాపురం ప్రాంతాల్లో విచ్చలవిడిగా జరుగు తుంది. దీనిపై ప్రభాత వార్త వరస కథనాలను ప్రచురించగా జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ స్పందించారు. వాటర్ మాఫియాపైఆగ్రహం వ్యక్తం చేస్తూ సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాల్సింది గా అడిషనల్ కమిషనర్ స్థాయి అధికారికి ఆదేశాల ఇచ్చారు. జివిఎంసి, జోన్-1 పరిధిలోని తిమ్మా పురం, కాపులుప్పాడ ప్రాంతాల్లో విచ్చలవిడిగా జరుగుతున్న నీటి దందా గురించి ప్రభాత వార్త ఈ నెల 22న నీటిని అడ్డంగా తోడేస్తున్న వాటర్ మాఫియా పేరిట ఒక కథనం. అలాగే 24న వాటర్ మాఫి యాపై చర్యలేవి..! అంటూ మరో కథనం ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. అయినప్పటికీ వాటర్ మాఫియాపై ఎటువంటి యాక్షన్ చేపట్టకవడంతో మరల 25న వాల్టా చట్టం ఉల్లంఘన అంటు ఒక కథనం. 26న అంతా మా ఇష్టం..! పేరిట మరో కథనాన్ని ప్రభాతవార్త ప్రచురించింది. కాపుల ప్పాడ, తిమ్మాపురం ప్రాంతాల్లో విచ్చలవిడిగా నీటి దందా జరుగుతున్న సంభందిత జివిఎంసిఏ అధిక రులు కళ్లప్పగించి సినిమా చూస్తున్నారే తప్పా చర్యలు చేపట్టడం లేదని కథనంలో పేర్కొనడంత జివిఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ స్పందించి చర్యలకు ఆదేశించారు.

## వర్షాలు పొంచి ఉన్నాయి -గెడ్డలు, కాలువలలో పూడికలు తొలగించండి

### జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

(విశాఖపట్నం - ప్రభాతవార్త)


వర్షాకాలం కారణంగా అధికంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, గెడ్డలు, ప్రధాన కాలువలలో వ్యర్థాలు లేకుండా పూడికలను తొలగించాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికా రులను ఆదేశించారు. గురువారం ఆయన విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు), జివిఎంసి అధికారులతో కలసి విశాఖ పశ్చిమ నియోజకవర్గం శ్రీహరిపురం వద్ద గొల్లలపాలెం, రామ్‌నగర్ వీధుల నందు పర్యటిస్తూ గెడ్డలను, కాలువలను పరిశీలించారు. ఈ పర్యటనలో ముందుగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, జోన్-5 శ్రీహరిపురంలో గుల్లలపాలెం, రామ్ నగర్‌లో గెడ్డలు, కాలువలలో పేరుక పోతున్న వ్యర్థాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో శాసనసభ్యులు మాట్లాడుతూ గొల్లలపాలెం, రామ్ నగర్ కాలువలలో వ్యర్థాలు పేరుకు పోవడానికి ప్రధాన కారణం హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ కోరమండల్ పరిశ్రమల రక్షణ గోడల నుండి నీరు పారడానికి ఏర్పరిచిన గేట్లను ఆయా పరిశ్రమల సరిగా అమర్చలేదని ఆ ప్రదేశాలను సూచిస్తూ కమిషనర్ కు వివరించారు. తుఫాన్లు, వర్షాలు కారణంగా కొండ ప్రాంతాల నుండి అధికంగా నీరు పారుతూ గెడ్డలు, కాలువలు పొంగిపొర్లి వీధులు, రహదారుల వ్యర్థాలతో అస్తవ్యస్తంగా ఉంటున్నాయని, దాని వలన సీజనల్ వ్యాధులు వ్యాపించి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించే మార్గాలు చేపట్టాలని శాసనసభ్యులు కమిషనర్‌క తెలిపారు. అనంతరం కమిషనర్, శాసన సభ్యులు హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ, కోరమండల్ పరి శ్రమల అధికారులతో కలిసి కాలువల నుండి నీరుపారుతున్న ప్రదేశాలను సందర్శించారు. హెచ్.పి సి.ఎల్. విశాఖ రిఫైనరీ, కోరమండల్ పరిశ్రమలలో నీటి కాలువల గేట్లు వద్ద పెరిగిపోయిన వ్యర్థాలన పరిశీలించి ఆయా పరిశ్రమల ఉన్నతాధికారులతో చర్చించి, ఆయా కాలువల గేట్లను వెంటనే పునర ద్ధరించి, కాలువల నుండి పారే నీరుకు అడ్డంకులు లేకుండా ఉండేటట్లు కార్యాచరణ చేపట్టాలని హెచ్ పి.సి.ఎల్., కోరమండల్ అధికారులకు కమిషనర్ సూచించారు. ఈ సమస్య పరిష్కారానికి శాసనసభ్యుని సమక్షంలో త్వరలోనే హెచ్.పి.సి.ఎల్., కోరమండల్ ఉన్నతాధికారులతో సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేస్తామని కమిషనర్ వారికి తెలిపారు. రామ్ నగర్ నుండి గొల్లలపాలెం వరకు ఉన్న కాల వలను వీడియో ద్వారా చిత్రీకరించాలని పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్.రవికి కమిషనర్ ఆదేశించారు 500 మీటర్ల గల గొల్లలపాలెం ప్రధాన కాలువ, రాంనగర్ కాలువలో వెంటనే పూడికలను తీయిం చాలని, కాలువల్లో నీరు నిలువుల వలన ప్రజలకు అతిసార వ్యాధి, మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్‌కు కమిషనర్ ఆదేశించారు. వీధుల్లో పర్యటిస్తూ రోజు కొళాయి నీరు సరఫరా జరుగుతున్నదీ, లేనిదీ ప్రజలను కమిషనర్, శాసనసభ్యుల అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీరు వినయ్ కుమార్, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, 5వ జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి బి.సురేష్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు తారా ప్రసన్న, సుబ్బారావు ఎ.ఎం.ఓ.హెచ్. డా.సునీల్ కుమార్, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్ మిశ్రా, హెచ్.పి.సి.ఎల్ సిజిఎం కిరణ్, పి.ఆర్.ఒ. కాళీ, కోరమండల్ సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రంగనాయకులు సిఎస్ఆర్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, పి.ఆర్.ఒ యు.ఎస్.శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం కేసులో దోషికి 20 ఏళ్ళ జైలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20ఏళ్ళ జైలు శిక్ష విధిస్తూ విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది సంచలన తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చెందిన ఆరేళ్ళ బాలికను అదే ప్రాంతానికి చెందిన చాపర అప్పన్న అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు 2021 జులై 1న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసుల నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం స్పెషల్ ఫోక్సో కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు అన్ని కోణాల్లోనూ సమగ్ర విచారణ జరిపింది. చాపర అప్పన్న నేరం చేసినట్టు నిరూపితం కావడంతో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది గురువైవారం ముద్దాయికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.ఐదు వేల జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలికి లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. ముద్దాయికి కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణ, కేసు ట్రయిల్ జరగడంలో పురోగతి చూపించిన కేస ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ అప్పటి దిశ ఏసిపి ప్రేమ్ కాజల్, సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ డా.ఏ.రవిశంకర్ అభినందించారు.

## జగన్‌కు కనీస రాజకీయ అనుభవం లేదు




### ప్రతిపక్ష హెూదా హాస్యాస్పదం : మాజీ మంత్రి దాడి

అనకాపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

రాజకీయాలలో కనీస అనుభవం లేదని, ప్రతిపక్ష హెూదా గురించి మాట్లాడినపుడే తేలిపోయిందని మాజీమంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. పట్టణంలోని లక్ష్మీ నారాయణనగర్‌లో ఆయన కార్యాలయంలో గురు వారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. చట్ట సభల్లో అనవాయితీలకు సభాపతి ఇచ్చే రూలింగులక సభా నియమాలతో సమానంగా ప్రాధాన్యత ఉంటుందని, మొట్ట మొదటి లోక్‌సభ స్పీకర్ దాదాసాహెబ్ జి.వి.మవలంకర్ 1952లో ప్రతిపక్ష నాయకుని గుర్తింపునకు నిబంధనలు ప్రకటించారని అన్నారు అధికార పార్టీ తరువాత అత్యధిక సంఖ్య ఉన్న ప్రతిపక్ష పార్టీకి అధికారిక హెూదా ఇవ్వాలని, అదికూడ మొత్తం సభ్యుల సంఖ్యలో 10శాతానికి తక్కువ కాకుండా సభ్యులుండాలనే విధాన నిర్ణయాన్ని అమలుచేశారని అన్నారు. అప్పటినుంచి 72సం.గా పార్లమెంటు ఉభయ సభలలోను, దేశంలోని అన్ని రాష్ట్ర శాసన సభలు, మండళ్లలోను ఇదే విధానం కొనసాగు తుందన్న విషయం జగన్‌కు తెలియనట్లు నటించడం విచారకరం అని అన్నారు. 2019లో చంద్రబాబుకు ప్రతిపక్ష హెూదా తొలగించాలనే దురుద్దేశంతో 23 సభ్యులున్న తెలుగుదేశం సభ్యుల్లో కొందరిని ఖరీదు చేసి 16 సభ్యులకంటే తక్కువక కుదించి 10శాతం కంటే తక్కువకు తీసుకురావాలని జగన్ ప్రయత్నించలేదా అని ప్రశ్నించారు. దేవుడ స్క్రిప్టు రాసి, ఇప్పుడు పదిమందిని మాత్రమే జగన్కు తోడు ఇచ్చాడని అన్నారు. జగన్ చెప్పినట్టుగా లోక్‌సభలో ఉపేంద్రకు గాని, మన శాసనసభలో పి.జనార్ధనరెడ్డికి గాని ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదు ప్రస్తుతం దేశం మొత్తం మీద ఢిల్లీతో కలిపి ఏ సభలోను 10శాతానికి తక్కువ సభ్యులున్న పార్టీకి ప్రతిపక్ష హెూదా లేదని, 1970-1977, 1980-1989 వరకు, 2014 నుంచి 2024 వరకు కూడ 10శాతం సభ్యులు లేనందున లోక్‌సభలో 26సం.లు ప్రతిపక్ష హెూదా ఏ పార్టీకి దక్కలేదని అన్నారు మినహాయింపు ఇమ్మని కొన్ని పార్టీలు ఆందోళన చేసినప్పటికీ ఆ నిబంధన సడలించలేదని, 10సం.ల తరువాత కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీకి ఇప్పుడు లోక్‌సభలో హెూదా దక్కిందని అన్నారు జగన్‌కు చట్ట సభల్లో విశ్వాసం లేదని, ప్రతిపక్ష నాయకునిగా గాని, ముఖ్యమంత్రిగా గాని ఉన్నప్పుడ ఏనాడైనా సభల్ని నవ్యంగా నడిపించారా? చంద్రబాబుని ఎప్పుడైనా మాట్లాడనిచ్చారా? శాసనసభన బూతుల సభగా మార్చింది జగన్ కాదా? అని ప్రశ్నించారు. సెక్రటేరియట్‌కు ఎపుడైనా వెళ్లారా? తన మంత్రులు గాని, ఐ.ఎ.ఎస్.లు గాని 5సం.లు సెక్రటేరియట్ మొహం చూశారా? అని ప్రశ్నించారు ప్రజలు ఇచ్చిన తీర్పును ఈ.వి.ఎం.ల పేరుతో తప్పు పట్టకుండా, వంకలు పెట్టకుండా సభకు వచ్చి హుందాగా ప్రవర్తించాలని కోరారు.

## మత్స్యకారుల ర్యాలీ

భీమునిపట్నం, జూన్ 27, ప్రభాతవార్త



భారతీయ మత్స్య పరిశోధన సంస్థ విశాఖపట్నం వారు విశాఖపట్నం జిల్లా మత్స్యశాఖ సహకారంతో భీమిలి మండలం ఉప్పాడ వద్ద గల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో "సముద్ర జలాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, తెగిన నిరుపయోగ వలల వలన సముద్ర జీవాలకు కలుగు ప్రమాదాలు" గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సముద్ర జలాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, తెగిన వలల వలన జరిగే వివిధ నష్టాల గురించి ప్రజలకు తెలియజేయు క్రమంలో ఉప్పాడ పరిసర ప్రాంతాలలో మత్స్యకారులతో కలిసి ఒక ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదుపరి ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అభివృద్ధి అధికారి భీమునిపట్నం వారి కార్యాలయంలో డి.బామిరెడ్డి, ఎంఎంఈ, హెటఓ, ఎఫ్ఎస్ఐ వారు మత్స్యకారులకు మత్స్యకార మహిళలకు ప్లాస్టిక్ వ్యర్థాల వలన సముద్రంలో జీవరాసులకు జరుగు ప్రాణనష్టం గురించి మరియు నిరుపయోగ వలలను సముద్రంలోనే వదిలేయడం వలన సముద్ర జీవులతో పాటు వేటకు వెళ్ళు మత్సకారుల బోట్లకు చిక్కుకొని వారు కూడా ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని పల వీడియోలు చూపించడం ద్వారా అవగాహన కలిగించారు. మత్స్యశాఖ సిబ్బందితోపాటు మత్స్యకార పెద్దలు మారూపిల్లి అమర్నాథ్, కారి చిట్టమ్మ, సాగర మత్స్యకార సహకార సంఘ అధ్యక్షులు, సభ్యులు భీమిలి మండలంలో సుమారు 25 గ్రామాల నుండి 200 మంది మత్స్యకారులు మత్స్యకార మహిళల పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం



భీమునిపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

భీమిలి మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్ నందు ప్రభుత్వ రాయితీపై రైతులకు ఖరీఫ్ పంటకు వరి, పచ్చిరొట్ట, వేరుశనగ విత్తనాలను భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు ప్రారంభిం చారు, ఎమ్మెల్యే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులకు ఎప్పుడూ అండగా ఉంటుందని ఏపి అంటే అమరావతి పోలవరం అని ఈ రెండు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడం ద్వారా వారిని ఆర్థికంగా బలపరుస్తామని సంక్షేమ కార్యక్రమాలు రైతులకు అందిస్తామని, భూసార పరీక్షలు అనుసరించి, భూమి స్వభావాన్ని బట్టి పంటలు వేయడం వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమర్పించిన నివేదికలో మండలం వారి రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నటువంటి వరి విత్తనాలు వివరాలను స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ తెలిపారు. మూడు మండలాల్లో 2200 క్వింటాళ్ల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వీటిపై ప్రభుత్వం సుమారుగా రూ.11.41 లక్షల సబ్సిడీని రైతులు అందిస్తుందని తెలిపారు. విశాఖ జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి, ఏపీ సీడ్స్ డిఎం సాయి, ఆర్డీవో భాస్కర్ రెడ్డి ఎండిఓ, జడ్పిటిసి భీమిలి గాడు వెంకటప్ప, మూడు మండలాల వ్యవసాయ అధికారులు కోమలి, సంధ్యారత్నప్రభ వెంకట సింహాచలం ఇతర శాఖల అధికారులు, మూడు మండలాల నుంచి రైతులు రైతు మహిళలు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది హాజరయ్యారు.

## మెడికల్ షాప్‌లో చోరీ

### పైకప్పు సిమెంట్ రేకులకు రంధ్రం చేసి నలభై వేల నగదు అపహరించిన దుండగులు -దర్యాప్తు చేస్తున్న పోలీసులు



భీమునిపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

ప్రభ మెడికల్ షాపులో చోరీ అర్ధరాత్రి జరిగినట్లు తెలిసింది.షాప్ యజమాని కిషోర్ ప్రతిరోజూ ఎప్పటివలె షాప్ కట్టి ఇంటికి వెళ్ళేవారు ఈ క్రమంలో గురువారం ఉదయం షాప్ తెరిచి చూస్తే చెల్లా చెదురుగా పడిఉన్న మందులు పైనున్న రేకులకు రంధ్రం పెట్టీ ఉండడాన్ని గమనించిన యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం లాకర్లో పెట్టిన రూ40 వేలు లేకపోవడం దొంగలు చేసిన పనేనని వాపోయారు. జరిగిన సంఘటనపై భీమిలి క్రైమ్ ఎస్ఐ సూర్య ప్రకాష్ స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## నక్కపల్లి సబ్ ఇన్స్‌పెక్టర్‌గా సన్నీబాబు

నక్కపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

నక్కపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా కే.సన్నీ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సన్నిబాబు మర్యాదపూర్వకంగా సీఐ అంబటి విజయకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## స్పందన దరఖాస్తులు పట్ల నిర్లక్ష్యంగా ఉండకండి : తహాశీల్దార్ శ్రీకాంత్..

నక్కపల్లి, జూన్ 27, ప్రభాతవార్త



ప్రజల నుంచి స్పందన కార్యక్రమం ద్వారా వస్తున్న ఎటువంటి ఫిర్యాదుల విషయమైనా ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉండకుండా ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా పరి శీలించి అవకాశం ఉన్న మేరకు సమస్య పరిష్కారం అయ్యేటట్లు కృషి చేయాలని తహాశీల్దార్ ఎం. శ్రీకాంత్ వీఆర్వోలుకు సూచించారు. గురువారం తహాశీల్దార్ కార్యాలయంలో విఆర్వోలతో సమా వేశం అయ్యారు. గ్రామాల వారీగా పలు ఫిర్యాదుల విషయమై చర్చించారు. రానున్నది వర్షాకాలం కనుక గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇంటిగ్రేడ్ ధృవపత్రాల విషయంలో నిర్లక్ష్యంగా ఉండకుండా తక్షణమే మంజూరు చేయాలని ఆదేశించారు. విధులు పట్ల ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్న క్షమించేది లేదని హెచ్చరించారు. డిటి సత్యనారాయణ, సర్వేర్ మూర్తి, ఆర్ఐ కన్నబాబు ఉన్నారు.



## రైతులకు విత్తనాలు పంపిణీ..

నక్కపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం గుల్లిపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ సిబ్బంది గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కర్రీ శ్రీను, కోమర్తి సూరిబాబు, ఎంపీటీసీ సభ్యులు వెల్లంకి కాసుబాబు తోపాటు కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు కోమర్తి సోమీ చంద్రమోహన్, గొల్లపల్లి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు కంఠం చిట్టిబాబు, కోమర్తి గోవింద్, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు కోమర్తి రమణ, గొల్లపల్లి సురేష్, కరణం వరహాలరావుల చేతుల మీదుగా వ్యవసాయశాఖ ఏఈఓ సత్యనారాయణ రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండలం ఐటిడిపి ఇన్‌చార్జ్ సాది రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ : జిల్లా కలెక్టర్ ఏఎస్ దిలీప్ కుమార్

పాడేరు,జూన్ 27,ప్రభాతవార్త

ఈ నెల 28వ తేదీ శుక్రవారం నుండి ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారానికి సమస్యల పరిష్కార వ్యవస్థ (మీకోసం) పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉదయం 10గం.ల నుండి ప్రజల నుండి ఫిర్యాదుల చేస్తామని వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## సామాజిక పెన్షన్ల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు,జూన్27,ప్రభాతవార్త



సామాజిక పెన్షన్ల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దిలీప్ కుమార్ ఆదే శించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని 22 మండలాల ఎంపిడి ఓలు, వెలుగు ఎపి ఎంలతో పెన్షన్ల పంపిణీపై వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ సచివాలయం సిబ్బందితో పెన్షన్ల పంపిణీ చేయించాలని సూచించారు. జిల్లాలో 1.26 మంది పెన్షర్లు ఉన్నారని స్పష్టం చేశారు. గతంలో రూ.36కోట్లు పంపిణీ చేశామని, ఇప్పుడు రూ.87 కోట్లకు పెరిగిందన్నారు. ఎం.పి.డి.ఓలు బ్యాంకు అధికారులతో చర్చించి తగిన నగదును సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈనెల 29న డబ్బు విడుదల చేసుకుని జూలై 1న ఉదయం 6గం.ల నుండి పెన్షన్ పంపిణీ ప్రారంభించారు. సచివాలయం సిబ్బందిని ఇంకా అవసరమైతే ప్రభుత్వ ఉద్యోగుల సేవలను పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. సచివాలయం సిబ్బంది ఎంపిడిఓల మాట వినకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. వెలుగు ఎపిఎంలు క్షేత్రపర్యటన చేసి పెన్షన్ల పంపిణీని పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట, డి.ఆర్.డి.ఎ పి.డి. మురళి, 22 మండలాల ఎంపిడిఓలు, ఎపిఎంలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠ్యపుస్తకాలు పంపిణీ..

నక్కపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

మండలంలోని పెద్దతీ నార్ల పాఠశాలలో విద్యా ర్థులకు ప్రభుత్వం అందజేసిన పాఠ్యపుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయగా ఏడాది మంచి ఫలితాలను తీసుకొచ్చేందుకు కృషి చేయాలని గ్రామానికి పేరు తీసుకురావాలని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు, మత్స్యకార నాయకులు గోసల చిన్న తాతారావు తదితరులు ఉన్నారు.

## సచివాలయ సిబ్బంది ద్వారానే పింఛన్ల పంపిణీ

కూనవరం, జూన్ 27, ప్రభాతవార్త :



జూలై నెలలో ఫించన్ల్లు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని కూనవరం ఎంపిడీఓ ప్రేమ్‌సాగర్ గురువారం తెలిపారు. మండలంలోని 11 సచివాలయాల సిబ్బంది ఈ ఫించన్ పంపిణీ కార్యక్ర మాల్లో పాల్గొని ఫించన్‌దారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గతం లో వైఎస్ఆర్ ఫించన్ పథకం పేరును ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకంగా మార్చడం జరిగింది. ఒక్కొక్క సచివాలయ ఉద్యోగి తన లాగిన్‌లో 50 మందికి ఇవ్వడం జరుగుతుంది. అలాగే పెంచిన ఫించన్ 4వేల రూపాయలు మరియు ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి వాగ్దానంగా ఏప్రియల్ నెల నుండి జూన్ నెల వరకు 3 నెలలు పెరిగిన సొమ్ము 3వేలు రూపాయలు కలిపి మొత్తం 7వేల రూపాయలు ఈనెల ఫించన్ దారులకు అందజేయడం జరుగుందన్నారు. జూలై 1వ తేదీన ఫించన్ దారులకు ఎవైనా మిగిలితే 2వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

## పాడేరు మోదకొండమ్మని
# దర్శించుకున్న అల్లూరి జిల్లా కొత్త కలెక్టర్ దినేష్‌కుమార్



పాడేరు,జూన్27,ప్రభాతవార్త:

అల్లూరిసీతారామరాజు జిల్లా కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడానికి పాడేరు వచ్చిన ఎఎస్ దినేష్ కుమార్‌కు పాడేరు ఘాట్‌లో ఉన్న మోదకొండమ్మ అమ్మవారి పాదాలు వద్ద రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే,పాడేరు సబ్‌కలెక్టర్ దాత్రిరెడ్డి,రంపచోడవరం సబ్‌కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, డిఆర్ఒ బి.పద్మావతి,డిపిఆర్ఒ గోవింద రాజులు, తహశీల్దార్‌కళ్యాణ చక్రవర్తి నూతన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు పూలబొకెలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి పాదాలను దర్శించుకుని అక్కడ కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకోవడానికి తొలి సారిగా వచ్చిన కలెక్టర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ,కమిటీ సభ్యులు కొట్టగుళ్లి రామా రావు సభ్యులు ఉప్పల వెంకటరత్నం,యాధగిరి శ్రీనివాస్ తదితరులు ఆలయ మర్యాధలతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి గర్భగుడిలోకి కలెక్టర్‌ను తీసుకు వెళ్లి ఆయన పేరిట ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం అందజేసారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు శాలువా కప్పి శ్రీమోదకొండమ్మఅమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.జిల్లా కలెక్టర్ వెంట పాడేరు సబ్‌కలెక్టర్ దాత్రిరెడ్డి,రంపచోడవరం పిఒ సూరజ్ గనోరే,రంపచోడవరం సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్,స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-విద్య,వైద్యం,మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత -ఫిర్యాదులకు 247 నంబర్-08935-293120**

**-అల్లూరి కొత్త జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్**



పాడేరు,జూన్27,ప్రభాతవార్త:

విద్యా,వైద్యం,మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని అల్లూరిసీతా రామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేసారు. గురువారం జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పావు గంటలోనే పాత్రికేయులు సమావేశం నిర్వహించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నర సాపురం సబ్‌కలెక్టర్‌గా రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా ఎపి ఫైబర్ ఎండిగా గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించానన్నారు. గిరిజన సమస్యలు ఆయా ప్రాంతాల సమస్యలపై పూర్తిగా అవగాహన ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం చాలెంజింగ్ టాస్క్ ఇచ్చిందని ఈ నమ్మకంతో ఈ టాస్క్ ఇచ్చిన ప్రభుత్వ నమ్మ కాన్ని వమ్ముచేయకుండా అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేయడానికి కృషిచేస్తానని కలెక్టర్ అన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన జిల్లాకు కలెక్టర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఉన్నత అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ కృతజ్ఞతలు తెలియజేసారు.

**ప్రతీ శుక్రవారం 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ:-**

ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఇక నుండి ఎప్పటి లాగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థమీకోసం కార్యక్రమాన్ని ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. అదే విధంగా రంపచోడవరం ఐటిడిఎలో సోమవారం,చింతూరు ఐటిడిఎలో బుధవారం మీకోసం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కలక్టరేట్‌లో ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కారం విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని, 08935-293120 నంబర్‌కు ఎప్పుడైనా ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదులు పరిష్కారంకు సంబందించి క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపట్టాలని వారికి అవసరమైన సహాయక సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. మీడియా కథనాలపై స్పందిస్తామని పేర్కొన్న కలెక్టర్ ప్రజా సమస్యలపై మీడియా ప్రతినిధులు నేరుగా ఫీడ్‌బ్యాక్ అందించవచ్చని కలెక్టర్ కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలూ పని చేయాల్సిందేనని అధికారులు స్థానికంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో జెసి భావన విశిష్ట, పాడేరు సబ్‌కలెక్టర్ దాత్రిరెడ్డి,రంపచోడవరం పిఒ సూరజ్ గనోరే, సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్,చింతూరు ఐటిడిఎ పిఒ వి.చైతన్య పాల్గొన్నారు.

# నలుగురు మిలీషియా సభ్యులు లొంగుబాటు


**-జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాఎదుట స్వచ్ఛందంగా...**



పాడేరు,జూన్27,ప్రభాతవార్త:

మావోయిస్టు పార్టీ గాలికొండ దళానికి చెందిన నలుగురు మిలీషియా సభ్యులు అల్లూరి సీతా రామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఎదుట స్వచ్ఛంద ధంగా గురువారం లొంగి పోయారు. ఈ సందర్భంగా పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయితీ నల్లబిల్లి గ్రామం మావోయిస్టు పార్టీ గాలికొండ దళానికి చెందిన తాంబేలు సాయిరాం అలియాస్ దొంబు(25)గాలికొండ దళానికి చెందిన వంతల పండన్న, అలియాస్ జగన్, ముక్కనేని రామే, గెమ్మెలి కామేష్ అలాగే వంతాల కిరణ్ అలియాస్ ప్రోమణి(20), కొయ్యూరు మండలం అన్నవరం గ్రామానికి చెందిన తాంబేలు రమేష్(21) 2019లో మావోయిస్టు ప్రోద్బలంతో గాలికొండ ఏరియా అన్నవరం పోకెట్ మిలీషియా సభ్యునిగా చేరి మావోయిస్టులకుసహకరిస్తూ 12 మావోయిస్టు కేసుల్లో ముద్దాయి గా ఉన్నాడని అలాగే జికెవీధి మండలం దేవరాపల్లి పంచాయితీ పెదపాడు గ్రామానికి చెందిన కొర్రా బాబూరావు అలియాస్ సీనా(30) 2010 సంవత్సరంలో గాలికొండ కమాండ్ గెమ్మెలి నారాయణ జాంబ్రి ప్రోద్బలంతో పెదపాడు పోకెట్ మిలీషియా సభ్యునిగా మావోయిస్టులకు సహకరిస్తూ ఉన్నాడని అలాగే జి.మాడుగుల మండలం లువ్వాసింగి ఎదురు కాల్పుల్లో పాల్గొనాడని ఈ సంఘటనలో ఇద్దరు మిలీషియా సభ్యులు చనిపోయారని జికెవీధి మండలం తీములబంధ గ్రామం వద్ద కాఫీ గౌడౌన్ పేల్చివేసిన సంఘటనలో పాల్గొన్నాడని ఎస్పీ తుహిన్ సిన్హా వివరించారు.వరుసా ఎదురు కాల్పులు సరిహద్దు,అరెస్టులు వలన గాలికొండ ఏరియాలో దళ నిర్వీర్య చేసే సహకారం లేకపోవడం వలన పోలీసింగ్‌లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం తదితర కారణాల గిరిజన ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఆకర్షితులై గాలికొండ దళానికి చెందిన నలుగురు మిలీషియా సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోయారని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. చింతపల్లి ఎఎస్‌పి ప్రతాప్ శివ కిశోర్, కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ,మంప ఎస్ఐ లోకేష్‌కుమార్,అదనపు ఎస్ఐ దేవుడు పాల్గొన్నారు.


## మొక్కుబడి తీర్చుకున్న జనసేన సైనికులు...



నక్కపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారులకు రావడంతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడాలని మొక్కుబడులు మొక్కుకున్న జనసైనికులు ఆ మొక్కుబడులను గురువారం తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని రేబాక గూడపమ్మతల్లి ఆలయంలో గొర్రెల్లి జనసైనికులు విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో మంచి మెజారి రావడంలో కీలక పాత్ర వహించిన జనసైనికులను అభినందించి ఇదే విధంగా టీడీపీ తో కలిసి స్థాని ఎన్నికలో పని చేయాలని జనసేనలో ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ గెడ్డ బుజ్జి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెలగా సుధాకర్, మండల ఉపాధ్యక్షు నల్లల రత్నాజీ, శ్యామ్, వీరబాబు, అనంద్, ప్రసాద్, ఆది, దివాకాం, నానాజీ, శ్రీను, సాయి, అభిలాష్ చరణ్, కోటీ, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## హోమం మంత్రి అనితమ్మకు ఆశీర్వాదం అందజేసిన రోహిత్ శర్మ...



నక్కపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర హోమం శాఖ మాత్యులు వంగలపూడి అనితవ కు అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థాన పండితులు ధర్మకర్త రోహిత్ శర్మ బుధవారం రా మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదాన్ని ఇచ్చారు. ఈ సందర్భం ఆమెకు అన్నివేళలా జయం కలగాలని అభినంది చారు. ఆమెను కలిసిన వారిలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తో, నగేష్, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి తదితరులు ఉన్నారు.

# ఇద్దరు సిపిఐ(మావోయిస్టు) దళ సభ్యుల లొంగుబాటు

**-లొంగిపోయిన వారిని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం -ఓయస్‌డి మహేశ్వర్‌రెడ్డి**



చింతూరు జూన్ 27 ప్రభాతవార్త

సిపిఐ(మావోయిస్టు) పార్టీకి చెందిన ఇద్దరు మహిళా దళసభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయినట్టు రంపచోడవరం ఒయస్‌డి కెవి మహేశ్వర్‌రెడ్డి విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.శుక్రవారం ఎటపాక పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు దళసభ్యులు సోడి సుక్కి, మడివి గంగి అనే ఇద్దరు దళసభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోడి సుక్కి ఏరియా కమిటి సభ్యురాలుగా,దండకారణ్య ట్రైబల్ కిసాన్ మజ్దూర్ సంఘం కుంట ఏరియా కమిటిలో పనిచేస్తుందని, . మడివి గంగి అలియాస్ సమంత పియల్‌జిఎ బెటాలియన్‌లో పార్టీ సభ్యురాలుగా కొనసాగుతుందని, 8వ తరగతి వరకు చదవుకుందని,. ఛత్తీస్‌ఘడ్‌లోని మిట్టగూడ అటవి ప్రాంతంలో దాడి,సుకుమా జిల్లా ఇలమగూడ క్యాప్‌పై దాడి,హెలికాప్టర్‌పై కాల్పుల ఘటనలో పాల్గొన్నారని, మావోయిస్టుల సిద్దాంతాలతో విసిగిపోయి పోలీసుల ముందు లొంగి పోయినట్టు తెలిపారు.పోలీసులు చేపట్టిన పరివర్తన కార్యక్రమానికి ఆకర్షితులు అయ్యి లొంగిపోయినట్టు తెలిపారు. తొంగిపోయిన ఇద్దరు దళసభ్యులు ప్రశాంతంగా తమ జీవితాన్ని గడపవచ్చని,ప్రభుత్వం నుంచి వచ్చే ప్రోత్సాహకాలను అందజేస్తామని, సోడి సుక్కి తలపై ఉన్న 4లక్షల రివార్డు,గంగి తలపై ఉన్న రివార్డు రూ॥లక్ష వారి అందజేస్తామని ఒయస్‌డి తెలిపారు. ఈ సమావేశంలో ఒయస్‌డి కెవి మహేశ్వర్‌రెడ్డితో పాటు, చింతూరు సిఐ యం.గజేంద్రకుమార్,చింతూరు యస్.ఐ.డి. శ్రీనివాసరావు, సిఆర్‌పియఫ్ అధికారులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహన సదస్సు ప్రారంభం



చింతూరు జూన్ 27 ప్రభాతవార్త

చింతూరు ఐటిడిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.జాతీయ కార్యక్రమములో భాగంగా వైద్య, కుటుంబ సంక్షేమశాఖ మరియు చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య సహకారంతో ఈ తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.రెండు దఫాలుగా,దాదాపు ఆరు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమములో డివిజన్ పరిధిలోని వైద్యులు,కమ్యూనిట్ హెల్త్ అధికారులకు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్టు డిప్యూటి డియంఅండ్‌హెచ్ఒ డా॥పుల్లయ్య తెలిపారు.మూడు రోజుల పాటు జరిగే ఈ అవగాహన సదస్సులో ప్రస్తుత పరిస్ధితుల్లో నాన్ కమ్యూనికబుల్ డిసిజెస్ అయిన బిపి.షుగర్,కాన్సర్, శ్వాస సంబంధమైన వ్యాధులతో దాదాపు 60శాతం మరణాలు సంభవిస్తు న్నాయని, వాటి నియంత్రణలో భాగంగా నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,యోని మరియు గర్భశయ క్యాన్సర్‌పై డా॥రమణారావు స్త్రీల వైద్యనిపుణులు, సామాజిక ఆరోగ్య కేంద్రం చింతూరు వారు అవగాహన కల్పించారని,వాటిని ప్రారంభ దశలో గుర్తించటం, నివారణ,తీసుకోవలసి జాగ్రత్తలు వంటి అంశాలను వివరించారు.ఈ కార్యక్రమములో డిప్యూటి డియంఅండ్‌హెచ్ఒతో పాటు పిహెచ్‌సిల వైద్యాధికారులు,కమ్యూనిటి హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

# 147 మంది గిరిజన విద్యార్ధినులకు రక్తపరీక్షలు : డా.నాగార్జున



రాజవొమ్మంగి, జూన్ 27, ప్రభాతవార్త

జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో గురువారం జెడ్డంగి పిహెచ్‌సి డా.నాగార్జున ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ అధ్యక్షతన 147 మంది విద్యార్థినులకు హెమోగ్లోబిన్, మలేరియా నిర్ధారణకు రక్తపరీక్షలను చేసారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నారనియం పిహెచ్ఇఒ కోసూరి లక్ష్మణరావు తెలిపారు. దోమతెరలను నిద్రించే సమయంలో ప్రతీ ఒక్కరూ వినియోగించాలని లక్ష్మణరావు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ, వార్డెన్ సత్యనారాయణమ్మ, యంపిహెచ్ఇఒ కె.లక్ష్మణరావు, ఎఎన్ఎమ్‌లు టి.నూకాలమ్మ, పి.మంగయ్యమ్మ, హెల్త్‌అసిస్టెంట్ సింగిరెడ్డి పద్దరాజు, ఆశవర్కర్లు సిహెచ్.అరుణకుమారి, జి.వసంతకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చికిలింతలో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి, జూన్ 26, ప్రభాతవార్త

చికిలింత గ్రామంలో గురువారం జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.యామినిప్రియ ఆధ్వర్యంలో ప్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని నిర్వహించారు. 38 మందికి డా.యామినిప్రియ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. వర్షాలు కురుస్తున్న నేపద్యంలో ప్రతీ ఒక్కరూ ఇంటిపరిసరాల్లో వృధానీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమతెరలను ప్రతీ ఒక్కరూ వినియోగించాలన్నారు. జ్వరలక్షణాలు ఉంటే ప్రభుత్వ వైద్యసేవలను పొందాలని డా.యామినిప్రియ అన్నారు. కాచిచల్లార్చిన నీటిని త్రాగాలని, ఆహారపదార్థాలను వేడిగా ఉన్నప్పుడే తినాలన్నారు. ఈకార్యక్రమంలో డా.యామినిప్రియ, యం.యల్.హెచ్‌పి మురళి, ఎఎన్ఎమ్ సింహాద్రి, హెల్త్‌అసిస్టెంట్ కోన్ల రాజబాబు, 104 డిఇఒ శ్రీనివాస్, ఫైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు లక్ష్మి, కాంతం పాల్గొని వైద్యసేవలను అందించారు. శుక్రవారం వంచంగి, మారేడుబాక గ్రామాల్లో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని డా.యామినిప్రియ తెలిపారు.

## ఇంటింటికీ రేషన్
# వాహనాలు ద్వారా కొనసాగించాలి

**-వాహన డ్రైవర్లు ఉపాధి లేక రోడ్డున పడతారు:**

**-రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి:**

**-పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి:**



పాడేరు,జూన్27,ప్రభాతవార్త:

వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు ఉపయోగపడే ఇంటింటికీ రేషన్ సరఫరా పథకాన్ని ఎన్డీఒ ప్రభుత్వం రద్దు చేస్తూ రేషన్ డిపోల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయాన్ని పునరాలోచించాలని పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే,వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి డిమాండ్ చేసారు. గురువారం ప్రబాతవార్తతో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు ఇంటింటికీ బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలనే లక్ష్యంతో వాహనాలు ద్వారా తెల్లరేషన్ కార్డు ఉన్న లబ్దిదారులకు పంపిణీ చేస్తూ వారికి ఎటువంటి ఇబ్బందులు కగకుండా బియ్యం ఇతర నిత్యవసర సరుకులు వాహనాలు ద్వారా సరఫరా చేస్తూ పేద ప్రజలకు ఎంతో అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. అయితే కొత్తగా ఏర్పడిన ఎన్డీఒ కూటమి రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పథకాన్ని రద్దు చేస్తూ గతంలో మాదిరిగానే డిఆర్ డిపోల ద్వారా బియ్యం ఇతరత్రా సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయించినట్టు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి ప్రకటించడంతో గిరిజనులు ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని భాగ్యలక్ష్మి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఇంటింకీ రేషన్ సరఫరా ఎంతగానో మేలు జరుగే కార్యక్రమం అన్నారు. గిరిజనులు సుమారు ఇరవై కిలో మీటర్లు నడిచి వచ్చి తీసుకునే డిపోలు ఉన్నాయని దీంతో గిరిజనులు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు. గిరిజనుల కష్టాలను చూసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇంటింకీ రేషన్ సరఫరా పథకాన్ని ప్రారంభించడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ పంపిణీకి వానాలను కోట్లాది రూపాయలతో కొనుగోలు చేసి డ్రైవర్లను నియమించి వారికి ఉనాధి అవకావాలు కల్పిం చారన్నారు. అయితే ఈ పథకం రద్దు చేస్తే కోట్లాది రూపాయలతో కొనుగోలు చేసిన వాహనాలు నిరుపయోగంగా వృదాగా పడి ఉండటమే కాకుండా ఆయా రేషన్ వాహనాలపై ఉపాధి పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవర్ల కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందని కావునా ప్రభుత్వం పునరాలోచించి ఇంటింటికీ రేషన్ పథకాన్ని కొనసాగిస్తూ గిరిజనులకు న్యాయం చేయాలన్నారు.ఈ పథకం రద్దు ఆలోచన ప్రభుత్వం విరమించుకుని యధా విధిగా ఇంటింటికీ రేషన్ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కోరారు.

# విలువైన వస్తువుల భద్రత సొల్యూషన్స్

ఆరిలోవ, జూలై 27, ప్రభాతవార్త

గోద్రెజ్, బోయ్స్ వ్యాపార విభాగం గోద్రెజ్ సెక్యూరిటీ సొల్యూషన్స్, భద్రత సౌకర్యాన్ని నిర్ధారించడంలో కంపెనీ తిరుగులేని నిబద్ధతను ప్రదర్శిస్తోందని, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం), విశాఖపట్నంలో సందర్శకులు కోసం తన తాజా ప్రాజెక్టులో ఒకదాన్ని విజయ వంతంగా పూర్తి చేశామని ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు.

గెస్ట్ రూమ్లలో విలువైన వస్తువులకు సురక్షితమైన స్టోరేజ్ను అందించేందుకు ఎన్ఎక్స్ ప్రో డిజిటల్ 15లీ లాకర్ల 100 యూనిట్ల ఇన్స్టాలేషన్ను విజయవంతంగా పూర్తి చేసిందని సంస్థ ప్రాథమిక అవసరాలలో అతిధి గదులను సమకూర్చడం, సందర్శించే అతిధులకు అనుభవాన్ని మెరుగుపరచడం, ట్విన్-షేరింగ్ విధానంలో అందుబాటులోకి తీసుకువచ్చిన 50 గెస్ట్ రూమ్లలో ప్రతి ఒక్కటి సందర్శకుల వస్తువులను సురక్షితంగా, భద్రపరుచుకునేందుకు రెండు అత్యాధునిక లాకర్లను కలిగి ఉన్నాయన్నారు. అస్తులను భద్ర పరచడమే కాకుండా విద్యార్థులు, వారి అతిధులకు మనశ్శాంతిని నిర్ధారించడంలో కూడా విశ్వసిస్తున్నామని, విభిన్న అవసరాలకు అనుగుణంగా వినూత్న పరిష్కారాలతో, కంపెనీ అధునిక గృహాల డిమాండ్లకు అనుగుణంగా తయారు చేసిన కొత్త హోమ్ లాకర్ల సమగ్ర శేణిని అందిస్తుందన్నారు.

# జోడుగుళ్లపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఆరిలోవ, జూలై 27, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు పరిధిలోగల జోడుగుళ్లపాలెంలో గురువారం వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. సుమారు ఒక కోటి 8 లక్షల జీవీయంసీ నిధులతో ఒపెన్ జిమ్, యోగ, వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్కును నిర్మిస్తున్నట్లు జీవీయంసీ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జీవీయంసీ అధికారులు డిఈ వంశీ, ఇఇ శాంతిరాజు, ఎఇ శ్రీధర్, వర్క్ ఇన్స్పెటర్ సతీష్‌తో పాటు వార్డు అధ్యక్షులు అక్కరమాని రాంబాబు, బాదరు బాలరాజు, బుడుమూరి భూలక్ష్మి, నల్ల ఈశ్వరరావు, బిజెపి నాయకురాలు ఉమ్మడి సుజాత తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# డయాలిసిస్ పేషంట్‌కు చేయూత



ఆరిలోవ, జూన్ 27, ప్రభాతవార్త

ఆరిలోవ సెక్టర్ -3 రాజీవ్‌నగర్ గ్రామంలో నివాసముంటున్న షేక్ వాలీబికి రెండు కిడ్నీలు పాడై పోవడంతో గత ఆరు నెలలుగా ఆర్థిక ఇబ్బం దులతో వారి కుటుంబం బాధపడుతుండడం తెలు సుకున్న గ్రామస్తులు అందరూ కలిసి ఎవరికీ తోచి నంత వారు నగదును కలెక్ట్ చేసి మొత్తం 26,200 రూపాయలు ఆ కుటుంబానికి అందజేసి చేయూతగా నిలిచారు. కార్యక్రమంలో రాజీవ్ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ గోపల్లి రామక్రిష్ణ, మూడేడ్ల రమ, గోల్తు లక్ష్మి, గోపిశెట్టి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# భర్త అదృశ్యంపై భార్య పోలీసులకు పిర్యాదు



ఆరిలోవ, జూన్ 27, ప్రభాతవార్త

తన భర్త కనబడుటలేదని ఓ మహిళ ఆరిలోవ పోలీసు స్టేషన్‌కు పిర్యాదు చేసింది. ఆరిలోవ పోలీసుస్టేషన్ రైటర్ చిన్నామ్మనాయుడు తెలిపిన వివరాలు మేరకు ఓల్డ్ డైయిరీ ఫారం ప్రాంతంలో నివాసముంటున్న శెట్టి రాము(35) అనే వ్యక్తి సైకిల్ మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. మే 15వ తేదిన తన ఇంట్లో ఉన్న బంగారు చైన్ పట్టుకొని వెళ్ళిన వ్యక్తి ఈ రోజు వరకు తిరిగి రాలేదని, అప్పటి నుండి తన బంధువులకు, స్నేహితులకు అతని అచూకీ కోసం అడిగి, అన్ని చోట్ల వెతికిన ఫలితం లేకపోయిందని భార్య శెట్టి సత్యవతి ఆరిలోవ పోలీసులు గురువారం పిర్యాధి చేసింది. దీంతో ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# జూలై 10న శాంసంగ్ గెలాక్సీ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్

ఆరిలోవ, జూన్ 27, ప్రభాతవార్త

జూలై 10న జరిగే గ్లోబల్ ఆవిష్కరణ కార్యక్రమంలో తదుపరి తరం గెలాక్సీ జెడ్ స్మార్ట్‌ఫోన్‌లు ఎకో సిస్టమ్ పరికరాలను విడుదల చేయనున్నట్లు శాంసంగ్ ప్రకటించింది. గెలాక్సీ అన్ ప్యాకెడ్ కార్యక్రమం పారిస్‌లో నిర్వహించబడనుంది, ఇక్కడ ఐకానిక్ సాంస్కృతిక బంధం, ట్రెండ్ ఎపిక్ సెంటర్ మా తాజా అత్యాధునిక ఆవిష్కరణల విడుదలకు సరైన నేపధ్యంగా మారుతుందని శాంసంగ్ ఒక ప్రకటనలో తెలిపింది. గెలాక్సీ ఏఐ యొక్క శక్తిని కనుగొనడానికి సిద్ధం అవ్వండని, ఇప్పుడు తాజా గెలాక్సీ జెడ్ సిరీస్ మొత్తం గెలాక్సీ పర్యావరణ వ్యవస్థలోకి ఇది చొప్పించబడిందన్నారు. అంతర్జాతీయ ఆవిష్కరణ కోస ం శాంసంగ్ యొక్క ఆహ్వానానికి ముందు, దాని ముఖ్య కార్యనిర్వాహకుల్లో ఒకరు మాట్లాడుతూ శాంసంగ్ పూర్తిగా కొత్త మరియు ప్రత్యేకమైన ఏఐ అనుభవాన్ని అందించడానికి రాబోయే ఫోల్డబుల్ పరికరాల కోసం గెలాక్సీ ఏఐ అనుభవాన్ని ఆప్టిమైజ్ చేస్తుందన్నారు. మా ఫోల్డబుల్స్ శాంపంగ్ గెలాక్సీలో అత్యంత వైవిద్యమైన, సౌకర్యవంతమైన ఫారమ్ ఫ్యాక్టర్, గెలాక్సీ ఏఐతో కలిపినప్పుడు , ఈ రెండు పరిపూరకరమైన సాంకేతికతలు కలిసి పూర్తి సరికొత్త అవకాశాలను తెరుస్తాయని, ఈవిపి మరియు మొబైల్ ఆర్‌అండ్ డి హెడ్, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ వోన్-జూన్ చోయ్ తెలిపారు.

# వెలగపూడిని మర్యాదపూర్వకంగా కలిసిన డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు



విశాఖపట్నం, ప్రభాతవార్త

డా.విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఐ విజయబాబు నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి యజేశారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపక సంఘం తరుపున శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో డా.పి గోపాల్‌నాయుడు డా. పి ఉమామహేశ్వరరావు, డా. శామ్యేల్ దేవిడ్ రాజ్ డా.ఎం గోపి , డా.లక్ష్మణరావు, డా. అనురాధ, డా. అనురాధ, డా. శ్రీనివాస్ ప్రసాద్ పాల్గొన్నారు.

# సౌండ్ స్టైల్ అల్టిమేట్ ఫ్యూజన్ ప్రారంభించిన శామ్సంగ్

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినాయోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ భారతదేశంలో తమ మ్యూజిక్ ఫ్రేమ్‌ను ఆవిష్కరించింది వైర్‌లెస్ స్పీకర్ ఒక కళాఖండం వలె కనిపిస్తుంది. వైర్‌లెస్ మ్యూజిక్ స్ట్రీమింగ్ వంటి కొత్త ఫీచర్‌లతో కేవలం 23,990 వద్ద లభిస్తుంది. స్పీకర్ను పిక్చర్ ఫ్రేమ్ వలె శామ్సంగ్ మ్యూజిక్ ఫ్రేమ్ వినయోగదారులు వారి ఫోటోలను పెట్టుకునే గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. విలువైన జ్ఞాపకం లేదా కళాఖండం ఫ్రేమ్ ఈరోజు నుంచి సాంసంగ్ డాట్ ఇన్ అమెఓజాన్ డాట్ ఇన్ ఎంపిక చేసిన ఆఫ్‌లైన్ స్టోర్‌లలో అందుబాటులో ఉంటుంది ఆధునిక వనియోగదారులు కార్యాచరణ సౌందర్యాన్ని మిళితం చేయడమే కాకుండా దృశ్యమాన ఆకర్షణను కూడా జోడించే ఉత్పత్తులను ఎక్కువగా కోరుకుంటున్నారు. వారి లివింగడ్ రూమ్ వాతావరణాన్ని మెరుగుపరచడంతోపాటు వారి వ్యక్తిత్వాన్ని , శైలిని వ్యక్తీకరించే వస్తువుల అవసరం ఈ డ్రెండు ను ముందుకు తీసుకెళుతుతంది కొత్త మూజిక్ ఫ్రేమ్ అద్భుతమైన సాంకేతికతను కలిగి ఉండటంతో ఇది సినిమాటిక్ ఆడియో అనుభుతిని అందిస్తూనే దాని విలక్షణమైన సొగసైన డిజైన్‌తో పిక్చర్ ఫ్రేమ్ రూపంలో ఆడియోను అందిస్తుంది. అనిమోహన్‌దీప్ సింగ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , విజువల్ డిస్ప్లే బిజినెస్ శామ్‌సంగ్ ఇండియా అన్నారు.

# ఆనందపురం ఆసుపత్రిని ఆప్ గ్రేడ్ చేయాలి

**-మండల సమావేశంలో సభ్యుల డిమాండ్**



ఆనందపురం, జూన్ 27, ప్రభాతవార్త

ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఆప్ గ్రేడ్ చేయాలనేఇ పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక అధ్యక్షతన ఎంపీడీఓ అప్పలనాయుడు ఆధ్వర్యంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి నాయుడు పలువరు సభ్యులు మాట్లాడుతూ 30ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారని కానీ నేడు జనాభా మూడు రెట్లు పెరిగిందని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆప్ గ్రేడ్ చేసి అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తే మండలములో ఉన్న ప్రజలందరికీ నాణ్యమైన ఆరోగ్యసేవలు అందుతాయని స్థలం కూడా అందుబాటులో ఉందని చెప్పారు. దీనిపై తీర్మానం చేసి ప్రభుత్వానికివ నివేదించాలని కోరారు. అలాగే పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వహించిన భూ రీసర్వేలో చాలా పొరపాట్లు జరిగి భూవిస్తీర్ణాలు తప్పుగా నమోదయ్యాయని దీంతో చాలామంది రైతులకు నష్టం వాటిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం మరల సమగ్రంగా సర్వే చేయించి తప్పులను సరిదిద్ది కొత్త పాసపుస్తాకలను మంజూరు చేయాలని కోరారు. అలాగే గతంలో ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామలలో సిమెంట్ రోడ్లు కాలువలు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టారని కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆ నిధులను కేవలం భవనాల నిర్మాణానికి కేటాయించారన్నారు. గ్రామాలలో లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉందని అధికారులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ లు ఏర్పాటుచేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు ఈవోపీఆర్డి రామారావు వివిధ శాఖల అదికారులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# అధిక మన్నిక నాణ్యత కోసం కొత్త ఏ3 ప్రోని ఆవిష్కరించిన ఒప్పో

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

ఒప్పో ఏ 3 ప్రో నివిడుదల చేస్తున్నట్లు ఒప్పో ఇండియా ప్రకటించింది ఇది అన్నా రకాలుగా మెరు గైన పనితీరును చూపిస్తూ అద్భుతమైన ప్రీమియం డిజైనను కలిగి ఉంది కొత్త ఏ సిరిస్ స్టార్ ఫోన్ లో డ్రాప్ ఇంపాక్ట్ రెసిస్టెన్స్ కోసం డ్యామేజ్ ప్రూఫ్ ఆల్ రౌండ్ ఆర్మర్ బాడీ వాటర్ డస్ట్ రెసిస్టెన్స్, చేతులు తడిగా వున్నప్పుడు కూడా వినియోగించేందుకు స్ప్లాస్ టెక్నాలజీ ఉన్నాయి. ప్రమాదవశాత్తు పై నుంచి కిందపడితే మరింత ఎక్కువ రక్షణ ఒప్పో ఏ 3 ప్రో బాక్స్‌లో కొత్తగా రూపొందించిన యాంటీ డ్రాప్ షీల్డ్ కేస్‌తో వస్తుంది ఇది క్యాజువల్ గేమింగ్‌కు అనువైనదిగా చేస్తుంది. అద్భుతమైన స్పష్టత ఫ్లూయిడ్ మోషన్‌తో గేమ్‌లకు ప్రాణం పోసే లీనమయ్యే దృశ్య అనుభవాన్ని ఇది అందిస్తుంది. ఫోన్ లౌడ్‌స్పీకర్ వాల్యూమ్ 300శాతం వరకు పెంచే అల్ట్రా వాల్యూమ్ మోడ్‌తో ధ్వనించే వాతావరణంలో 50ఎంపి ఏ ఐ సెల్ఫీ కెమెరాకు ధన్యవాదాలు అలాగే ఒప్పో ఏ 3 ప్రో లో స్పష్టమైన స్ఫుటమైన ఫోటో వీడియో కంటెంట్ కొన్ని ట్యాప్‌లతోనే లభిస్తుంది. ధర లభ్యత నూతన మూన్‌లైట్ పర్పుల్ స్టారీ బ్లాక్ రంగులలో అందుబాటులో ఉంది మెయిన్‌లైన్ రిటైల్ అవుట్‌లెట్‌లలో 256జిబి వేరియంట్‌కు రూ. 19,999 లభిస్తుంది

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జూన్ 27, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బి.ఆర్.అంబేద్కర్‌ను కలెక్టరేట్‌లో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, ఎల్ .కోట మాజీ జడ్పీటీసీ కె.ఈశ్వరరావు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలేరియా వారోత్సవాలు

కొత్తవలస, జూన్ 27, ప్రభాతవార్త



ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సీతల్ వర్మ ఆదేశానుసారం గురువారం దేవేదర్‌హైస్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు భాగంగా అవగాహన కార్యక్రమం జరిగింది. వర్షాకాలంలో సీజనల్‌గా వచ్చే మలేరియా డెంగూ, డయేరియా వ్యాధులపై అవగాహన కలిగించడం జరిగింది. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమలు వ్యాప్తి అరికట్టాలని ప్రతి శుక్రవారాలను డ్రై డే పాటించాలని ఇంటిలోనా, ఇంటి చుట్టు పక్కల నీటి నిల్వలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలు వాడాలని, కాచి వడ్పోసిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత, ఉపాధ్యాయులు హెల్త్ సూపర్‌వైజర్ సూరి దేముడు, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనశుద్ధి దిగుబడులకు మూలం

గరుగుబిల్లి, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని చిలకాం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా చేస్తున్న 30 మంది రైతులతో సామూహిక విత్తనశుద్ధి బీజామృతంతో చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెంచడానికి ఏకైక మార్గం బీజామృతంతో విత్తనశుద్ధి చేయడాన్నారు, వరి, రాగులు, అట, కూరగాయలు, పప్పుదినుసులు మొదలగునవి విత్తనం నుంచి గాని ,గాలి నుంచి గాని, భూమి నుంచి గాని సంక్రమించే పురుగులు, తెగుళ్ళు నుంచి రక్షణ పొంది, పైరు ఏపుగా పెరిగి పురుగులు, తెగుళ్ళను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటుందని రీజనల్ పరిధిలోని అన్ని జిల్లాలలో ఈ విధమైన కార్యక్రమాలు చేయడానికి కార్యాచరణ సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. రైతుభరోసా కేంద్రంలోని సేవలను రైతులందరూ సద్వినియోగం సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని ప్రకృతిని వినాశ పరచే ఏ విధమైన రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడకుండా సహజ సిద్ధంగా లభించే వనరులను ఉపయోగపడుతుందన్నారు. రాబోయే తరానికి దిక్సూచిగా నిలవాలని దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు, ప్రకృతి వ్యవసాయం అమలు చేస్తున్న విధి,విదానాలు పరిశీలించడం జరుగుతుందని ప్రకృతి ఒక్కరూ ఆర్థిక స్వలంబన సాధించే దిశగా ఖర్చులు తగ్గించుకుని ఆరోగ్యాలను కాపాడుకుంటూ సమాజానికి ఉపయోగపడే విధంగా పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ టెక్నిక్ అధికారి జి.హేమసుందర్, స్టేట్ రీసోర్స్ పర్సన్ పి.దేవుళ్ల, ఎస్.ఎమ్.ఎ.జి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తరహా పరిశ్రమల మంత్రిని కలిసిన ఫెర్రోఅల్లాయిన్ యాజమాన్యం

గరివిడి, జూన్ 27, ప్రభాతవార్త



గర్భాం ఆంధ్రా ఫెర్రోఅల్లాయిస్ యాజమాన్యం రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమలు, ఎన్నారై సెర్ప్‌శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ని కలిసి మూతపడిన పరిశ్రమ తెరిపించేందుకు సహకరించాలని కోరింది. పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ బాబు ఖండేల్ వాల్, జనరల్ మేనేజర్ సంబాన శ్రీనివాసరావు మంత్రిని కలిసి పరిశ్రమ తెరిచేందుకు ప్రభుత్వం తరపున సహాయ సహకారం అందివ్వాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. తొలుత మంత్రి శ్రీనివాస్‌కు ఎం.డి ఖండేల్‌వాల్ పుష్పగుచ్ఛం అందించారు.దుశ్శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## వరిసాగు మెళకువలు సమీక్ష

బాడంగి, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని రేజేర్ రైతుభరోసా కేంద్రంలో గురువారం మండల వ్యవసాయాధికారి కె.శిరీష్ రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వరిసాగుపై కొన్ని మెళకువలను తెలిపారు. వరి నేరుగా ఎద పద్దతిలో సాగు చేసేవ ఆరు కలుపు మీద దృష్టి పెట్టాలన్నారు. ఎద జల్లిన 48 గంటలోపు, ప్రిటిలా క్లోర్, సిప్నర్ అనే మందును ఎకరానికి 600 నుంచి 800 మిల్లీమీటర్లు 200 లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేయాలన్నారు. పదును బాగా ఉండేలా చూసుకుని వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విత్తనషాపును తనిఖీ చేసిన వ్యవసాయాధికారులు

గజపతినగరం, జూన్ 27, ప్రభాతవార్త



గజపతినగరంలోని సత్య సాయి ట్రేడర్స్ విత్తనాల షాపును వ్యవసాయ శాఖాధికారులు గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు మహారాజన్ షాపులోని నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను ఇవ్వాలని ఆదేశించారు. దీనిలో భాగంగా దుకాణంలోని విత్తన నమూనాలను సేకరించి విత్తన పరీక్ష కేంద్రానికి పంపించాలని గజపతినగరం మండల వ్యవసాయాధికారిణి ధనలక్ష్మిని ఆదేశించారు. విత్తనాల రేట్లను వివరాలను బయట బోర్డులో పెట్టాలని సూచించారు. రైతులు విధిగా మొలక శాతం కట్టిన తర్వాతే నారు పోసుకోవాలని, విత్తనానికి విత్తన శుద్ధి మందు కలిపి నారు పోసుకోవాలని ఆయన సూచించారు. కార్బండిజమ్ 1 గ్రాము ఒక కేజి విత్తనానికి కలిపి 24 గంటలు ఉంచి నారుపోసుకోవాలని ఆయన సూచించారు.

## బహిరంగ వేలంలో వాహనాలు సొంతం

సాలూరు, జూన్ 27, ప్రభాతవార్త



సాలూరు పట్టణ స్పెషల్ ఇన్ఫోర్మెంట్ బ్యూరో స్టేషన్ వద్ద మన్యం జిల్లా ఏఈఎస్ జీవన్ కుమార్ సమక్షంలో ఎస్ఈబి సిఐ ఎం.వెంకటరావు ఆధ్వర్యంలో పలు నాటుసారా కేసులలో సీజ్ చేసిన వాహనాలను బహిరంగ వేలం నిర్వహించారు. గురువారం ఉదయం ఈ వేంలో 17 ద్విచక్ర వాహనాలు, మారుతి 800 ఒక కారును పట్టణానికి చెందిన వ్యక్తులు సొంతం చేసుకున్నారు. ఈ వేలం పాటలో వాహనాలను పొందిన వారి వద్ద నుంచి అధార్‌కార్డు, ఇఎండి అమౌంట్ అలాగే జిఎస్‌టి కట్టించుకుని వాహనాలను వారికి అందిస్తామని సిఐ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఎస్.ఐ జె.సంధ్యారాణి ఇంకా స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలతో మెట్ట పంటలకు కళ

మక్కువ, జూన్ 27, ప్రభాతవార్త



నిన్న మొన్నటి వరకు వేసవి వడగాల్పులకు మెట్ట పంటలు తన రూపం కోల్పోయాయి. గత వారం రోజుల నుంచి వర్షపు జల్లులు పడుతూ ఉండటంతో మెట్ట పంట అయిన అరటి, కంద తోటలు ఉపిరి అందుకుని కళకళలాడతున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. మండలంలోని ఈ సంవత్సరం కంద, అరటి పంటలు ఎక్కువగా సాగు చేసేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. గత ఏడాది అంటే పంటకు మంచి ధరలు రాకపోయినప్పటికీ మిగతా పంటల కన్నా కొంతలో కొంత అరటి సాగు మేలని రైతులు ఎక్కువగా ఈ పంటపై దృష్టి సారించారు. అదేవిధంగా కొందరికి కందపంట కూడా మంచి దిగుబడులు ధరలు దక్కాయి. దీంతో రైతులు ఈ పంటను వేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

## విద్య, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

రామభద్రపురం, జూన్ 27, ప్రభాతవార్త



గత ఐదు సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండలంలోని నాయుడువలస పాఠశాలను సందర్శించి విద్య పాఠశాల, ఉపాధ్యాయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఎమ్మెల్సీ రఘువర్మ మాట్లాడుతూ ప్రాథమిక విద్యను నాశనం చేసిన 117 జివోను రద్దు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 2018 నుంచి పేరుకుపోయిన డిఎ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిఆ గౌరవాధ్యక్షుడు జోగినాయుడు, పాఠశాల హెచ్.ఎం నాగభూషణం, రెడ్డి వేణు, శేఖర్, శివున్నాయుడు, బొప్పి రవి, కృష్ణంనాయుడులు ఉన్నారు.

## గిరిజన గ్రామాలకు ఫీడర్ అంబులెన్స్‌లు

పార్వతీపురం, జూన్ 27, ప్రభాతవార్త



గిరిజన గ్రామాలకు పీడర అంబులెన్స్‌లు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా అధికారులతో సమీక్షించిన ఆమె విలేకర్లతో మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి పథకంలో నడపాలన్నారు. త్వరలో ఐటిడిఎ పాలక మండలి సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. పాలన ప్రజల వద్దకు వెళ్ళాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండరాదన్నారు. రైతులు అడిగిన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులపై దృష్టి సారించాలని వాటికి చెక్ పెట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. చివరి భూముల వరకు నీరు అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. తోటపల్లి నీటిని జులై 1 వ తేదీ విడుదలకు ప్రయత్నిస్తున్నామన్నారు. డోలి పరిస్థితి ఎక్కడా ఉండకుండా చర్యలు చేపట్టాలని ఇందుకు అవసరమగు రహదారులపై కూడా దృష్టి సారించామన్నారు. మందులు వైద్యం అందక మరణించే పరిస్థితి ఉండరాదని ఆమె స్పష్టం చేశారు. రిఫరల్ ఉండరాదని మంత్రి అన్నారు. గిరిజన గ్రామాలకు పీడర్ అంబులెన్స్‌లు నడపనున్నట్లు తెలిపారు. గిరి గోరు ముద్ద తిరిగి ప్రారంభం చేయుటకు యోచిస్తున్నామని చెప్పారు. ట్రాఫిక్ సిగ్నిల్ వద్ద చిన్నారులను పెట్టి పెట్టి యోడించడం జరుగుతోందని దానిని నివారించాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, పాలకొండ శాసన సభ్యుఉ నిమ్మక జయకృష్ణ, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, జాయింట్ కలెక్టర ఎస్.ఎస్ శోభిక ఇన్‌చార్జి రెవెన్యూ అధికారి కె.కేశవనాయుడు,ఎస్టీసి ఆర్.వి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

## పాము కాటుకు మహిళ మృతి

గుర్ల, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని గుజ్జింగివలస గ్రామంలో పాముకాటుతో అట్టాడ లక్ష్మి (58) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంఉది. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో రోడ్డు పక్కన చిన్న పాన్‌షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తుంది. రోజులాగే పాన్‌షాప్ బుధవారం ఉదయం తెరచి సామన్లు తీస్తుండగా గుర్తు తెలియని విష సర్పం షాపుపై నుంచి ఆమె ఎడమ చేతి మీద కాటు వేసింది. విషయం తెలుసుకున్న ఆమె వైద్య పరీక్షలు నిమిత్తం గుర్ల ప్రభుత్వాసుపత్రికి వెళ్ళింది. అక్కడ నుంచి మెరుగైన వైద్యం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతురాలు కుమారుడు తెలిపారు. ఈ మేరకు కుమారుడు అప్పలనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్ల పోలీసులు కేసు నమోద చేసి దర్యాప్తు చేశారు. ఈ సంఘటన జరగడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. కుమారుడు బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

## ఘనంగా హెలెన్ కిల్లర్ జయంతి

బాడంగి, జూన్ 27, ప్రభాతవార్త



హెలెంకిల్లర్ పుట్టుకతో అంధురాలైన ప్పటికీ వినికిడి శక్తి లేనప్పటికీ ప్రపంచంలో మొట్టమొదటి అంగవైకల్య పట్టభద్రునిగా అత్యున్నత శిఖరాలను అదిరోహించిన దివ్యాంగుల ఆశాజ్యోతి హెలెన్ కిల్లర్ అని ప్రధానోపాధ్యాయుడు ఎం.డి. సత్యనారాయణ అన్నారు. స్థానిక హైస్కూల్లో ఆమె 144వ జయంతి వేడుకలు గురువారం జరిగాయి. ఆమె జీవితం నేటి దివ్యాంగ విద్యార్థులకు ఆదర్శమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, రమేష్, తదిరుపతిరావు, సత్యనారాయణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అదితిను కలిసిన ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, జూన్ 27, ప్రభాతవార్త



విజయనగరం అశోక్‌బంగ్లాలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజును ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి గురువారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్, ఎల్.కోట మండల మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపిపి కొల్లి రమణమూర్తి, వేపాడ మండల పార్టీ ప్రదాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, కొత్తవలస మండల మాజీ జడ్పీటీసీ కోళ్ళ శ్రీను, క్లస్టర్ ఇన్‌చార్జి వెంకట రత్నాజీ, విశాఖ పార్లమెంటు వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరాష్, పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టండి..

గజపతినగరం, జూన్ 27, ప్రభాతవార్త



ప్రస్తుత వర్షకాలం దృష్ట్యా గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలని మరుపలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరుపల్లి పరిధిలో గల సచివాలయాల సిహెచ్‌ఒలు, ఎఎన్ఎంలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో డయేరియా వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎందుకు అవసరమైన మందుస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఇందుకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైద్యులు డాక్టర్ సుష్మ, డాక్టర్ పుష్పాంజలి, డాక్టర్ అనూజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందార్లపై అట్రాసిటీ కేసు నమోదు

గరుగుబిల్లి, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని శివ్వాంలో దళితులపై దాడి చేసిన పెత్తందార్లుపై ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లో 14 మందికి సుమారు 25 ఎకరాల భూమి పట్టాలు ఇచ్చారని వాటిపై వత్తనాలు పోసి సాగు చేస్తుంటే ఈ రోజు పెత్తందార్లు కత్తులు, కర్రలు, ఇతర మారణ ఆయుధాలతో దాడి చేశారన్నారు. పెత్తందారులైన 15 మందితో భూమిని దురాక్రమణ చేయడానికి చూశారని దళితులు అడ్డుకోవడానికి వారిపై దాడి చేశారన్నారు. కులంపేరుతో దూషించారని గంగునాయుడు అన్నారు. పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశామని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతుందన్నారు.

## వైఎస్సార్‌సీపీ అక్రమ కట్టడాలను పరిశీలించిన ఎమ్మెల్యే

విజయనగరం, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లా కేంద్రంలో మహరాజుపేట ప్రాంతంలో అక్రమంగా నిర్మిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం భవనాన్ని గురువారం ఎమ్మెల్యే పూసపాటి అదితిగజపతిరాజు, జనసేన, బిజెపి పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదితిగజపతిరాజు మాట్లాడుతూ వైసిపి పార్టీ కార్యాలయాన్ని అక్రమంగా నిర్మించారని, వైకాపా అధికారంలో ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విధంగా చేశారన్నారు. వైసిపి అంటేనే భూ అక్రమణలు, భూ దందాలు అక్రమ కట్టడాలకు ప్రతిరూపమని, అందులో వారు నెంబర్‌వన్ అని విమర్శించారు. వైసిపి నాయకులు వారు చేయలేని పనులకు కూడా ద్విశతక శంకుస్థాపన అని కొబ్బరికాయలు కొడుతూ షో వర్క్ చేసేవారని, ఒక చిన్న బల్బు మార్చిన పెద్ద కొబ్బరికాయ కొట్టి హడావుడి చేసి వైపిపి వారు, ఇంత సీక్రెట్‌గా ఎవరికి తెలియకుండా ఈ పార్టీ కార్యాలయం నిర్మాణం చేస్తున్నారని ప్రజలు అనుమానం వ్యక్తం చేశారన్నారు. వైసీపీ పార్టీ కార్యాలయం అక్రమంగా నిర్మిస్తున్నారని, ఇటువంటి ప్రజా వ్యతిరేక పనులను ప్రజలు ఎల్లప్పుడూ గమనిస్తారన్నారు. అందుకే ఇటీవల జరిగిన ఎన్నికలలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఇదే విధంగా అక్రమంగా పార్టీ కార్యాలయాలను నిర్మిస్తుందని, అటువంటి అక్రమాలను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన సక్రమంగా చట్ట ప్రకారం జరుగుతాయన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## మొదటి రోజే పెన్షన్ పంపిణీ పూర్తి జరిగేలా చూడాలి..

విజయనగరం, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎంపిడిఒలకు సూచించారు. పింఛన్ల పంపిణీ 1వ తేదీన పూర్తి చేయాలని ఎక్కడైనా మిగిలి ఉంటే 2వ తేదీ నాటికి శతశాతం పంపినీ జరిగేలా చూడాలన్నారు. గురువారం పింఛన్ల పంపిణీపై ఎంపిడిఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాచరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ కేవలం ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే చేయాలని తాత్కాలిక ఉద్యోఉలు పాల్గొనరాదని స్పష్టం చేశారు. ఇందుకోసం వెంటనే క్లస్టర్ వారీగా సిబ్బంది మ్యాపింగ్ జరగాలని, 50 నుంచి 60 మంది ఒక క్లస్టర్‌లో చేర్చాలని, ఆ వివరాలను శుక్రవారం ఉదం అందించాలని ఆదేశించారు. శనివారమే పింఛన్ల నగదును బ్యాంకుల నుంచి డ్రా చేయాలని, అవసరమైతే పోలీసు వారి సహకారాన్ని తీసుకోవాలని తెలిపారు. నగదు డ్రా చేయడానికి పంచాతీ సెక్రటరీతో పాటు వెల్ఫేర్ అసిస్టెంట్ కూడా వెళ్ళాలన్నారు. బయోమెట్రిక్ యంత్రాలను ఒకసారి తనిఖీ చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పాత పింఛన్ పుస్తకాలను వినియోగించవద్దని, పింఛన్ అందజేసిన తరువాత అక్నాలెజ్మెంట్ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో జులై1న రెండు లక్షల 81 వేల 713 మందికి 186.89 కోట్ల రూపాయల పింఛన్ పంపిణీ చేయనున్నారని సజావుగా జరిగేలా చూసే బాధ్యత ఎంపిడిఒలదేనని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ అనిత, డిఆర్‌డిఎ పి.డి కల్యాణ్‌చక్రవర్తి డిపిఒ శ్రీధర్ రాజు, జిఎస్‌డబ్ల్యు అధికారి నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ షాప్స్‌ని తనిఖీ చేసిన ఏడిఎ

లక్కవరపుకోట, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని పలు ఎరువులు దుకాణాలను కొత్తవలస క్లస్టర్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్.విజ తనిఖీ చేశారు. ఎల్.కె.ఎస్.పురంలోని ఓం ఫెర్టిలైజర్స్ షాప్‌ని రికార్డ్స్‌ని దవిత్తనాల మూల బరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని అధిక ధరలకు విత్తనాలు ఎరువులు అమ్మితే చర్యలు తీసుకుంటామని దుకాణ యజమానులకు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే దుకాణ లైసెన్స్‌లు రద్దు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎల్.కోట మండల వ్యవసాయాధికారి స్వాఇ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి రేషన్ పంపిణీ చేయాలి...

కురుపాం, జూన్ 27, ప్రభాతవార్త



గిరిజన గ్రామాల్లో ఇంటింటికి రేషన్ ఎండియు వాహనం ద్వారా పంపిణీ చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోలక అవినాష్, సహయ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, కోశాధికారి ఎం.రమణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన కురుపాంలో గల రావాడ జంక్షన్ వద్ద విలేకర్లతో వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో 962 రేషన్ డిపోలు ఉండగా గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రేషన్‌డిపోల వద్ద బియ్యం పంపిణీ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామనటం సమంజసం కాదని ఎందుకంటే ఒక రేషన్ డిపో పరిధిలో సుమారు 2,3 పంచాయతీలు 20 నుంచి 30 గ్రామాలు ఉండటంతో వారందరూ కూడా ఐదు నుంచి పది కిలోమీటర్ల దూరం రేషన్ డిపో వద్దకు వచ్చి గంటల తరబడి రోజంతా వేచి ఉండి రేషన్ తీసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని దీనివల్ల అనేక రకమైనటువంటి వ్యక్తిగత, కొండపోడు, వ్యవసాయ పనులకు ఆటంకం కలిగి ఆర్థికంగా గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి వస్తుందని కాబట్టి గిరిజన ప్రాంతంలో ఎండియు వాహనం ద్వారా రేషన్ బియ్యం ఇంటింటికి పంపిణీ చేయాలని అలాగే నిత్యావసర సరుకులు కూడా అందజేసేలా ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకోవాలని గిరిజన సంఘం తరపున కోరుతున్నామని అన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
చిన్న వీధి బ్రాంచ్, విజయనగరం - 535002.

సంక్షిప్త డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

1 I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీమతి బొద్దన వెంకటలక్ష్మి, 4-44, ప్రశాంతి నగర్, దాసన్నపేట, విజయనగరం - 535001.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: టెర్మ్‌లోన్ (బరోడా హోమ్‌లోన్) అకౌంట్ నెం.75680600004769
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.04-05-2024 నాటికి రూ.4,18,545/- + జమకూడని వడ్డీ రూ.11,174.77 పై + తేది.05.05.2024 నుండి వర్తించని వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది: 21-05-2024. ఎన్‌పిఎ తేది: 04-05-2024.
V) ఆస్తి వివరములు: షెడ్యూలు-ఎ: విజయనగరం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, నెలిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, UA లోని మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో, నెలిమర్ల నగర పంచాయితీ, ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర మరియు సమీప డి.నెం.1-1, నెలిమర్ల సర్వే నెం.335-4 లోని మొత్తం ఎ.36.54 సెంట్ల విస్తీర్ణం గల భూమి.
షెడ్యూలు-బి : విజయనగరం, నెల్లిమర్ల PMAY(U) - వైఎస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.335-4 లోని 441.62 చ॥గ॥ల మొత్తం బ్లాక్ ఏరియాలోని 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి దీనిలో బిల్డింగ్ ఏరియా / నిర్మాణం 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥ల విస్తీర్ణంలోని మూడవ అంతస్తు నందు 430 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల బ్లాక్ నెం.సి29 లోని ఒక ఫ్లాట్ నెం.టి-7. బ్లాక్ (సి29 బ్లాక్) హద్దులు: ఉత్తరం : సెట్ బ్యాక్ & బఫర్ జోన్, దక్షిణం : సెట్‌బ్యాక్ & 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు: సెట్ బ్యాక్ & బ్లాక్ నెం.సి 30, పడమర : సెట్ బ్యాక్ & బ్లాక్ నెం.బి 6. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి-7 హద్దులు : ఉత్తరం: ఓపెన్ స్పేస్ & ఫ్లాట్ నెం.టి6, దక్షిణం : ఫ్లాట్ నెం.టి8, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర : వరండా & ఫ్లాట్ నెం.టి2.

2 I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీమతి యనమదల మహాలక్ష్మి, భర్త : భాస్కర సంతోష్ కుమార్, ఇ.నెం.8-30-46/ఎ, సాయి నగర్, తోటపాలెం, విజయనగరం.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: టెర్మ్‌లోన్ (బరోడా హోమ్‌లోన్) అకౌంట్ నెం.75680600004843
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.04-05-2024 నాటికి రూ.4,19,331/- + జమకూడని వడ్డీ రూ.9,380/- + తేది.05.05.2024 నుండి వర్తించని వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది: 21-05-2024. ఎన్‌పిఎ తేది: 04-05-2024.
V) ఆస్తి వివరములు: షెడ్యూలు-ఎ: విజయనగరం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, నెలిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, UA లోని మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో, నెలిమర్ల నగర పంచాయితీ, ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర మరియు సమీప డి.నెం.1-1, నెలిమర్ల సర్వే నెం.335-4 లోని మొత్తం ఎ.36.54 సెంట్ల విస్తీర్ణం గల భూమి.
షెడ్యూలు-బి : విజయనగరం, నెల్లిమర్ల PMAY(U) - వైఎస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.335-4 లోని 441.62 చ॥గ॥ల మొత్తం బ్లాక్ ఏరియాలోని 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి దీనిలో బిల్డింగ్ ఏరియా / నిర్మాణం 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥ల విస్తీర్ణంలోని మూడవ అంతస్తు నందు 430 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల బ్లాక్ నెం.సి29 లోని ఒక ఫ్లాట్ నెం.టి-3. బ్లాక్ (సి29 బ్లాక్) హద్దులు: ఉత్తరం : సెట్ బ్యాక్ & బఫర్ జోన్, దక్షిణం : సెట్‌బ్యాక్ & 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు: సెట్ బ్యాక్ & బ్లాక్ నెం.సి 30, పడమర : సెట్ బ్యాక్ & బ్లాక్ నెం.బి 6. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి-3 హద్దులు : ఉత్తరం: ఫ్లాట్ నెం.టి 4, దక్షిణం : మెట్లు, తూర్పు: వరండా & ఫ్లాట్ నెం.టి 6, పడమర : ఓపెన్ టు స్కై.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు/హామీదార్లు బ్యాంక్ ఆఫ్ బరోడా, చిన్న వీధి బ్రాంచ్, విజయనగరం వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/ సదరు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/హామీదారు సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఇప్పటి నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 27-06-2024
ప్రదేశం : విజయనగరం

అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## కార్మికుల సంక్షేమానికి ఎపిటోరియా ఫార్మా కట్టుబడి ఉంది..

### సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్పొరేట్ హెచ్ఆర్ యుఎన్‌బి రాజు

రణస్థలం, జూన్ 27, ప్రభాతవార్త



కార్మికుల సంక్షేమానికి పైడిభీమవరం ఎపిటోరియా ఫార్మా కట్టుబడి ఉందని సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్పొరేట్ హెచ్ఆర్ యుఎన్‌బి రాజు అన్నారు. గురువారం ఫార్మా కాంట్రాక్టు అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులంతా క్రమశిక్షణతో పని చేస్తూ ఎపిటొరియా ఫార్మా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎపిటోరియా ఫార్మాలో పని చేస్తున్న కార్మికులకు గతంలో పెంచిన జీతభత్యాలు, ఇతర రాయితీలు పెంపుదల కాలపరిమితి ఈఏడాది మార్చి 21తో ముగియడంతో ఈ విషయాన్ని కాంట్రాక్టు అసోసియేషన్ కార్మికుల స్థితిగతులు మరియు ఇతర విషయాలను పరిగణంలోకి తీసుకొని రాబోవు మూడు సంవత్సరాల వరకు అమలులో ఉండే విధంగా జీతభత్యాలు మరియు ఇతర సౌకర్యాలు పెంచవలసినదిగా యాజమా న్యాన్ని కోరింది. కార్మికులు క్రమశిక్షణతో పని చేస్తున్న విషయాన్ని కాంట్రాక్టు అసోసియేషన్ యాజమాన్యా నికి వివరించింది. ఈ విషయంపై కాంట్రాక్టు అసోసియేషన్ సభ్యులు మరియు యాజమాన్యం సుదీర్ఘ చర్చలు జరిపి కార్మికుల సీనియారిటీ ఆధారంగా వారికి జీతభత్యాలు, ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిం ది. ఈ ఒప్పందం మూడేళ్లు కొనసాగుతుందని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ కమ లాకర్‌రెడ్డి, పలువురు పరిశ్రమ ప్రతినిధులు, కాంట్రాక్టు అసోసియేషన్ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆ పత్రికకు సామాజిక స్పృహ లేదు : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, జూన్ 27, ప్రభాతవార్త



నియోజకవర్గంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో నాపై నమ్మకంతో నన్ను శాసనసభ్యుని అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించడం వలన ఓర్వలేని వైఎస్సార్‌సీపీ పత్రిక నాపై తప్పుడు రాతలు రాస్తుందని అందులో ఎటువంటి నిజం లేదని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. గురువారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆపత్రిక రాసిన కథనాలను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్రికకు సామాజిక స్పృహ లేదని ఆయన దుయ్యబట్టారు. తన కుటుంబం కూడా సామాజిక స్పృహతో నియోజకవర్గంలో ఎన్నో సేవాల కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అటువంటి తనపై ఆపత్రిక లేనిపోని కథనాలు ప్రచురిస్తుందని వాటిలో ఎలాంటి నిజం లేదన్నారు. యుబి పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమం దృష్ట్యా తాను ఎన్నో పోరాటాలు చేశానని అటువంటి నాపై ఆపత్రిక తప్పుడు కథనాలు రాస్తుందన్నారు. యుబి పరిశ్రమతో పాటు అందులో పని చేస్తున్న కార్మికులు బాగుండాలన్నదే తన ఆకాంక్ష అని అన్నారు. గతంలో వలే వైఎస్సార్‌సీపీ నాయకుల అక్రమ వసూళ్లు బెదిరింపులకు యాజమాన్యం అంగీకరించనందున నాపై బురద జల్లే ప్రయత్నంగా వారి సొంత పత్రికలో నాపై రోత ఆరోపణలను చేసేలా ఈనెల 21,26న రాయించారని ఆరాతల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన ఖండించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముందు నుండి ఎచ్చెర్ల అభ్యర్థిగా నన్ను ప్రకటించిన నాటి నుండి నా రాజకీయ భవిష్యత్‌ను దెబ్బతీసే ఉద్దేశ్యముతో వైఎస్సార్‌సీపీ పత్రికగా రోత రాతలు నాపై ఈఏడాది ఏప్రిల్ 3న ప్రచురించిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుల దందాలను బయట పెడతానని వాటి కథనాలను ప్రచురించే దమ్ము ఆపత్రికకు ఉందాని ఆయన సవాల్ విసిరారు. నాపై లేనిపోని రాతలు రాస్తున్న ఆపత్రికపై న్యాయ పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ ఇజ్జాడ శ్రీనివాసరావు, లుకలాపు అప్పలనాయుడు, రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల తెదేపా మండల అధ్యక్షులు లంక శ్యామలరావు, ముప్పిడి సురేష్, బెండి మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, లంక నారాయణ రావు, రాజాపంతుల ప్రకాశరావు, వెలిచేటి సురేష్, కొమర లక్ష్మణరావు, టొంపల అప్పలరాజు, పాల్గొన్నారు.

## రాణీ మార్గమే రాజమార్గం : జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, జూన్ 27, ప్రభాతవార్త



కక్షిదారులు కేసులు రాజీ పడడం వల్ల సమయం, ఆదాయం దుర్వినియోగం కాకుండా ఉంటాయని, అలాగే తక్షణమే న్యాయం జరుగుతుందని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. గురువారం కోర్టు ఆవరణలో ముందస్తు లోక్‌అదాలత్‌ను ఆమె నిర్వహించారు. రాజీ పడదగ్గ పార్టీలను పిలిపించి వారితో చర్చలు జరిపించి లోక్‌అదాలత్ యొక్క ఉపయోగాలు వివరించి రాజీయే రాజమార్గం అనే విషయాన్ని వాళ్లకు తెలియజేసి కేసులను రాజీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, కార్యదర్శి తిరుమలరావు, సీనియర్ న్యాయవాదులు బి.ధర్మారావు, ఎస్.అప్పలనాయుడు, వి.అప్పలనాయుడు, బి.జీవన్, సిహెచ్.వెంకటరావు, ఎస్.శ్రీనివాస్, శ్రీధర్‌రాజు, పల్లివాసుదేవరావు, ఏజీపీ ఎస్.తిరుపతి, ఏపీపీ డి.హరిప్రియ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ద్విగళ శతావధానం

కోటబొమ్మాళి, జూన్ 27, ప్రభాతవార్త



స్థానిక కళింగ వైశ్య కళ్యాణ మండపంలో బోయిన శారదా గోవిందరాజులు సౌజన్యం తో గురువారం ద్విగళ శతావధానం, అష్టావధానం కార్యక్రమంను కళింగకోమటి రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విగళ శతావధానం, అష్టావధానం కార్యక్రమం నేటి నుంచి 30వ తేదీ వరకు బ్రహ్మశ్రీ దూళిపాళ మహదేవహని సంచాలకత్వంలో అవధానులు బ్రహ్మశ్రీ సుసరాపు చంద్రశేఖరశర్మ, రంప సాయికుమార్, మండపాక మహేశ్వరి ఆధ్వర్యంలో జరుగుతుందని, సభాధ్యక్షులుగా బ్రహ్మశ్రీ బంకుపల్లి రమేష్ శర్మ వ్యవహరిస్తున్నారని ఈ కార్యక్రమానికి పలువురు పండితులు పాల్గొంటున్నారని తెలిపారు.

## టెన్త్ మెరిట్ విద్యార్థులకు అవార్డులు

సంతబొమ్మాళి, జూన్ 27, ప్రభాతవార్త



సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో మెరిట్ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అవార్డులు గురువారం అందించారు. 2022-23 విద్యా సంవత్సరంలో పాఠశాల టాపర్స్‌గా నిలిచిన సూరిశెట్టి ఉషశ్రీకి 4వేల రూపాయలు అందించగా రెండో స్థానంలో నిలిచిన దూబ రోజా, ముద్దాడ సాయిలకు చెరో 3వేల రూపాయలు చొప్పున అందించారు. ఏటా ఈ పాఠశాలలో టెన్త్ టాపర్స్‌కు ఇదే గ్రామానికి చెందిన డాక్టర్ డబ్బీరు వెంకటరత్నం 10వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా అందిస్తున్నారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కామరాజు విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో నగదు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సాయం

కంచిలి, జూన్ 27, ప్రభాతవార్త



పాత అంపురం గ్రామానికి చెందిన నారాయణ అనే వ్యక్తి ఇటీవల షుగర్ వ్యాధితో మరణించారు. నారాయణ కుటుంబం ఆర్థిక పరిస్థితి దీనస్థితిలో ఉండడంతో పద్మతుల గ్రామస్తులు 28000, ఎన్ఎంపురం గ్రామస్తులు 14,500 రూపాయలు, కొత్తఅంపురం, ఎన్ఎంపురం కాలనీ వాసులు 20430 వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, ఏదూరు పాపయ్య, పిల్లి గజేంద్ర, పోలయ్య, తమరాల వెంకటరమణ, పద్మతుల గ్రామస్తులు పాల్గొన్నారు.



**స్థానిక జలుమూరు ప్రభుత్వ బాలిక పాఠశాలలో గురువారం విద్యార్థినిలకు పుస్తకాలతో పాటు వివిధ రకాల చదువుకు సంబంధించిన వస్తు సామాగ్రిని జలుమూరు జెడ్పీటీసీ మండ విజయశాంతి రాంబాబు అందజేశారు. ఎంఈఓ బి.మాధవరావు, ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి వేణుగోపాలరావు సిబ్బంది పాల్గొన్నారు. (ప్రభాతవార్త-జలుమూరు )**

## ప్రజలు మంచిని ఎంచుకున్నారు : మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు


బూర్జ జూన్ 27, ప్రభాతవార్త



రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలంలో దుర్భరమైన జీవితాన్ని అనుభవించిన ప్రజలు భవిష్యత్తులో మంచిని ఎన్నుకున్నారని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు అన్నారు. గురువారం పాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అందజేసిన పుస్తకాలు, యూనిఫాంలు, బెల్టులు, షూలు వంటి కిట్లును ఆయన చేతుల మీదుగా అందిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని రైతులు, యువతీ యువకులు విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు నిరుపేదలు వంటి అన్ని రంగాల వారి జీవితాలు బాగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జపురం రామారావు, టీడీపీ మండల అధ్యక్షుడు వావిలపల్లి రాంజీ, ప్రధానోపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు హనుమంతు గోపి, జల్లు పోలినాయుడు, కొత్తకోట శ్రీధర్, నారాయణరావు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులకు ఇకెవైసి తప్పనిసరి

ఇచ్ఛాపురం, జూన్ 27, ప్రభాతవార్త



గ్యాస్ వినియోగదారులకు ఇకెవైసీ తప్పనిసరి అని స్థానిక వెంకట సిద్ధ భైరవి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి వజ్రపు వెంకటేష్ చెప్పారు. ఎల్‌పిజి సిలెండర్లు వాడుతున్న వారందరు బయోమెట్రిక్ లేదా ఐరిస్ ద్వారా కెవైసి చేయాలని చెప్పారు. రామలింగేశ్వర ఆలయం ఎదురుగా గల గ్యాస్ బుకింగ్ ఆఫీస్‌లో ఆధార్ కార్డు, గ్యాస్ పాస్‌బుక్, మొబైల్ ఫోన్‌తో రావాలని మొబైల్‌నకు ఓటిపి వస్తుందని చెప్పారు. ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదని చెప్పారు. సురక్ష గ్యాస్ ట్యూబ్‌లు గ్యాస్ డెలివరీ బాయ్‌ల వద్ద, మెకానిక్‌ల వద్ద అందుబాటులో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న ఉచిత సిలెండర్ల పథకానికి కెవైసి దోహదపడుతుందని అన్నారు. గ్యాస్ ఆఫీసునకు రాలేని వారు ఇంటి వద్ద కూడా ఇకెవైసి పొందవచ్చని చెప్పారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

ఇచ్ఛాపురం, జూన్ 27, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాళ్ల దిలీప్‌యాదవ్ కోరారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు వార్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శానిటేషన్ సెక్రటరీ బొడ్డేపల్లి ప్రియాంక, ఏఎన్ఎం కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు సురేఖ, జ్యోతి, ఆశా కార్యకర్తలు ఇందిర, రామలక్ష్మి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ షాపుల సీజ్

ఇచ్ఛాపురం, జూన్ 27, ప్రభాతవార్త



మున్సిపాలిటీలో దీర్ఘకాలికంగా బకాయిలు ఉన్న పది షాపులను మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో నాలు గు షాపులు, పాత పంచాయతీ కార్యాలయం వద్ద ఆరు షాపులు సీజ్ చేశారు. మొండి బకాయిలు చెల్లించకపోవడంతో షాపులను సీజ్ చేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. చనిపోయిన వారి పేరుతో ఉన్న షాపులను కూడా సీజ్ చేసేం దుకు సిద్ధపడుతున్నారు. కొన్ని షాపులు కోర్టు పరిధిలో ఉండడంతో మున్సిపల్ షాపుల లీజుదారులంతా డైలీ మార్కెట్ షాపులతో సహా ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను కలిసేందుకు సిద్ధపడుతున్నారు.

## రేపు పాలేశ్వరస్వామికి సహస్ర ఘటాభిషేకం

సంతబొమ్మాళి, జూన్ 27, ప్రభాతవార్త



మండల కే ంద్రం సంతబొమ్మాళిలో వెలసిన శ్రీఉమా పాలేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి సహస్ర ఘటాభిషేకరం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా వరుణ దేవుని కృప కోసం గ్రామస్తులు, యువకులు, రైతులు సంఘటితంగా ఈ అభిషేకం నిర్వహిస్తుంటారు. శనివారం ఉదయం విఘ్నేశ్వరస్వామి పూజతో ఆరంభమై 1108 బిందెలతో పాలేశ్వరుని అభిషేకం చేస్తారు. ఈ పాలేశ్వరుని స్వామి అభిషేకం చేశాక వానలు కురవడం అనవాయితీగా వస్తుందని ఇక్కడ ప్రజల నమ్మకం. అందుకే ఈ అభిషేకంలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. పాలేశ్వరస్వామి భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## గౌతవమ్‌ను గాయపర్చిన కేసులో నిందితులను పట్టుకున్న పోలీసులు

రాజాం, జూన్ 27, ప్రభాతవార్త

రాజాం సమీపంలో గత మంగళవారం డొంకలమిల్లు సమీపంలో జరిగిన మద్యం మత్తులో కొట్లాటలో శ్రీకాకుళం పట్టణం గుజరాతిపేటకు చెందిన గౌతమ్‌పై దాడి చేసి గాయపర్చిన 11 మంది నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. దాడికి పాల్పడిన వారిలో 11 మందితో పాటు ముగ్గురు మైనర్లు ఉన్నారని తెలిపారు. పోలీసులు చెప్పిన కథనం ప్రకారం గౌతమ్‌ను గాయపర్చిన వారిలో కుప్పిలి నవీన్‌పై గంజాయి కేసు ఉండడంతో పాటు రౌడీ షీటర్ తెరవడం కూడా జరిగిందని తెలిపారు. ఈ నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ఈ కేసును చేధించిన వారిలో రాజాం రూరల్ సీఐ శ్రీనివాసరావుతో పాటు సంతకవిటి ఎస్సై, మిగతా పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వర్షం నీటిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం

ఆముదాలవలస, జూన్ 27, ప్రభాతవార్త



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వర్షం నీరు నిల్వ చేసింది. గురువారం కురిసిన వర్షానికి కళాశాల ప్రాంగణం అంతా నీటితో నిండిపోవడంతో విద్యార్థులు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. కళాశాల ప్రాంగణం లోతట్టు కావడంతో చిన్నపాటి వర్షం పడినా నీరు నిల్వ చేరుతుందని విద్యార్థులు చెబుతున్నారు.

## పోస్టు గ్రాడ్యుయేషన్ టెస్ట్‌లో మొదటి ర్యాంకు సాధించిన రుక్మిణి

సంతబొమ్మాళి, జూన్ 27, ప్రభాతవార్త



మండలం నౌపడ పంచాయతీ సీతానగరం గ్రామానికి చెందిన నీలాపు రుక్మిణి ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ పోస్టు గ్రాడ్యుయేషన్ ప్రవేశపరీక్షలో మొదటి ర్యాంక్ సాధించింది. బోటనీ విభాగంలో 81 మార్కులు సాధించి మొదటి ర్యాంక్ కైవసం చేసుకుంది. టెక్కలి డిగ్రీ కళాశాలలో రుక్మిణి గ్రాడ్యుయేషన్ చేసింది. ఆమె తండ్రి టార్జన్ దినసరి కూలి కాగా, తల్లి లక్ష్మీదేవి నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తగా పని చేస్తోంది. తన కుమార్తె మొదటి ర్యాంక్ సాధించడంతో తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేకుండపోయాయి. రుక్మిణి పీజీ టెస్ట్‌లో మొదటి ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## కుల వివక్షపై కేసు నమోదు ... ఆలస్యంగా వెలుగులోకి...

ఆముదాలవలస, జూన్ 27, ప్రభాతవార్త

కులంపేరుతో దూషించడంతో పాటు కొట్టారంటూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం సరుబుజ్జిలి మండలం మూల సవలాపురం గ్రామానికి చెందిన కుప్పిలి ధనుంజయరావు మే నెల 30వ తేదీన తన మిత్రుడితో కలిసి విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ (ఆముదాలవలస)లో దిగారు. రాత్రి పది గంటల సమయంలో స్వగ్రామం మూల సవలాపురం గ్రామం వెళ్లేందుకు ఆటో కోసం వేచి ఉండగా అదే సమయంలో ఆముదాలవలసకు చెందిన బి.హరీష్, పి.శ్రీను, ఎస్.సురేష్, బి.దివాకర్, పి.జగదీష్,ఎస్.మోహనరావుతో పాటు మరి కొంత మంది దాడి చేసి కులం పేరుతో దూషించారని ధనుంజయరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.వెంకటేష్ తెలిపారు.

## హాస్టల్ విద్యార్థులకు ఫ్యాన్లు వితరణ

కంచిలి, జూన్ 27, ప్రభాతవార్త




కంచిలి బీసీ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు గురువారం సోంపేట రోటరీక్లబ్ అధ్యక్షులు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు, రొటేరి యన్ మల్లా తిరుమలరావు, కమల్ ట్రేడర్స్ సౌజన్యంతో 8 ఫ్యాన్లు, గ్లూకోజ్ ప్యాకెట్లును అందించారు. భవిష్యత్తులో వారి కార్యాచరణ కార్యక్రమాలకు ఇబ్బంది కలగ కుండా ఉండటానికి కావల్సిన సౌకర్యాలు కల్పిస్తామని మల్లా తిరుమలరావు రోటరీ తరపున ఇస్తామని వాగ్దానం చేశారు. కంచిలి పిహెచ్‌సికి మల్లా తిరుమలరావు పది కుర్చీలను అందజేశారు.

# శ్రీకాకుళం వార్త



## ఘనంగా స్వామి వారి కళ్యాణం

ఆముదాలవలస, జూన్ 27, ప్రభాతవార్త



పట్టణంలో వేం చేసియున్న శ్రీలక్ష్మీ నారాయణస్వామి వారి ఆలయం సర్వోత్సవ వేడుక సందర్భంగా గడచిన మూడు రోజులుగా ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణం రుత్వికులు, వేద పండితుల ఆధ్వర్యంలో వేదోక్తంగా ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే స్వామి వారి పూజలతో పాటు యాగశాల అర్చనలు శ్రీలక్ష్మీనారాయణ అవాహనం, జపం, హోమం, రామాయణ పారాయణ కార్యక్రమం, పూర్ణాహుతి, మంగళ శాసనం, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండితులు భాష్యం పద్మనాభాచార్యులు పీతాంబర ప్రవీణ్‌కుమార్ స్వామి అంపోలు రామాచార్యులుతో పాటుగా చక్రవర్తి స్వామి పలువురు భక్తులు పాల్గొన్నారు. శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి కళ్యాణ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంకు మళ్లీ పెద్దపీట



జలుమూరు, జూన్ 27, ప్రభాతవార్త

మండలంలోని పెద్దదూగాం వద్ద ఎడమ కాలువ ఎల్ఎంసి (లెఫ్ట్ మెయిన్ కెనాన్) వంశధార కాలువలు 24 ఎన్‌బిసి ఛానల్ ఆధునిక పనులను, కాలువ పరిసరాలకు వెళ్లి వంశధార అధికారులతో పాటు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మొట్టమొదటిసారిగా వ్యవసాయ రంగంనకు పెద్దపీట వేస్తూ ప్రతి రైతుకు సాగునీరు, నాణ్యమైన విత్తనాలు అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాలువ పునరుద్దరణ పనులు, పూడికతీతలు, ఆధునీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు చేపట్టిన నుంచి రైతులు పట్ల సాగునీటి కాలువలు, షట్టర్లు ఆధునీకరణ పనులపై సమీక్షలు చేపట్టి వ్యవసాయ రంగంకు మళ్లీ పెద్దపీట వేయడం ఆకర్షనీయమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీహరిరావు, వంశధార శాఖాధికారులు, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, సర్పంచ్ బగ్గు గోవిందరావు, గుండ మన్మథరావు, సర్పంచ్ దుంగ స్వామిబాబు, సర్పంచ్ పంచిరెడ్డి రామచంద్రరావు, పిరియా వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవికుమార్‌ను కలిసిన 98 డిఎస్సీ ఎంటీఎస్ టీచర్స్



జలుమూరు, జూన్ 27, ప్రభాతవార్త

శ్రీకాకుళం 98 డిఎస్సీ ఎంటిఎస్ టీచర్స్ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను గురువారం ఆయనకు కలిసి వినతిపత్రంను అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి 1998 డిఎస్సీ చరిత్ర అంతా నాకు తెలుసు కాబట్టి మీకు అనుకూలంగా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేను మన విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు చెప్పి తగు న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు భాస్కరరావు, లోలుగు పెంటరాజు, లోలుగు కామరాజు, కొంచాడ రఘుబాబు, కూటికుప్పల నారాయణరావు, ఎల్.విశ్వేశ్వరరావు, మెట్ట రాంబాబు తదితరులు ఎంటిఎస్ టీచర్స్ పాల్గొన్నారు.

## ఎసిబి వలలో పంచాయితీ కార్యదర్శి

గరుగుబిల్లి, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని రాయవలస గ్రామ పంచాయతీ కార్యదర్శి అల్లు తిరుపతినాయుడు కాంట్రాక్ట్ పనుల నిమిత్తం కాంట్రాక్ట్ వద్ద బిల్లుల కోసం 20 వేలు రూపాయలు డిమాండ్ చేశాడు. సదరు బాదితుడు ఎసిబిని సంప్రదించాడు. ఈ మేరకు ఎసిబి చాకచక్యంగా తిరుపతిరావుని వలపన్ని పట్టుకున్నారు. తగు చర్యలు నిమిత్తం దర్యాప్తు చేస్తున్నారు.

## రక్షిత మంచినీటి బ్యాంకులను విధిగా శుభ్రపరచాలి : ఎంపిడిఓ

లక్కవరపుకోట, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని ప్రతీ గ్రామంలో గల ఓహెచ్ఎస్ఆర్ అనగా ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్, నీటి ట్యాంకు వద్ద వాటిని సంబందిత సిబ్బంది శుభ్రపరిచాలన్నారు. అలాగే శుభ్రం చేసిన తేదీ రాసి ఉంచాలని ఎంపిడిఒ రూపేష్ ఆదేశించారు. గురువారం మండలంలోని ఖాసాపేట గ్రామంలో ఈవోపిఆర్‌డి జ్ఞానేశ్వరరావుతో కలిసి పర్యటించారు. డ్రైనేజి కాల్వను 90 కిలోలీటర్ల మంచినీటి ట్యాంకును పరిశీలించారు. మంచినీటి ట్యాంకు వద్ద పరిశుభ్రంగా లేకపోవడం పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కి వెంటనే చర్యలు తీసుకోవాలి ్ందిగా ఆదేశించారు. ట్యాంకు క్లినింగ్, వాటర్ టెస్టింగ్ స్థానికుల సమక్షంలో నిర్వహించి రిపోర్ట్ తనకు సమర్పించాలని సూచించారు. ఎస్సీ కాలనీఓ నీరు నిల్వ ఉంటుందని గమనించి దానికి పరిష్కారంగా కమ్యూనిటీ సోక్పేట్ నిర్మించమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలిసారి ఫైనల్స్‌కు దక్షిణాఫ్రికా

ఆట




## మట్టికరచిన సంచలనాల అఫ్ఘానిస్థాన్

### 8.5 ఓవర్లలో సఫారీల ఘన విజయం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ప్రపంచ కప్-2024, ఎడిషన్ 9లో దక్షిణాఫ్రికా ఫైనల్‌కు దూసుకెళ్లింది. కీలక మ్యాచ్‌లో ఆల్ రౌండర్ ప్రదర్శనతో ఆఫ్ఘనిస్థాన్ నిర్దేశించిన 56 పరుగులు స్వల్ప లక్ష్యాన్ని 8.5 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 4 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఛేదించింది. ఈ వరల్డ్ కప్‌లో సంచలనాలతో అదరగొడుతూ తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ వస్తున్న ఆఫ్ఘనిస్థాన్ సెమీ ఫైనల్స్‌లో మాత్రం చేతులెత్తేశారు. దక్షిణాఫ్రికా బౌలర్ల ధాటికి వార్ వన్‌సైడ్ అన్నట్లుగా సాగింది. సఫరీ బౌలర్లు జాన్సెన్, షంసీ పదునైన బంతులకు కాబూలీలు స్వల్ప పరుగులకే మట్టి కరిచారు. ఫలితంగా ఆఫ్ఘనిస్థాన్ 11.5 ఓవర్లలో 56 పరుగులకే ఆలౌట్‌తో కుప్పకూలింది. దీంతో టీ 20 ప్రపంచ కప్ చరిత్రల అతి తక్కువ స్కోర్ చేసిన జట్టుగా ఆఫ్ఘన్ నిలిచింది. దీంతో టీ 20 వరల్డ్ కప్ చరిత్రలోనే తొలిసారిగా దక్షిణాఫ్రికా ఫైనల్స్‌కు చేరింది. ట్రినిడాడ్‌లో గురువారం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న సెమీస్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌ను ఎంచుకున్న ఆఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ నమ్మకన్ని బ్యాటర్లు వమ్ము చేశారు. సఫారీ బౌలర్లు చుక్కలు చూపించడంతో తొలి ఓవర్‌లోని మొదటి వికెట్ కోల్పోయిన కాబూలీలు ఏ దశలోనూ కోలుకోలేకపోయారు. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ వికెట్‌ను పడగొట్టి మార్కో జాన్సెన్ కాబూలీలను దెబ్బతీశాడు. దక్షిణాఫ్రికా బౌలర్లు నిప్పులు చెరిగేలా బంతులు సంధించడంతో ముగ్గురు బ్యాటర్లు కనీసం ఖాతా కూడా తెరువలేదు. తర్వాత వచ్చిన బ్యాటర్లను కుదురుకోనివ్వని దక్షిణాఫ్రికా బౌలర్లు 6 ఓవర్లు ముగిసే సరికి 6 వికెట్లు తీశారు. ఈ స్థితిలో కేవలం 29 పరుగులను మాత్రమే చేయగలిగింది. దీంతో తొలిసారి సెమీస్ ఆడిన ఆఫ్గనిస్థాన్ జట్టు 50 పరుగులు కూడా చేయడం కష్టమైంది. ఆఫ్గన్ బ్యాట్స్‌మెన్లలో అజ్మతుల్లా మినహా ఒక్కరు కూడా రెండంకెల స్కోర్ చేయకపోవడం గమనార్హం. ఓపెనర్లు రహమానుల్లా, మహ్మద్ నబీ, ఖరోటే డకౌట్ అయ్యారు. ఈ పరిస్థితులోన ఇబ్రహీం జర్దాన్ 5 బంతుల్లో 2 పరుగులు, గుల్బద్దీన్ నబీ 8 బంతుల్లో 9 పరుగులు, అజ్మతుల్లా ఒమర్జాయ్ 12 బంతుల్లో 10 పరుగులు, ఖరోటే 7 బంతుల్లో 2 పరుగులు, కరీం జన్నత్ 13 బంతుల్లో 8 పరుగులు నవీన్ హుల్ హక్ 8 బంతుల్లో 2 పరుగులు మాత్రమే చేయంతో ఆఫ్గన్ స్కోరు 56 పరుగులకే పరిమితమైంది. ఇక సఫారీల బౌలర్లలో మార్కో జాన్సెన్ 3 వికెట్లు తీయగా, రబాడా ఒకే ఓవర్‌లో 2 వికెట్లు పడగొట్టాడు. తదుపరి 57 పరుగుల లక్ష్య ఛేదనరే బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాకు శుభారంభం దక్క లేదు. ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఓపెనర్ డికాక్ కేవలం 8 బంతుల్లో 5 పరుగులకే వెనుదిరిగాడు. ఆఫ్గన్ బౌలర్ ఫారుఖీ దెబ్బకు డికాక్ వెవీలియన్‌కు చేరాడు. మరోవైపు ఆఫ్గన్ బౌలర్లు కూడా చురకత్తుల్లాంటి బంతులు సంధించారు. దీంతో మరో ఓపెనర్ హెండ్రిక్స్ 25 బంతుల్లో 29 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, వన్ డౌన్‌లో వచ్చిన మార్‌క్రమ్ 21 బంతుల్లో 23 పరుగులు, 4 ఫోర్లుతో కాస్త ఇబ్బంది పడ్డారు. కానీ ఆతర్వాత క్రీజులో నిలదొక్కుకుని ఆడారు. దీంతో 8.5 ఓవర్లలోనే ఒక వికెట్ నష్టానికి 60 పరుగులతో మ్యాచ్ చాలా సులువుగానే ముగిసింది. ఆఫ్గన్ బౌలర్లలో ఫరూకీ ఒక వికెట్ దక్కించుకున్నాడు.



## అఫ్ఘాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌కు మందలింపు

**ఢిల్లీ:** ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గాను ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మందలించింది. ప్రస్తుత ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో బ్యాట్‌ను నేలకేసి కొట్టినందుకు గాను మందలింపుతో పాటు, ఓ డి మెరిట్ పాయింట్‌ను ఫైన్‌గా విధించింది. 24 నెలల వ్యవధిలో రషీద్ చేసిన మొదటి తప్పిదం కావడంతో ఇండియన్ క్రికెట్ కౌన్సిల్ స్వల్ప చర్యలతో సరిపెట్టింది. బ్యాట్‌ను నేలకేసి కొట్టడం ఐసీసీ ప్రవర్తనా నియమావళిలి లోని ఆర్టికల్ 2.9 ఉల్లంఘన కిందికి వస్తుంది. దీన్ని లెవెల్ 1 తప్పిదంగా పరిగణిస్తారు. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆఫ్గనిస్థాన్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో రషీద్ తన బ్యాట్‌ను కోపంతో నేలకేసి కొట్టాడు. ఆ సందర్భంలో తన బ్యాటింగ్ భాగస్వామి కరీం జనత్ స్ట్రైక్‌ను తరస్కరించినందుకు (రెండో పరుగు) గాను రషీద్ బ్యాట్‌ను నేలకేసి కొట్టాడు. ఆ మ్యాచ్‌లో ఆఫ్గన్ విజయం సాధించి సెమీ ఫైనల్‌కు చేరింది.



## పారిస్ ఒలింపిక్స్‌లో హర్మన్ ప్రీత్ సారధ్యంలో భారత్ హాకీ జట్టు

**ఢిల్లీ:** పారిస్ వేదికగా వచ్చే నెల జరగబోయే ఒలింపిక్స్ పోటీల కోసం హర్మన్ ప్రీత్ సారధ్యంలో భారత్ హాకీ జట్టు ఏర్పాటైంది. ఈ మేరకు 16 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన హాకీ జట్టు వివరాలను హాకీ ఇండియా ప్రకటించింది. సీనియర్లు, కొత్త కుర్రాల కలియకతో కూడిన ఆటగాళ్లను ఎంపిక చేసింది. ఈ జట్టుకు హర్మన్ ప్రీత్ సింగ్ సారధిగా వ్యవహరించనున్నాడు. వెటరన్ గోల్‌కీపర్ పీఆర్ శ్రీజేశ్, మిడ్ ఫీల్డర్ మన్‌ప్రీత్ సింగ్ వంటి అనుభవజ్ఞులతో పాటు, జర్మన్ ప్రీత్, సంజయ్, రాజ్ కుమార్, అభిషేక్ వంటి కుర్రాళ్లకూ ఈ జట్టులో స్థానం కల్పించింది. టోక్యో ఒలింపిక్స్‌లో నెగ్గిన భారత్ పారిస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ బెల్జియం, ఆస్ట్రేలియా, అర్జెంటీనా, న్యూజిలాండ్, ఐర్లాండ్‌తో పూల్ బిలో ఉంది. జూలై 27న భారత్- న్యూజిలాండ్‌తో జరగనున్న మ్యాచ్‌తో పతక వేటను ఆరంభించనుంది.

## ఒలింపిక్స్‌కు 14 యేళ్ల భారత్ స్విమ్మర్



**ఢిల్లీ:** వచ్చే నెలలో ప్రారంభమవుతున్న పారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ తరపున అతి పిన్న వయస్సు కలిగిన అమ్మాయి బరిలోకి దిగుతోంది. ఒలింపిక్స్‌లోనే అతి పిన్న వయస్సురాలిగా కర్నాటకకు చెందిన 14 ఏళ్ల స్విమ్మర్ ధినిధి దేసింగు గుర్తింపు పొందనుంది. ధినిధి బాలిక 200 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో పోటీ పడుతోంది. భారత్ నుండి ఎవరూ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత ప్రమాణ సమయాన్ని అందులోలేకపోయారు. దాంతో చివరి అవకాశంగా అందుబాటులో ఉన్న రెండు యూనివర్సాలిటీ బెర్త్‌లను భారత్ స్విమ్మింగ్ సమాఖ్య ఉపయోగించుకుంది. ఇక ధినిధి కాకుండా పురుషుల 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ ఈవెంట్‌లో స్విమ్మర్ శ్రీహరి నటరాజ్ భారత్ తరపున పారిస్ పోటీలో పాల్గొననున్నాడు.



## యుఎస్ ఓపెన్ సూపర్ ప్రీక్వార్టర్స్‌కు భారత్ ద్వయం

**ఢిల్లీ:** యూఎస్ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీ తొలి రోజు భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు దక్కాయి. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత ద్వయం కృష్ణ ప్రసాద్-సాయి ప్రతీక్‌లు విజయం సాధించి ప్రీక్వార్టర్స్‌కు చేరారు. కృష్ణ ప్రసాద్-సాయి ప్రతీక్ ద్వయం 21-14, 21-11తో స్కాట్ గ్లెడ్డియ-పాల్ రియాండ్స్‌ను ఓడించి ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించింది.

# శ్రీలంకలో టీమిండియా టూర్

## జూలై 27న తొలి మ్యాచ్



**ఢిల్లీ:** శ్రీలంక టూరుకు టీమిండియా సిద్ధమైంది. శ్రీలంకలో వన్డేలు, టీ 20 సిరీస్ మ్యాచ్‌లో ఆడనుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ప్రస్తుతం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ప్రపంచ కప్-2024 టోర్నీ ఆడుతూ టీమిండియా బిజీ బిజీగా ఉంది. ఈ మెగా టోర్నీ తర్వాత వరుసగా జింబాబ్వే, శ్రీలంకలో పర్యటించనుంది. జింబాబ్వే షెడ్యూల్, ఈ పర్యటనలో పాల్గొనే జట్టును కూడా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ సిరీస్ తర్వాత జరగబోయే శ్రీలంక సిరీస్‌కు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా శ్రీలంక పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ టూర్‌లో భారత్ 3 వన్డేలు, 3 టీ 20 మ్యాచ్‌లు ఆడనుంది. మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌తో భారత్, శ్రీలంక పర్యటన ప్రారంభం కానుంది. సిరీస్‌లో మొదట టీ 20 జూలై 27వ తేదీన జరగనుండగా, చివరి రెండు మ్యాచ్‌లు వరుసగా జూలై 28, 30 తేదీల్లో జరుగుతాయి. ఈ టీ 20 సిరీస్ అనంతరం అగస్టు 2, 4, 7 తేదీల్లో వరుసగా మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. కాగా ఈ పర్యటనలో సీనియర్లకు రెస్ట్ ఇచ్చేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయించింది. టీ 20 సిరీస్‌లో భాగంగా ఫస్ట్ మ్యాచ్ జూలై 27వ తేదీన, సెకండ్ మ్యాచ్ 28వ తేదీన, థర్డ్ మ్యాచ్ 30వ తేదీన, వన్డే సిరీస్‌లో భాగంగా అగస్టు 2వ తేదీన మొదటి మ్యాచ్, 4వ తేదీన రెండవ మ్యాచ్, 7వ తేదీన మూడో వన్డే మ్యాచ్ జరగనున్నాయి. భారత్ కాలమాన ప్రకారం టీ 20 మ్యాచ్‌లన్నీ సాయంత్రం 7.30 గంటలకు, వన్డే మ్యాచ్‌లు మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ ఆరు మ్యాచ్‌లకు వేదికలను ప్రకటించాల్సి ఉంది. శ్రీలంక జట్టుక వనిందు హసరంగా కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఇక భారత్ జట్టుకు కెప్టెన్‌గా ఎవరిని ఎంపిక చేస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది. శ్రీలంకతో తలపడే టీమిండియా జట్టుకు హార్దిక్ పాండ్యా, శుభమాన్ గిల్, రాహుల్ కెప్టెన్సీ రేసులో ఉన్నారు.

# దేశంలో తగ్గిన గృహ విక్రయాలు

**న్యూఢిల్లీ, జూన్ 27:** దేశంలో గృహ విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 8 శాతం విక్రయాలు క్షీణించాయి. ఇళ్ల విక్రయాల్లో తగ్గుదల నమోదు కావడం రెండేళ్లలో ఇదే తొలిసారి అని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ తెలిపింది. ఈ యేడాది జనవరి-మార్చి త్రైమాసికం మొదటి త్రైమాసికంలో 1,30,370 గృహాలు అమ్ముడవగా, రెండోత్రైమాసికంలో ఆ సంఖ్య 1,20,340కి తగ్గినట్లు పేర్కొంది. 2022లోనూ ఇలానే ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 15శాతం మేర విక్రయాలు క్షీణించాయి. జనవరి-మార్చి త్రైమాసికంలో 99,550 ఇళ్ల విక్రయాలు జరగ్గా, రెండో త్రైమాసికంలో 84,925 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. అంతకుముందు త్రైమాసికంలో అధిక విక్రయాలు నమోదుకావడం ఈ యేడాది ఏప్రిల్-జూన్‌లో గృహ విక్రయాలు తగ్గుముఖం పట్టడానికి కారనమని కూడా తెలిపింది. దీంతోపాటు గతేడాది



ప్రాపర్టీల ధరలు భారీగా పెరగడమూ మరో కారణమని విశ్లేషించారు. ఈయేడాది జనవరి-మార్చి త్రైమాసికంతో పోలిస్తే రెండో త్రైమాసికం ఇళ్ల ధరలు 7శాతం మేర పెరిగాయని కూడా పేర్కొంది. గతేడాదితో పోల్చినప్పుడు ఈ పెరుగుదల 25శాతంగా ఉందని తెలిపింది. గత త్రైమాసికంతో పోలిస్తే, దేశ రాజధాని ప్రాంతంలో 10శాతం మేర పెరగ్గా, హైదరాబాద్ 9శాతం, బెంగళూరు 8శాతం ఈ పెరుగుదల ఉందని తెలిపింది. ధరలు స్థిరంగా ఉంటే రాబోయే నెల్లో గృహ విక్రయాలపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని పేర్కొంది. ఒక్క ఎన్‌సిఆర్ మినహా ముంబై, బెంగళూరు, పుణె, హైరదాబాద్, చెన్నై, కోల్‌కతా నగరాల్లో గృహ విక్రయాల్లో క్షీణత నమోదైనట్లు నివేదిక పేర్కొంది. గతేడాదితో పోలిస్తే హైదరాబాద్‌లో 11శాతం, ముంబై, బెంగళూరులో 9శాతం చొప్పున పెరుగుదల నమోదు కాగా, చెన్నై 9శాతం, కోల్‌కతా 20శాతం నగరాల్లో గృహ విక్రయాల్లో క్షీణత నమోదైనట్లు కూడా ఆ నివేదిక వెల్లడించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీల ర్యాలీ కొనసాగుతోంది. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు తర్వాత పుంజుకుని సరికొత్త రికార్డులను తీరగరాశాయి. వరుసల కొత్త జీవనకాల గరిష్టాలను నెలకొల్పుతూ వస్తున్న సూచీలు, మరో కీలక మైలురాయిని అధిగమించాయి. సెన్సెక్స్ 79వేలు, నిఫ్టీటన 24వేల పాయింట్ల మార్కును దాటాయి. సరికొత్త రికార్డుల ఎగువనే ముగిశాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు దీనికి కారణం. చివరికి సెన్సెక్స్ 568.93 పాయింట్లు పెరిగి 79,243.18 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 175.70 పాయింట్లు పెరిగి 24,044.50 పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ముఖ్యంగా పెరిగాయి. ఎల్అండ్‌టి, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 85.57 డాలర్లు, బంగారం ఔన్సు 2323 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.45గా ఉంది. భారత సిమెంట్ తయారీ పరిశ్రమలో మరో కీలక ఒప్పందం ఖరారైంది. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌లో 23శాతం వాటాలు కొనుగోలు చేయనున్నట్లు అల్ట్రాటెక్ సిమెంట్స్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో అల్ట్రాటెక్ సిమెంట్ షేరు విలువ గురుంరా రూ.606.75 లాభపడి రూ.11,749 వద్ద ముగిసింది. ఇండియా సిమెంట్స్ షేరు కూ రూ.29.13 లాభంతో రూ.291.75 వద్ద ముగిసింది.



# ఇండియా సిమెంట్స్‌లో అల్ట్రాటెక్ వాటా కొనుగోలు




**న్యూఢిల్లీ, జూన్ 27:** భారత్ సిమెంట్ తయారీ పరిశ్రమలో మరో కీలక ఒప్పందం ఖరారైంది. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌లో 23శాతం వాటాలు కొనుగోలు చేయనున్నట్లు అల్ట్రాటెక్ సిమెంట్ గురువారం ప్రకటించింది. ఈ కొనుగోలు చేసేందుకు డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇండియా సిమెంట్స్ టర్నోవర్ రూ.5,1123 కోట్లు. అల్ట్రాటెక్ సిమెంట్‌కు 152.7 మిలియన్ టన్నుల వార్షిక తయారీ సామర్థ్యం ఉంది. 24 ఇంటిగ్రేటెడ్ తయారీ, 33 గ్రైండిగ్, ఒక క్లింకరైజేషన్, 8 బల్క్ ప్యాకేజింగ్ టెర్మినళ్లు ఉన్నాయి. తాజా పరిణామం నేపథ్యంలో ఇండియా సిమెంట్స్ షేరు విలువ ఎన్ఎస్ఇలో గురువారం ఓ దశలో 14శాతం పెరిగి రూ.298.80 వద్ద యేడాది గరిష్టానికి చేరింది. అల్ట్రాటెక్ సిమెంట్ షేరు 6.51శాతం పెరిగి రూ.11,875.95 వద్ద యేడాది గరిష్టానికి చేరింది.

# జియో 5జితో పోటీకి ఎయిర్‌టెల్ రెడీ..

**ముంబై, జూన్ 27:** దేశంలోని టెలికం రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా కంపెనీలు తమ 5జి సేవలను విస్తరించే పనిలో ఉన్నాయి. ఈ క్రమంలో తమ అవసరాలకు అనుగుణంగా స్పెక్ట్రమ్ కొనుగోళ్లను చేపట్టాయి. ఈ క్రమంలో టెలికం సంస్థలు మొబైల్‌సేవల కోసం ఉపయోగించే స్పెక్ట్రమ్ వేలం జరిగింది. ఇందులో పాల్గొన్న కంపెనీలు దాదాపు రూ.11వేల కోట్లు విలువైన బిడ్డింగ్స్ చేశాయి. తాజా వేలంలో ప్రభుత్వం 800 ఎంహెచ్‌జెడ్, 900ఎంహెచ్‌జెడ్, 1800ఎంహెచ్‌జెడ్, 2100ఎంహెచ్‌జెడ్, 2300ఎంహెచ్‌జెడ్, 2500ఎంహెచ్‌జెడ్, 3300 ఎంహెచ్‌జెడ్, 26 జిహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్ బ్యాండ్‌లను రూ.96,238 కోట్ల బేస్ ధరతో బిడ్డింగ్ కోసం ఉంచింది. ఈక్రమంలో మొత్తం స్పెక్ట్రమ్ బిడ్డింగ్ రూ.11,340 కోట్లకు ముగిసింది. బిడ్డింగ్ తొలిరోజైన జూన్ 25న స్పెక్ట్రమ్ వేలం స్పందన కూడా తక్కువగానే కనిపించింది. మొత్తం ఐదు రౌండ్లలో జరిగిన వేలంలో రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు పాల్గొన్నాయి. దేశీయ కంపెనీలు హైస్పీడ్ 5జ5 సేవలను అందించేందుకు అవసరమైన స్పెక్ట్రమ్‌ను కొనుగోలుకు ఇందులో ప్రయత్నించాయి. ఈ క్రమంలో స్పెక్ట్రమ్ వేలం కోసం రిలయన్స్ జియో అత్యధికంగా రూ.3వేల కోట్లు, భారతీఎయిర్‌టెల్ రూ.1,050 కోట్లు, వొడాఫోన్ ఐడియా రూ.300 కోట్లను ముందస్తుగా సమీకరించాయి. ఈ వేలంలో భారతీఎయిర్‌టెల్ అతిపెద్ద బిడ్డర్‌గా నిలిచింది. భారతీఎయిర్‌టెల్ స్పెక్ట్రమ్ 6 సర్కిల్‌లలో, వొడాఫోన్ ఐడియా స్పెక్ట్రమ్ 2 సర్కిల్‌లలో స్పెక్ట్రమ్ కొనుగోళ్లు చేపట్టాయి. 2010లో స్పెక్ట్రమ్ విక్రయ ప్రక్రియ ఆన్‌లైన్‌లోకి వచ్చిన తర్వాత ఇది 10వ సారి జరిగిన వేలం. చివరి సారిగా వేలం 2022లో 7 రోజుల పాటు కొనసాగింది. ఆ సమయంలో రికార్డు స్థాయిలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన 5జి టెలికం స్పెక్ట్రమ్ కొనుగోళ్లను టెలికం సంస్థలు జరిపాయి. చివరి సారిగా 2022లో జరిగిన వేలంలో 5జి టెలికం స్పెక్ట్రమ్ విలువ రూ.88,078 కోట్లకు ముఖేష్ అంబానీ బిడ్డింగ్ చేయడంతో రికార్డు స్థాయిలో 1.5 లక్షల కోట్లకుపైగా అమ్మకాలు జరిగాయి. ఆ సమయంలో సునీల్ మిట్టల్‌కు చెందిన భారతీఎయిర్‌టెల్ రూ.43,084 కోట్లకు బిడ్ వేయగా, వొడాఫోన్ ఐడియా రూ.18,799 కోట్లకు స్పెక్ట్రమ్‌ను కొనుగోలుచేసింది. దేశంలో ఇంటర్నెట్ సేవలకు డిమాండ్ పెరుగుతున్నవేళ దీనికి అనుగుణంగా కంపెనీలుతమ స్పెక్ట్రమ్‌కొనుగోళ్లుచేపడుతున్నాయి.

# ఐపిఒకు 'ఎల్‌జి' సన్నాహాలు!

**ముంబై, జూన్ 27:** దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ ఎల్‌జి తమ భారత అనుబంధ సంస్థను పబ్లిక్ ఇష్యూ ద్వారా తెచ్చే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు సన్నాహాలు ప్రారంభించినట్లు ఆ దేశ ప్రముఖ వాణిజ్య పత్రిక ఇన్వెస్ట్ చొసున్ ఇటీవల వెల్లడించింది. భారత్‌లో గృహోపకరణాల విభాగంలో బలమైన అమ్మకాలు నమోదవుతున్న నేపథ్యంలో దాన్ని నిధుల సమీకరణకు ఉపయోగించుకోవాలని యోచిస్తున్నట్లు తెలిపింది. ఐపిఒ నిమిత్తం ఇప్పటికే ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్స్ సహా స్థానిక నియంత్రణ సంస్థలను కంపెనీ వర్గాలు సంప్రదించినట్లు పేర్కొంటూ ఇన్వెస్ట్ చొసున్ తన కథనంలో వెల్లడించింది. జెపి మోర్గాన్, మోర్గాన్ స్టాన్లీ ఈ ఐపిఒ నిర్వహణలో భాగమయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సియోల్ కేంద్రంగా పనిచేస్తున్న ఎల్‌జి, దక్షిణ కొరియాకు చెందిన అతిపెద్ద బహుళ జాతి సంస్థల్లో ఒకటి. టివిలు, కంప్యూటర్లు, ఏసీలు సహా గృహోపకరణాలు, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్‌లో తనదైన ముద్ర వేసింది.





త్వరలో భారత్‌లో ఐపిఒకి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ప్రతినిధిని నియమించనున్నట్లు తెలిసింది. ఎల్‌జిఇఐఎల్ ఐపిఒ కోసం ఎల్‌జి 2000 సంవత్సరంలోనే ప్రయత్నాలు చేసింది. కానీ అప్పటి మార్కెట్ పరిస్థితులు అనుకూలించకపోవడంతో వెనక్కి తగ్గింది. ఫ్యాక్టరీల స్థాపన, డీలర్‌షిప్‌ల ఏర్పాటుపై దృష్టిసారించింది. ఇప్పుడు చేసే ప్రయత్నాలు గనక కార్యరూపం దాల్చితే ఐపిఒ ద్వారా ఎల్‌జిఇఐఎల్ రూ.4,200 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# వాణిజ్యం

## విన్నీ ఇమ్మిగ్రేషన్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, జూన్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లో విన్నీ ఇమ్మిగ్రేషన్ అండ్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ కంపెనీ గురువారం ఎంట్రీ ఇచ్చింది. ఈ క్రమంలో ఎన్ఎస్ఇ బిఎస్ఇలో ఒక్కో షేరు ధర రూ.240 వద్ద అడుగుపెట్టాయి. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును రూ.140కి విక్రయించింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు మార్కెట్లోకి ఇష్యూ ధర కంటే 71.4శాతం ప్రీమియం ధరకు బంపర్ జాబితాను నమోదు చేశాయి. లిస్టింగ్ తర్వాత ఇంట్రాడేలో షేర్ ధర గరిష్టంగా రూ.250 స్థాయికి చేరుకుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం జూన్ 20న ప్రారంభమైన ఐపిఒ జూన్ 24న ముగిసింది. ఈ క్రమంలో ఒక్కో షేరు ధరను రూ.140 వద్ద విక్రయించిన విషయం విదితమే. పెట్టుబడిదారులు పాల్గొనేందుకు లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించగా, ఐపిఒలో పాల్గొనేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1.40 లక్షలు పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. అలాగే కంపెనీ తాజా ఐపిఒ ద్వారా ఏకంగా రూ.9.13 కోట్లను విజయవంతంగా సమీకరించింది. దీని కోసం 6.52 లక్షల తాజా ఈక్విటీ షేర్లను మార్కెట్లో విక్రయించింది. కంపెనీ వ్యాపారాన్ని పరిశీలిస్తే, వీసా గైడెన్స్, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలో సహాయం డాక్యుమెంటేషన్ సేవలను అందిస్తోంది. ఈ క్రమంలో భాషా నైపుణ్య పరీక్ష కోసం శిక్షణ సైతం అందిస్తుంది. కంపెనీకి ప్రస్తుతం దేశంలో 12 వ్యూహాత్మక కార్యాలయాల నెట్‌వర్క్ కలిగి ఉంది. ఐపిఒ ద్వారా సమీకరించిన మొత్తాన్ని కంపెనీ దేశంలో కొత్త కార్యాలయాల ఏర్పాటు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, రుణాల చెల్లింపులు, బ్రాండింగ్ అండ్ అడ్వర్టైజింగ్, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలతో పాటు పబ్లిక్ ఇష్యూ ఖర్చుల కోసం వినియోగించాలని నిర్ణయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.